
# మిత్రుల మిషనరీ సమాచారం

fmpb

Volume 12
Issue 2
ఫిబ్రవరి 2022




**ఇది మంచిదియు మన రక్షకుడగు దేవునిదృష్టికి అనుకూలమైనదియునై యున్నది. ఆయన, మనుష్యులందరు రక్షణపొంది సత్యమునుగూర్చిన అనుభవజ్ఞానముగలవారై యుండవలెనని యిచ్ఛయించుచున్నాడు.**

(2 తిమోతి 2:3-4)

**THE FMPB-**
**MISSION FIELDS & CENTRES**
ARE SHOWN AS DOTS (•)
IN INDIA MAP.

# ప్రణాళికలోని నిబద్ధత, తీవ్రత



మన దేవుడు విధానాలు, పద్ధతులు, క్రమానికి దేవుడు. ప్రణాళికను ఆయన గౌరవిస్తారు. తండ్రి-యైన దేవుడు, కుమారుడైన దేవుని ఆచరించడానికి ఒక ప్రణాళికను అప్పగించారు. పరిశుద్ధాత్మ దేవుడు వాటిని మనకు బయలుపరచి, బోధిస్తారు. అది ఆయన  బాధ్యత. అవును, ప్రణాళిక తండ్రియైన దేవుని కార్యం, అమలుపరచడం కుమారుడైన దేవుని కార్యం, మనకు బలపరచడం పరిశుద్ధాత్మ దేవుని కార్యం ప్రణాళికరించడంలో దేవునితో పాటు మనకూ భాగం ఉంది. మనం - యేసుక్రీస్తు, పరిశుద్ధాత్మ సహాయంతో ఆ ప్రణాళికను అమలు చేయాలి. దేవుడు తన ప్రణాళికను మన జీవితాల్లో, పరిచర్యలో అమలు చేయడానికి, తన ఉద్దేశాలు మనకు బయలుపడేవరకూ పరిస్థితులను సంఘటనలను నిరంతరం వెల్లడి చేస్తూనే (అన్ ఫోల్డ్) ఉంటారు.

అనేకమైన దేవుని ప్రణాళికలు బైబిల్ అంతటిలో వివరించబడి ఉన్నాయి. దేశాలు, జాతులు, వ్యక్తుల కోసం ఆయన వద్ద ప్రణాళికలు ఉన్నాయి. తన గురించి తెలిసిన వారికి, రక్షణ సువార్తతో ఇతరుల వద్దకు చేరే వారి కొరకు కూడా దేవుని ప్రణాళికలు ఉన్నాయి అని మనకు తెలుసు (మత్తయి 28:19; 2 కొరింథీ 5:20). రక్షణతో పాటు మనకు ఉన్న తలాంతులు మెళకువలు గురించి కూడా దేవునికి తెలుసు. ఎందుకంటే ఆయనే వాటిని మనకు ఇచ్చారు. పరలోకంలో ప్రభావం చూపేంతగా వాటిని ఎలా ఉపయోగించుకోవాలో కూడా ఆయనకు తెలుసు. మనకు ఉన్న వాటినన్నిటిని ఆయన మహిమకు ఉపయోగిస్తూ ఉనప్పుడు దేవుడు తన ప్రణాళికను మనకు వెల్లడి చేస్తారు (1 కొరింథీ 10:31).

ప్రణాళికలు రచించడంలో అపోస్తులుడైన పౌలు మనకు మాదిరిగా ఉన్నాడు ప్రపంచం కోసం, తన పరిచర్య కోసం, పౌలు కోసం దేవుడు నిరంతరం చేసిన ప్రణాళికలను ద్వారా పౌలు ఆత్మీయ కుమారులు ప్రేరేపితం అయ్యారు (అ.కా. 9:15-16; రోమా 1:1-15). ఎందుకంటే రక్షించబడిన దేశాలు దేవుని ప్రణాళికలో ఉన్నాయి. పౌలు, ఆ సువార్త చేరని ప్రదేశాల వైపు నడిచాడు (రోమా 15:18-21). తన జీవితం పట్ల దేవుడు రచించిన ఉద్దేశాలను పౌలు గ్రహించగలిగి వాటి నెరవేర్పు కొరకు తనను తాను ముందుకు తీసుకువెళ్ళాడు (ఫిలిప్పి 1:19 -26జీ 2:19 -24). దేవుని జోక్యంతో పౌలు ప్రణాళికలు తరచుగా మారిపోతూ ఉంటాయి దేవుని నడిపింపు కొరకు, పౌలు అతని శిష్యులు నిరంతరం అప్రమత్తంగా  ఎదురుచూసేవారు (అ.కా. 13:1-4; 16:4-10; రోమా 15:22). పౌలు ప్రణాళికలో మార్పులు తీసుకురావడానికి కొన్నిసార్లు మానవ లేక సాతాను శక్తులు తమ తమ పాత్రను పోషించేవి. అయితే ఇవన్నీ దేవుని నిశ్చయత, అనుగ్రహం వల్ల మాత్రమే జరిగేవి (1 థెస్స 2:14-18) సృష్టి పట్ల దేవునికి ఉన్న సమస్త ప్రణాళిక ఏమిటో తెలిసినవారమైన మనం, మన ప్రణాళికలు కూడా దేవుని అధికారం, నడిపింపు కింద ఉండేలా చూసుకోవాలి. మరీ ముఖ్యంగా ఈ కరోనా మహమ్మారి సమయంలో మనం ప్రణాళికలను మరింత  దృఢ సంకల్పంతో సారళ్యతతో ఉండేలా చూసుకోవాలి. ఎందుకంటే మనం ఎన్నడూ ప్రణాళీకరించని, ఊహించనిరీతులలో సైతం దేవుడు తన చిత్తాన్ని తరచుగా నెరవేర్చుకుంటూ ఉంటారు. మన ప్రణాళికలు అన్నీ తప్పనిసరిగా దేవుని ప్రణాళికకు అనుసంధానంగా ఉంటూ, అవసరమైతే దైవ ప్రణాళికకు అనుగుణంగా  మార్చి వేయగలిగిన రీతులలో ఉండేలా జాగ్రత్త తీసుకోవాలి.

ప్రస్తుతం ఉన్న అసంబద్ధ పరిస్థితులలో, ప్రణాళికను కలిగి ఉండడం, దానిని పాటించటం ఎంతో కీలకం. ఈ పరిస్థితిలో మన పరిచర్యకు అవసరమైన విషయాల గురించి ప్రణాళిక కలిగి ఉండి, వాటికై మరింత తీవ్రతతో, నిబద్ధతతో పని చేయవలసిన అవసరం ఉన్నది. "శ్రద్ధగల వారి యోచనలు లాభకరములు తాలిమి లేక పనిచేయు వానికి నష్టమే ప్రాప్తించును" (సామెతలు 21:5). దేవుని చిత్తం పరలోకంలో నెరవేరబడునట్లు భూమియందును నెరవేరబడడానికి అవసరమైన విధానాల్లో వాటిని ప్రకటిస్తూ, ఆ దైవ కేంద్రిత ప్రణాళికలను పరలోక రాజ్యం కోసం అర్థం చేసుకుంటూ, అనుభవిస్తూ, వాటిని మరింతగా పరలోక మూల్యపరంగా అమలుపరచాలి. మన పరిచర్యకు ఈ రోజున ఎదురవుతున్న అనేక సవాళ్ళ మధ్య దైవ ప్రణాళికలను అమలుపరుస్తూ ఆ ప్రకారం నడవడానికి  దేవుడు మనకు సహాయం చేయును గాక!

**- జె. జె. హారిస్** (సమాచార విభాగం)

"యెహోవా ఆలోచన సదాకాలము నిలుచును.
ఆయన సంకల్పములు తరతరములకు ఉండును". కీర్తన 33:11

"మంచి కార్యాచరణ లేని మంచి ప్రణాళిక నిరర్థకం"
-మార్గరెట్ ఫెయిన్ బర్గ్

"కనిపించే లక్ష్యానికి దేవుడు ఇచ్చే ప్రణాళిక చాలా అరుదుగా తిన్నగా ఉంటుంది. ఆ ప్రణాళికా ప్రయాణంలో చేసే పయనం - చుట్టూ దారులు, అనుకోని ఆటంకాలు, గందరగోళ మలుపులతో నిండి ఉండవచ్చు. ఆయనకు విధేయత చూపే హృదయంతో, మనకు తెలిసిన పనులన్నిటినీ చేసినప్పుడు, మన ప్రతి అడుగూ, ఆయన చిత్తం యొక్క కేంద్రంలోనే పడుతుంది". - జాన్ బన్యన్

"మీలో ఈ సత్‌క్రియ నారంభించినవాడు యేసుక్రీస్తు దినమువరకు దానిని కొనసాగించునని రూఢిగా నమ్ముచున్నాను". ఫిలిప్పీ 1:6

స్నేహితుల సార్వత్రిక ప్రార్థనా దళం ఒక స్వదేశీ సంస్థ. భారతదేశంలో సువార్త అందని ప్రజలకు ప్రభువైన యేసు సువార్తను ప్రకటించే ఒక మిషనరీ ఉద్యమం.
మిత్రుల మిషనరీ సమాచారం ఎఫ్.ఎమ్.పి.బి. అధికారిక మాసపత్రిక.
దేశమంతటా క్రైస్తవ సంఘం పక్షంగా సంఘ స్థాపనకై ఎఫ్.ఎమ్.పి.బి. కృషిచేస్తుంది. ఎఫ్.ఎమ్.పి.బి. వివిధ ప్రజా జాతులకు సంపూర్ణంగా సువార్త ప్రకటన చేస్తుంది.
ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించడానికై సంఘాల, సంస్థల, కుటుంబాల, వ్యక్తుల ప్రార్థనా, ఆర్థిక సహకారాన్ని ఎఫ్.ఎమ్.పి.బి. ఆపేక్షిస్తుంది.

**For remarks, recommendations and requests**
**feedbackfmpb@fmpb.org**


ప్రచురణ - సంపాదకుడు
ఎస్. సుదర్శన్ థామస్ జయరాజ్

# FRIENDS FOCUS

*A monthly blossom of FMPB*

| SUBSCRIPTION | INDIA | FOREIGN |
|---|---|---|
| Annual | Rs.100 | Rs.600 |
| Life | Rs.1500 | Rs.5,000 |

H.Q: 29, High School Road, Ambattur,
Chennai - 600 053
Tel: +91-44-2657 0404 Fax: 2657 3353
Cell: 9444394342
E-mail: info@fmpb.org
Web site: www.fmpb.co.in

**Layout and Preparation:**
Communication Dept., fmpb

# ప్రధాన కార్యదర్శి కలం నుండి...



ఉన్నత ప్రణాళికల ఛేదనలో సహభాగస్వాములారా, "ఉన్నత ప్రణాళికల ఛేదన" అనే మాటను ఈ సంవత్సరపు శీర్షికగా కలిగి ఉన్నామని మీకు అందరికీ తెలుసు. మన జీవితాలు ఇతరుల జీవితాలపై ఏ మాత్రం ప్రభావం చూపని ప్రణాళికలో వెనకపరిగెత్తే కంటే, ఉన్నతమైన దేవుని ప్రణాళికలను చేపట్టాలని ఇది మనకు తెలియజేస్తుంది". మీరు క్రీస్తుతో కూడా లేపబడినవారైతే పైనున్న వాటినే వెదకుడి, అక్కడ క్రీస్తు దేవుని కుడి పార్శ్వమున కూర్చుండియున్నాడు. పైనున్న వాటి మీదనే గాని భూసంబంధమైన వాటి మీద మనస్సు పెట్టుకొనకుడి. ఏలయనగా మీరు మృతి పొందితిరి, మీ జీవము క్రీస్తుతో కూడ దేవునియందు దాచబడియున్నది" అని కొలస్సీ 3వ అధ్యాయం 1-3 వచనాలు తెలియజేస్తున్నాయి.

ఈ వచనాలు, దేవుని పిల్లలు తమ హృదయాలను "పైన" ఉంచాలని బోధిస్తూ, ఆ "పైన" అనే పదం తండ్రియైన దేవుని కుడిపార్శ్వమందు కూర్చున్న యేసుక్రీస్తు వైపు అని వివరిస్తున్నాయి. మన హృదయాలను దేవునికి సంబంధించిన విషయాలపైన మరియు ఆయన పరిచర్యపైన ఉంచాలి. కానీ ఈ భూలోక సంబంధ విషయాల గురించి కాదు అని మరింతగా తెలియజేస్తున్నాయి. ఈ భూలోక సంబంధమైన విషయాల వెనుక పరిగెడుతున్న ఈనాటి క్రైస్తవుల జీవితాలకు ఎంత ధనం అవసరం. అటువంటి వారికి దేవుడు కేవలం ఈ భూలోక జీవితానికి మాత్రమే పరిమితం. పరలోక సంబంధమైన విషయాల ప్రాముఖ్యతను వారు గుర్తించరు. ఎక్కువ శాతం మంది క్రైస్తవులు దేవుని ఉన్నత ప్రణాళికల గురించి యోచిస్తూ కొనసాగడం కంటే, ఈ భూలోక సంబంధ విషయాల గురించే పరిగెడుతూ ఉన్నారు. మన హృదయాలను పైన ఉన్న విషయాలపై పెట్టడానికి గల కారణాలను బైబిల్ తెలియజేస్తూ ఉంది. మీరు కూడా క్రీస్తుతో కూడా లేపబడినవారు కాబట్టి (1వ వచనం), మీ జీవం క్రీస్తుతో కూడా దాచబడి ఉన్నది (3వ వచనం). "పైన" ఉన్న వాటిపై మన మనస్సు పెట్టి, వాటిని చేరుకోవడం కోసం చేసే ప్రయత్నాలతోనే మనము క్రీస్తుతో కూడా ఈ లోకంలో చనిపోయి క్రీస్తుతో కూడా లేచాము అని తెలుసుకోవడానికి గల ప్రామాణిక సూత్రమై ఉన్నది.

### క్రిస్మస్ కార్యక్రమాలు

ఈ సంవత్సరం, మన ఫీల్డ్‌లకు చెందిన వేలాది మంది యవ్వన విశ్వాసులు మొట్టమొదటిసారిగా క్రిస్మస్ వేడుకను జరుపుకున్నారు. అనేక వ్యతిరేకతలు, బెదిరింపులు ఎదురైనా పరలోకపు తండ్రి మన మిషనరీలకు, విశ్వాసులకు ఆత్మతో సత్యంతో మొదటిరాకడను వేడుకగా జరుపుకోవడానికి సహాయం చేశారు. కొన్ని ప్రాంతాలలో, బహిరంగ ప్రదేశాలలో క్రిస్మస్ కార్యక్రమాలు నిర్వహించడానికి ఆఖరి నిమిషంలో అనుమతులు ఇవ్వబడలేదు. అయితే, విశ్వాసులందరూ క్రిస్మస్‌ను వేడుకగా జరుపుకోవడానికి తగినంత కృపను దేవుడు అనుగ్రహించారు.

క్రిస్మస్ వారంలో, నేను కన్యాకుమారిలోని కొన్ని సంఘాలలో బోధించడం చేయడం జరిగింది. ఆయా సంఘాలలో, ఆయా కార్యక్రమాలను నిర్వహించడానికి కృషి చేసిన పాస్టర్లకు, మొబిలైజేషన్ కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. 2021 డిసెంబర్ 26వ తారీఖున, మన గుజరాత్ మాజీ మిషనరీయైన శ్రీ మేరీ స్టెల్లా

గారి జీవితచరిత్రను, నాగర్‌కోయిల్ నందు విడుదల చేయడం జరిగింది. గుజరాత్ రాష్ట్రంలోని థాంగ్స్ జిల్లాలోని ఒక తరపు విశ్వాసులు- అవిశ్వాసుల జీవితాలపై ఎంతో ప్రభావం చూపిన శ్రీ మేరీ స్టెల్లా గారి జీవితం, పరిచర్యను బట్టి దేవుని ఎంతగానో స్తుతిస్తున్నాను.

### శ్రీ హేమచంద్రన్ గారి పరలోక పిలుపు.

తన హాస్య చాతుర్యంతో అందరినీ నవ్వించే శ్రీ హేమచంద్రన్ గారు, 2022 జనవరి 5న చివరి సారిగా నవ్వారు. ఆయన ఎఫ్‌ఎంపిబి వారు చేసిన అనేక రచనలకు ఆద్యుడు, మాజీ మిషనరీ. ఆయన తిరుచ్చి - బీహెచ్‌ఈఎల్ దాతల, ప్రార్థనావీరుల బృంద నాయకుడు. ఆంధ్రప్రదేశ్, ఈశాన్య భారత రాష్ట్రాల ఎఫ్ఎంపిబి మొబిలైజేషన్ పరిచర్య ప్రారంభకులు. ఎఫ్‌ఎంపిబి నుండి రెండు దశాబ్దాల క్రితం విరమణ తీసుకున్నప్పటికీ అనేకమంది మిషనరీలు ఆయన్ను ఎన్నో అనుభవాల ద్వారా తాజాగా గుర్తుంచుకుంటారు. అందరికీ అంటించే నవ్వుతో, బహుకాలం పాటు గుర్తుంచుకొనే మాదిరి గల జీవితం ద్వారా ఆయన అందరికీ ఎప్పటికీ గుర్తు ఉంటారు.

### ఇతర సంస్థలతో సమావేశాలు

నేను, ఫ్రెండ్స్ మెడికల్ మిషన్ ఇంటర్నేషనల్, స్క్రిప్చర్ యూనియన్, ఎమ్‌యుటి ట్రైనింగ్, బిబిఐ బోర్డు నాయకులతో సమావేశం అయ్యాను. తన రాజ్య విస్తరణ నిమిత్తం, దేవుడు ఈ సమావేశాలను ఆశీర్వదించారు.

### నూతన మిషనరీల నియామకం

2022 జనవరి 8వ తారీఖున, ఎఫ్ఎంపిబి కమిటీ వారు మిషనరీలకై ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఆరుగురు సహోదరీ సహోదరులను పెంచుకోవడానికి దేవుడు సహాయం చేశారు. వారందరూ ఎఫ్‌ఎంపిబి పరిచర్యకై తమ జీవితకాలన్ని సమర్పించుకున్నారు. వీరందరూ అతికొద్ది రోజుల్లో మిషన్ ఫీల్డుల సందర్శనార్థం వెళ్లనున్నారు. మిషన్ ఫీల్డ్‌లో వీరు వెచ్చించే సమయం- పరిచర్యను చక్కగా అర్థం చేసుకుని, అనేక విషయాలను నేర్చుకుంటూ, పరిచర్యకై సన్నద్ధం కావడానికి ఉపయోగపడాలని ప్రార్థించండి.

### కరోనా మూడవ కెరటం

ఇప్పటికే కరోనా మూడవ కెరటం ఉప్పొంగుతుంది. ఇది రెండవ కెరటం అంత తీవ్రమైనది కాకపోయినప్పటికీ, కోట్లాది మందికి అతివేగంగా సంక్రమిస్తూ ఉంది. ఇప్పటికే అనేకమంది మిషనరీలు వారి కుటుంబీకులు దీని బారిన పడ్డారు. అయినప్పటికీ ఎటువంటి హాని పొందకుండా దేవుడు వారిని కాపాడారు. కరోనాకు వ్యతిరేకంగా మీరు పాటిస్తున్న నియమాలను క్రమంగా పాటించండి. కరోనాకు వ్యతిరేకంగా మీ ప్రార్థనలు, నియమావళులను దయచేసి మరింత శక్తివంతంగా కొనసాగించండి.

### జాతీయ ప్రణాళికా సమావేశం

దేవుని చిత్తమైతే, 2022 సంవత్సరపు వార్షిక జాతీయ ప్రణాళిక సదస్సును, 2022 ఫిబ్రవరి 12, 13వ తారీఖులలో కలిగి ఉండబోతున్నాం. ఈ సదస్సుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను మనం చేస్తూ ఉన్నాము. అయితే ప్రభుత్వం వారు ఆ సమయానికి ఎటువంటి ఆదేశాలను చేస్తారో దానిబట్టి సదస్సు నిర్వహణా నిర్ణయం ఉండబోతుంది. నేషనల్ ప్లానింగ్ కాన్ఫరెన్స్ తర్వాతి వారంలో కార్యనిర్వాహక కమిటీ, పరిచర్య కౌన్సిల్ సమావేశాలు ఉండబోతున్నాయి. దయచేసి ఈ సమావేశాల కొరకు ప్రార్థించండి.

ఈ నూతన సంవత్సరంలో మీరందరూ దేవుని ప్రేమను మరింత దగ్గరగా అనుభవిస్తూ, మీ శక్తి అంతటితో ప్రభువును సేవిస్తారని, దేవుని ప్రార్థిస్తున్నాను.



**రెవ. జాన్ బెర్లిన్. యస్**



# దైవ రాజ్య దృష్టికోణంతో ప్రణాళిక

“ప్రణాళీకరించడంలో విఫలమైనప్పుడు, విఫలం అవ్వడానికి ప్రణాళీకరిస్తున్నాం” అని చెప్పడం సమంజసమే! క్రైస్తవ జీవితంలో ప్రణాళిక ఒక ముఖ్యమైన అంశం. క్రైస్తవ సంస్థకు అది మరెంతో ముఖ్యమైనది. దర్శనప్రాయమైన ప్రణాళిక, దైవ చిత్తాన్ని స్పష్టమైన విధాన మార్గాల ద్వారా నెరవేరుస్తుంది. వ్యూహాత్మక ప్రణాళిక, బైబిల్లో కనిపించే ఒక భావన కాదు, అది ఒక లేఖన ఆజ్ఞ కూడా. గొప్ప ఆజ్ఞ ప్రకారం దేవుని రాజ్యాన్ని స్థాపించడానికి ఉద్దేశించబడిన పనిని చేయడానికి ఎంచబడిన విధానమది (మత్తయి 28:18-20)

తొలినాళ్ల నుండే ఎఫ్ఎంపిబి, లక్ష్య ఆధారిత ప్రణాళికలకు ప్రాధాన్యతను ఇస్తూ ఉండేది. మన పథనిర్దేశకులందరూ ప్రణాళీకరణలలో అగ్రగాములే. 1980 నాళ్లలో- 440 మిషనరీలతో, 11 రాష్ట్రాలలోని 220 జిల్లాలను పది సంవత్సరాలలో చేరుకోవాలని వ్యూహాత్మక ప్రణాళిక కలిగి ఉన్నాం. మన సంస్థలో అప్పటికి ఉన్న పరిస్థితికి, ఆ ప్రణాళిక 400% వృద్ధితో అసాధారణ అత్యాశగా కనిపించింది. అయితే దేవుడు ఆ ప్రణాళికను గౌరవించి, దాని నెరవేర్పుకై మనకు సహాయం చేశారు. ఆ తరువాత, మన దేశంలోని ప్రతి మూలకు సువార్తను చేర్చడానికి, దేవుడు మనకు అనేక ప్రణాళికలను దయచేశారు. “నన్ను అడుగుము జనములను నీకు స్వాస్థ్యముగాను భూమిని దిగంతముల వరకు సొత్తుగాను ఇచ్చెదను” (కీర్తన 2:8) అని లేఖనాలు వాగ్దానం చేసినట్లు, ఈ పనిలో- ప్రోత్సాహం, నడిపింపు, ప్రేరణల నిమిత్తం మనం దేవుని వైపు ఆయన లేఖనాలు వైపు చూడవలసిన అవసరం ఉన్నది.

### మన దేవుడు అత్యుత్తమ దూరదృష్టి ప్రణాళికుడు

దేవుడు మనకు లేఖనాలలో – మోషే, యెహోషువ, నెహెమ్యా, దావీదు, పౌలు వంటి లేఖన పరాక్రమవీరులను, అనేక మాదిరులను ఇచ్చారు (సామె 16:1-4). “దేవోక్తి లేని యెడల జనులు కట్టలేక తిరుగుదురు” (సామె 29:18) అని నీ ప్రణాళిక గురించి లేఖనాలు స్థిరప్రాయంగా తెలియజేస్తున్నాయి. దేవుడిని ఆధారం చేసుకోకుండా చేసే ప్రణాళికలు వ్యర్థం అవుతాయి. దేవుని చిత్తంలో ఉండే లక్ష్యాలు, దైవ మహిమార్థమై చేయబడే యోచనలు, ఆయన్ను సంతోషపెడతాయి. సువార్తను ఆధారం చేసుకుని చేసే వ్యూహాత్మక ప్రణాళికలు పరిచర్యకు సహాయకరంగా ఉంటూ, అనిశ్చితిని చెదరగొడతాయి (సామె 16:19).

### లేఖన ఆధార వ్యూహాత్మక ప్రణాళిక

భవిష్యత్తును చూడగల దేవుని సామర్థ్యాన్ని ఆదికాండం 3:15 తెలియజేస్తుంది. ఆదాము, హవ్వ పాపం చేసినప్పుడు, దేవుడు భవిష్యత్ సంవత్సరాలలోనికి తొంగి చూస్తూ “ నీకును స్త్రీకిని, నీ సంతానమునకును ఆమె సంతానమునకును వైరము కలుగజేసెదను. అది నిన్ను తల మీద కొట్టును, నీవు దానిని మడిమె మీద కొట్టుదువు” అని సర్పంతో అన్నారు. సాతాను, క్రీస్తు మడమపై కొట్టడం- సిలువపై క్రీస్తు అనుభవించబోయే భయంకర మరణాన్ని సూచిస్తూ ఉంది. అయితే కథ అంతటితో ముగియలేదు క్రీస్తు సర్పం తలను చితుకతొక్కుతారు. సిలువపై క్రీస్తు మరణించినప్పుడు సాతాను గెలిచినట్లుగా కనపడుతుంది గానీ, అత్యద్భుత ఆత్మీయ యుద్ధంలో సాతానే అతిఘోరంగా ఓడిపోతాడు. నిత్యత్వం నుండి నిత్యత్వం వరకూ విస్తరించి ఉన్న ఆయన రాజ్యంలోని సమస్తము ఆయన ఉద్దేశాలతోనే ఆవరించి ఉన్నది. కొద్దిపాటి దృష్టికోణంతో చూసినప్పుడు పరిస్థితులు అదుపులో లేవని అనిపిస్తూ ఉంటుంది.

అయితే సమస్తమైన విషయాలు అత్యద్భుత ముగింపు పొందేరీతిలో, దేవుడు అప్పటికే ఆజ్ఞాపించి ఉన్నాడు. అతిగొప్ప వ్యూహాత్మక ప్రణాళికాకర్తగా మనం యేసుని చూడవచ్చు. ఆయన శిష్యులను ఏర్పరచుకోవడంతో మొదలుపెట్టి, వారిని నాయకులుగా తయారుచేసి "భూదిగంతముల" (అ.కా. 1:8) వరకు పంపించారు. బహిరంగ బోధనలు, అద్భుతస్వస్థతలు సైతం ఆయన ప్రణాళికలే. ఆ ప్రణాళికలు ఆయనను- సిలువ వద్దకు, సమాధిలోనికి, పునరుత్థానం వైపుకు తీసుకువెళ్ళాయి. మానవాళికి విమోచనను అందించడానికి పరలోకాన్ని విడిచి రాకమునుపే ఈ ప్రణాళికను నిర్వహించాలని యేసుక్రీస్తుకు తెలుసు.

### లేఖనాలలోని వ్యూహాత్మక ప్రణాళిక

వ్యూహాత్మక ప్రణాళికలను రచించి, వాటిని ఆచరించిన అనేకమంది నాయకుల ఉదాహరణలతో బైబిల్ నిండి ఉంది.

**మోషే:** మోషే వ్యూహాత్మక ఆలోచనకర్త అని మనం బైబిల్లో స్పష్టంగా చూడగలం. ఇశ్రాయేలీయులను ఐగుప్తు నుండి బయటకు తీసుకువచ్చిన తర్వాత నా-యకునిగా ఇబ్బందిపడుతూ ఉంటాడు మోషే. దేవుడు చేసిన అత్యద్భుత కార్యాల గురించి విని తెలుసుకున్న మోషే మామయైన యిత్రో, అతన్ని చూడడానికి వచ్చి, నాయకత్వ భారంతో సతమతమవుతున్న మోషేను కలుస్తాడు. అప్పుడు అతను, అనేక విషయాలను సంభాళించడానికి అవసరమైన దేవుని వ్యూహాన్ని మోషేకు తెలియజేస్తాడు. పనిభారాన్ని అందరికీ పంచే ప్రతినిధి ప్రయోజిత వ్యూహాత్మక ప్రణాళికను యిత్రో అందిస్తాడు. దాని ఫలితంగా పరిచర్యను ప్రభావవంతంగా సఫలీకృతం చేయగల మానవవనరుల ను మరింతగా వినియోగించుకోవడం జరిగింది. కనానుకు వేకువ వారిని పంపే విషయంలో కూడా మోషే వ్యూహాత్మకంగా ఆలోచించి పనిచేయడాన్ని మనం చూడగలం.

**యెహోషువ:** మోషే సంరక్షకునిగా ఉన్న యెహోషువ సైతం వ్యూహాత్మక నాయకత్వాన్ని ప్రదర్శించాడు. వ్యూహాత్మక ఆలోచన గూర్చిన చిన్న పాఠాన్ని దేవుడు యెహోషువకు, యెహోషువ 6వ అధ్యాయంలో ఇవ్వడం జరిగింది. యెహోషువ, ఇశ్రాయేలీయులను వాగ్దాన దేశంలోనికి నడిపిస్తున్న తరుణంలో, వారికి యెరికో పట్టణం మొట్టమొదటి శత్రువు రూపంలో ఎదురైంది. దేవుడు, యెహోషువకు ఒక వ్యూహాన్ని ఇచ్చారు. దేవుడే పరలోకము నుండి దిగి వచ్చి తన ప్రజలు కూడా పాల్గొనే వ్యూహాన్ని ఎంచుకోవడానికి దేవుడు ఇష్టపడ్డారు.

**నెహెమ్యా:** దేవునిచే ఎన్నుకోబడి, వ్యూహాలను ఉప-యోగించిన నాయకుడు నెహెమ్యా. యేరూషలేం గోడలను పున:నిర్మించాలనే భారాన్ని దేవుడు నెహెమ్యా హృదయంలో పెట్టినప్పుడు, ఆయన తనకు ఇవ్వబడిన దైవ దర్శనాన్ని నెరవేర్చడానికి అవసరమైన మంచి ప్రణాళికను రచించడం మొదలుపెట్టారు. జరిగిన నష్టాన్ని అంచనా వేశారు. తన వద్ద ఉన్న వనరులను భద్రపరిచారు. తగిన నాయకులను ఏర్పరిచి, పనిని విభజించి అప్పగించారు. యెరూషలేం గోడలను తిరిగి నిర్మించడానికి అవసరమైన ప్రణాళికలను మనం నెహెమ్యా గ్రంథంలో చూడగలం.

**దావీదు:** దావీదు చిన్ననాటి నుండే వ్యూహాత్మక ఆలోచనాపరుడు. అతను గొల్యాతును తన శక్తి లేక బలమైన కవచాల సహాయంతో ఓడించలేదు. దేవునిచే ఇవ్వబడిన వ్యూహంతో, శత్రువు యొక్క బలహీన స్థలాన్ని సూటిగా ఛేదించటం వలన గొల్యాతును ఓడించాడు. ఆ తరువాత వ్యూహాత్మక, సమయోచిత ప్రణాళికలను రచించడానికి దావీదుకు కొంతమంది అవసరమవ్వడంతో దేవుడు ఆయనకు ఇశ్శాఖారీయుల ను ఇచ్చారు (1 దిన 12:32).

**పౌలు:** తొలినాళ్లలో సంఘాలను స్థాపించడంలో ముఖ్యపాత్ర పోషించిన అపోస్తులుడైన పౌలు వద్ద కూడా అనేక వ్యూహాలు ఉండేవి. పౌలు చేసిన మిషన్ ప్రయాణాల వ్యూహాలు, ముఖ్యమైన పట్టణాలలో పరిచర్యకు సంబంధించిన పెద్దలను నియమించడానికి ఆయన తీసుకున్న జాగ్రత్తలు తప్పనిసరిగా లెక్కలోనికి తీసుకోవలసినవే. అత్యధిక స్థాయిలో ప్రజలపై ప్రభావం చూపగల అతి పెద్ద పట్టణాల్లో పరిచర్య చేయడానికి ఆయన పూనుకున్నారు.

### "సామెతలు" చెప్తున్నాయి.

ప్రణాళికలు, వ్యూహాలకు సంబంధించిన ముఖ్యమైన సూత్రాల గురించి సామెతలు గ్రంథం అనేకసార్లు స్పష్టంగా తెలియజేస్తుంది.

1. సామె15:22- ఆలోచన చెప్పేవారు లేనప్పుడు ప్రణాళికలు నిష్ఫలమౌతాయి. అయితే, ఆలోచనకర్తల

నేకులు ఉన్నప్పుడు విజయం సాధ్యపడుతుంది.

2. సామె 16:3- నీ పనుల భారము యెహోవా మీద నుంచుము, అప్పుడు నీ ఉద్దేశములు సఫలమగును.
3. సామె 16:9- ఒకడు తాను చేయబోవునది హృదయములో యోచించును. యెహోవా వాని నడతను స్థిరపరచును.
4. సామె 20:18- సలహాలు తీసుకుంటూ ప్రణాళికలు రచించుబీ యుద్ధము చేసేటప్పుడు నడిపింపును కోరుకో.

## మన లక్ష్యాలు, ప్రణాళికలలో పరిశుద్ధాత్ముని పాత్ర.

**1. మొదట దేవుని రాజ్యాన్ని వెదకాలి:**

"మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి. అప్పుడవన్నియు మీకు అనుగ్రహింపబడును' (మత్తయి 6:33). ప్రణాళికా విధిలో మనం దీనిని ఏవిధంగా అర్థం చేసుకోవాలి?

మొదటిగా, దేవుని సార్వభౌమాధికారానికి అప్పగించుకోవాలి. మనం ప్రణాళీకరిస్తుండగా, మనం మాట్లాడుకునే అన్ని విషయాలపై దేవుడే ప్రభువని అంగీకరించి, మనం చేస్తున్న ప్రయాస అంతా ఆయన చిత్తాన్ని నెరవేర్చేందుకు చేసే ఒక మార్గమని అర్థం చేసుకోవాలి.

రెండవదిగా, మొదటిగా ఆయన రాజ్యాన్ని వెదకాలి అంటే మన సొంత తీర్మానాలను ఆయనకు అప్పగించుకుని, ఇతరులతో - ఈ పని తప్పక జరగాలని ఆశిస్తూ, దేవునికి ఇచ్చి వేస్తున్నాను" అని చెప్పగలగాలి. ఎందుకంటే మనం చేసిన ప్రణాళిక కూడా దేవుని బృహత్ ప్రణాళిక కింద ఉండి ఉండవచ్చు. ఎప్పుడైతే మనం మన సొంత తీర్మానాలను దేవుని ప్రణాళికలోనికి బలవంతంగా చొప్పిస్తామో, అప్పుడు అది దైవ ప్రణాళికలోని భాగమని నిజంగా చెప్పలేము.

మూడవదిగా, మొదటిగా ఆయన రాజ్యాన్ని వెదకడానికి, దైవ మహిమ పట్ల, ఆయన మనోభిలాష పట్ల మనకు అత్యుత్తమ అభిరుచి ఉండాలి. మానవులమైన మనకు, మన సొంత మహిమ లేక మనం పనిచేస్తున్న సంస్థ యొక్క మహిమ పట్ల సునాయాస యిచ్ఛను కలిగి ఉంటాం. అయితే విశ్వాసంలో ఎదుగుతున్న కొలది దేవుని మహిమను గూర్చి మరింతగా అభిలషిస్తూ ఉంటాము. ఆయన చిత్తము నెరవేర్చుట కొరకు మాత్రమే కాక, విశ్వమానవాళి చేత రాజులకు రాజు ప్రభువులకు ప్రభువు అని ఆయన కొనియాడబడే విధంగా మనం దేవుని రాజ్యాన్ని వెదుకుదాం.

కాబట్టి ప్రణాళికను రచించడానికి కూర్చున్నప్పుడు మనం మన ఉద్దేశాలను, ఆకాంక్షలను ఆయనకు అప్పగించుకొని మొదటిగా దైవరాజ్యాన్ని వెదకాలి. ఇలా చేసినప్పుడు భవిష్యత్తు గురించి దేవునికి ఉన్న ప్రణాళికలను గుర్తించడానికి ఈ నిబద్ధత ఎంతో సహకారం అవుతుంది.

**2. లేఖనాలలోని మంద్ర శృతిని వినాలి:**

ప్రణాళిక విధానంలో పరిశుద్ధాత్మ దేవుని నడిపింపు కావాలి అంటే, ఆ ప్రయాస అంతటిలో లేఖనాలలోని మంద్ర శృతి ప్రతిధ్వనించాలి. తన సృష్టిలోని మానవాళినంతటినీ ఆశీర్వదించాలి అన్నదే దేవుని ముఖ్యమైన కార్యం అన్నదే బైబిల్‌లో వినిపించే అతి లోతైన, మంద్ర స్థాయి శృతికి ఒక ఉదాహరణ. కాబట్టి క్రైస్తవ సంస్థల వ్యూహాత్మక ప్రణాళికలలో సువార్త పరిచర్యా చక్రం తప్పక ఉండాలి. కాబట్టి ప్రణాళికా సభ్యులు బైబిల్‌లోని ఈ దృష్టి కోణంలో తమ ప్రణాళిక ఉండేటట్లు గమనించుకుంటూ ఉండాలి. ప్రణాళిక రచించేటప్పుడు వారి హృదయం, ఆలోచనలన్నీ లేఖనాలతో నిండి ఉండాలి. చివరకు వారి ప్రణాళికలు బైబిల్ విలువలు ప్రాధాన్యతలకు తగినరీతిలో ఏవిధంగా ఉన్నవో సరిచూసుకోగలగాలి.

**3. గతంలో దేవుడు నడిపిన మార్గాలకు గౌరవమివ్వాలి:**

ప్రణాళిక అంటేనే భవిష్యత్తు గూర్చినది అనే నిర్వచనాన్ని వ్యాపార వర్గాలు తెలియజేస్తాయి. అయితే పరిశుద్ధాత్మకు అవకాశం కల్పించే ప్రణాళికలలో గతంలో దేవుడు ఏమి చేశాడు అనే ప్రస్తావన తప్పక ఉంటుంది. మన పూర్వికులను దేవుడు ఏ విధంగా నడిపించాడో ఆ మార్గాలను మనం గౌరవించాలి.

**4. దేవుని క్రొత్త ద్రాక్షా రసానికి, క్రొత్త తిత్తులు అవసరం అని గుర్తించాలి:**

మనలో ఎక్కువమంది, చాలాసార్లు పాత ద్రాక్ష తిత్తుల వైపుకు మళ్లడానికో లేక క్రొత్త వాటికై పరుగులు తీయడానికో మొగ్గు చూపుతూ ఉంటాము. అయితే కొన్ని విధాలుగా (అప్పటికీ అనువుగా ఉన్న) పాత వాటి అవసరత, మరికొన్ని విధాలుగా కొత్త వాటి (మార్పు అవసరమైన) అవసరత ఉంటుంది అన్నదే సరైన విషయం. పాత విషయాలకు గౌరవం ఇస్తూ, కొత్త విషయాలను ఆహ్వానించడం చాలా కష్టం. అయితే ఈ

విషయంలో ఆందోళన తగ్గించుకునే అవకాశం క్రైస్తవ నాయకత్వానికి లేదు. నాయకత్వంలోని ముఖ్యమైన కోణం ఇదే. కొత్త అంశాలను ఆహ్వానించడం అపాయకరం. కొన్నిసార్లు అది అనిశ్చితికి, భయాందోళనకు దారి తీస్తుంది. అయితే మార్పును వ్యతిరేకించడం కూడా సంస్థకు అపాయకరమే.

ఆత్మ నడిపింపును బట్టి వివిధ క్రైస్తవ ఆచారాలు, వివిధ విధానాలను నొక్కి వక్కాణిస్తూ ఉంటాయి. వ్యక్తులు తమ సొంత విధానాలను చొప్పించనంత వరకూ, అది కొంతవరకు మంచిదే. వ్యక్తిగతంగా, సమిష్టిగా మనం పనిచేస్తున్నప్పుడు పరిశుద్ధాత్మ దేవుని నడిపింపును సైతం మనం కలిగి ఉండగలం.

**5. మానవాతీత, పరిశుద్ధాత్మ తలాంతులు సైతం అంగీకరించటం:**

దైవజనులు, విశ్వాసులు కూడుకున్నప్పుడు ప్రతి విశ్వాసిలో పరిశుద్ధాత్మ దేవుడు సంచరిస్తారు అని లేఖనాలు తెలియజేస్తున్నాయి. పరిశుద్ధాత్మను, ఆయన వరాలను మనం కేవలం ఆరాధన, పరిచర్యలకు మాత్రమే పరిమితం చేస్తాం. అయితే, ఇటువంటి ప్రణాళికా పరిస్థితుల్లోనికి సైతం ఆయన శక్తికి అనుమతి ఇవ్వాలి. బుద్ధి, జ్ఞాన, ప్రవచన, బోధనకు పరిశుద్ధాత్ముడు కర్త. కాబట్టి, ఇటువంటి ప్రణాళిక విధానాలలో పరిశుద్ధాత్ముని జోక్యాన్ని ఆశించినప్పుడు దేవుడు తనదైన వెలిగింపును, నడిపింపును తప్పక ఇస్తారు. కాబట్టి అందుబాటులో ఉన్న ప్రత్యేక నిర్దిష్ట సహాయాన్ని దైవశక్తి నుండి తీసుకోవడానికి మనం ఎప్పుడూ సిద్ధంగా ఉండాలి.

**6. ప్రతి వ్యక్తి యొక్క భాగస్వామ్యాన్ని గుర్తించాలి:**

దైవ చిత్తాన్ని ప్రభావవంతంగాను, విజయవంతంగా నిర్వహించడానికి అవసరమైన ప్రణాళికా విధానంలో, ఆత్మ దేవుని నడిపింపు కొరకు స్పర్థ సైతం అవసరమే అని సాక్షికంగా తెలియజేయవచ్చు. ఇందులో భాగస్వాములైనవారు, తమ తమ ఇష్టాలను బట్టి పాల్గొంటూ, ఆలోచనలను ఇచ్చిపుచ్చుకునే ధోరణిని కలిగి ఉండాలి. ఆవిధంగా ఉన్నప్పుడు ప్రతి వ్యక్తి సాధ్యమైనంత వరకు ప్రతి పరిశుద్ధాత్మ దేవుని నడిపించుటకు మార్గంగా ఉంటారు. ఇతర వ్యక్తుల ద్వారా ఆత్మదేవుడు తెలియజేస్తున్న విషయాలను వింటూ ఉంటారు. అన్ని విషయాలకు మించి క్రీస్తు శరీరాన్ని నిర్మించాలనే ఉద్దేశంతో క్రైస్తవులందరూ ఐక్యంగా కోరుకున్నప్పుడు, ప్రణాళికా విభాగంలో ప్రతి ఒక్కరూ పరిశుద్ధాత్మ దేవుని ప్రభావవంత వాహకమౌతారు.

**7. ప్రాథమిక అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ:**

ప్రణాళికలో పరిశుద్ధాత్మ దేవుని నడిపింపు జాగరూకత కలిగి ఉండాలి అంటే ప్రాథమిక అంశాల పట్ల అత్యంత శ్రద్ధను కలిగి ఉండాలి. ప్రాథమిక అంశాల పట్ల జాగరూకత అంటే ఆత్మ దేవుడు "చెప్పేవాటిని" జాగ్రత్తగా వినాలి. అదేవిధంగా ఇతరుల ద్వారా ఆత్మ దేవుడు చెప్పే విషయాల పట్ల కూడా శ్రద్ధ చూపాలి. అంతేకాదు, పదాలను వాటిని అంతరార్థాన్ని సైతం గుర్తించగలగాలి. అవి దేవుని చిత్తాన్ని తెలియజేసే ఆవగింజలు వంటివి.

మనం తప్పక ప్రణాళికలు కలిగి ఉండాలని దేవుడు కోరుతున్నారు. కొన్ని గొప్ప ఉదాహరణలతో స్పష్టమైన సిద్ధాంతాలనేకమైన వాటిని ఆయన మనకు ఇచ్చారు. ఆయన మన సొంత ప్రణాళికలు, సిద్ధాంతాలపైన నమ్మకం ఉంచవద్దనీ, పరిశుద్ధాత్మ దేవుని నడిపింపును అశ్రద్ధ చేయవద్దనీ స్పష్టంగా తెలియజేస్తూ ఉన్నారు. దేవుని హృదయాన్ని, ఆయన నడిపింపును కోరుకుంటూ స్థాపించుకున్న ప్రణాళిలే ఆయనకు సంతోషకరం, విజయవంతం అవుతాయి. మనం జీవిస్తున్న ఈ లోకం సత్యమైనది. ఇంతకుమించిన సర్వసత్యమైన పరలోక రాజ్యానికి సంబంధించిన విలువలతో కూడిన పరలోకాన్ని లెక్కలోకి తీసుకుంటూ, మనం ప్రణాళికలు రచించుకోవాలి. ప్రస్తుతం ఉన్న పరిస్థితికి మించిన వ్యూహాత్మక ప్రణాళికలను రచించడం చాలాసార్లు పెనుసవాలుగా ఉంటుంది. "అతడు- భయపడవద్దు, మన పక్షముననున్న వారు వారికంటే అధికులైయున్నారని చెప్పి! యెహోవా, వీడు చూచున్నట్లు దయచేసి విని కండ్లను తెరువుమని ఎలీషా ప్రార్థన చేయగా యెహోవా ఆ పని వాని కండ్లను తెరవచేసెను గనుక వాడు ఎలీషా చుట్టును, పర్వతము అగ్ని గుఱ్ఱములచేత రథములుచేతను నిండి యుండుట చూచెను" (2 రాజులు 6:16-17) అన్నట్లుగా ఇదంతా మనం దైవ రాజ్య దృష్టికోణంలో చేయవలసి ఉంటుంది. మన ప్రణాళిక సదస్సు ద్వారా ఇంతటి గొప్ప కార్యాలను, మనం దైవ రాజ్య దృష్టి కోణంలో చేయడానికి దేవుడు మనలను నడిపించాలని ప్రార్థిస్తున్నాము.

# రాలిపోయిన గోధుమ గింజ



## సహో. పి హేమచంద్రన్ గారు

### జాతీయ దృష్టి గల ఔత్సాహిక నాయకుడు

(06.12.1935 - 05.01.2022)

1980 నుండి 2000 సంవత్సరం వరకు ఎఫ్ఎంపిబి అసోసియేట్ జనరల్ సెక్రెటరీగా పని చేసిన సహో. పి హేమచంద్రన్ (86 ఏళ్లు) గారు తమిళనాడులోని తిరుచ్చిలోని తన స్వగృహము నందు జనవరి 5, 2022 న ప్రభువు పిలుపును అందుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన వారు సహో. హేమచంద్ర గారు. వీరి తాతగారు క్రీస్తును అంగీకరించారు. వీరి తండ్రి లాయరుగా పనిచేస్తూ ఔట్రీచ్ పరిచర్యను చేసేవారు. ఆ ప్రభావం హేమచంద్రన్ గారిపై అనేక విధాలుగా ఉండేది. ఆయన మద్రాసు క్రిస్టియన్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను, నెల్లూరు నందు బీఎస్సీ కెమిస్ట్రీ విద్యను పూర్తిచేశారు. 26 ఏళ్ల వయస్సుకే, నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ నందు ఉద్యోగాన్ని సంపాదించారు. తిరుచ్చిలో జరిగిన ఒక ఆధ్యాత్మిక కూడికలో క్రీస్తు యేసు తన సొంత రక్షకునిగా అంగీకరించారు.



సహోదరుడు పి.హేమచంద్ర గారు 1960 జనవరి 4న శ్రీ. లలిత ను వివాహం చేసుకున్నారు. దేవుడు వారిని డాక్టర్ పాల్ గుణచందర్ (వృత్తిరీత్యా వైద్యులు), శ్రీ జార్జ్ స్టీఫెన్ అనే ఇద్దరు కుమారులను అనుగ్రహించారు. వారు కుటుంబ సభ్యులతో సహా సాక్ష్య జీవితాన్ని జీవిస్తున్నారు. బిహెచ్ఈఎల్‌లో ఉద్యోగం వచ్చిన తర్వాత, ఆయన తిరుచ్చిలో స్థిరపడ్డారు. ఆ సమయంలో ఎఫ్ఎంపిబి పరిచర్య గురించి తెలుసుకున్న ఆయన ఆ తర్వాత దానికి మంచి సహాయకారిగా, ప్రార్థనవీరునిగా తయారయ్యారు. కాలక్రమేణా ఆయన ఎఫ్ఎంపిబి జిల్లా గౌరవ నాయకునిగా పని చేసి అనేకులను ఎఫ్ఎంపిబి సభ్యులుగా నాయకులుగా, తయారు చేశారు. తిరుచ్చిలోని మురుగపట్టిలో ఎఫ్ఎంపిబి వారు నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరైన తర్వాత ఆయన తనను తాను సంపూర్ణకాల పరిచర్యకు అర్పించుకున్నారు. దేవుని పిలుపుకు విధేయత చూపుతూ, బీహెచ్ఈఎల్‌లో డిప్యూటీ మేనేజర్ పదవికి రాజీనామా చేసి, 1981 ఆగస్టు 1న ఎఫ్ఎంపిబిలో జాయిన్ అయ్యారు. ఆంధ్ర ప్రదేశ్‌లో ఎఫ్ఎంపిబి పరిచర్యను ప్రోత్సహించే బాధ్యత ఆయనకు ఇవ్వబడింది. దానితో ఆయన శ్రీ శ్యామ్ పురుషోత్తం గారి కారు షెడ్‌లో తన నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఎవరూ ఆయనకు ఒక పాత స్కూటర్ను ఇవ్వడంతో కొద్ది కాలంలోనే ఆయన అనేక ప్రార్థనా బృందాలను తయారుచేసి ప్రజల జీవితాలపై ప్రభావం చూపించారు. గుంటూరు, మచిలీపట్నం వంటి ప్రదేశాలకు వెళ్లినప్పుడు ఆయన ఒక సైకిలు అద్దెకు తీసుకుని వందలాది కిలోమీటర్లు ప్రయాణం చేస్తూ వేలాది మందిని దర్శించేవారు. అతికొద్ది విరాళాలను సేకరించడానికి సైతం ఆయన స్వయంగా వెళ్లి ఆ సభ్యుల కొరకు ప్రార్థించే వారు.

ఉత్తర, ఈశాన్య భారత దేశ మొబిలైజేషన్ కార్యదర్శిగా ఆయన అగ్రగణ్యులు. తెలుగు భాషలో- ఎఫ్ఎంపిబి మ్యాగజైన్, ఇతర ముద్రిత వనరులు, ఆడియో, వీడి-యోలు తీసుకురావడానికి ఎంతగానో శ్రమించారు. అందులో సఫలీకృతులయ్యారు. ఆయన చాలా తరచుగా ఉత్తర ఈశాన్య భారత దేశంలోని సంఘాల ను దర్శిస్తూ ఉండేవారు. తద్వారా అనేక ప్రార్థనా గుంపులు స్థాపించబడి, అనేక సంఘాల నుండి సహా-య సహకారాలు అందేవి. మన సంస్థకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడంలో ఆయన ఎంతో కీలక పాత్ర పోషించారు. అంతేకాకుండా, ఇతర దేశాలలో నివసిస్తున్న భారతీయులకు సైతం మన పరిచర్య యొక్క దర్శనాన్ని విస్తరింపజేశారు.

ఆ విధంగా శ్రీ హేమ చంద్ర గారు ఎఫ్ఎంపిలో వివిధ దశల్లో పనిచేస్తూ కేంద్ర కార్యాలయం నందు కార్య దర్శిగా కూడా పనిచేశారు. ఆ తరువాత అసోసియేట్ కార్యదర్శిగా పదోన్నతి పొందారు. డాక్టర్ శామ్యూల్ కమలేశన్ గారు ప్లానింగ్ కాన్ఫరెన్స్ ప్రవేశపెట్టిన ప్రణాళికలను ఎఫ్ఎంపిబి నందు ఆచరించడంలో మహేంద్రన్ గారు కీలక పాత్ర పోషించారు. నవోదయ బృందం ఏర్పడటంలో కూడా ఆయన ఎంతో కీలక పాత్ర పోషించారు. డిసెంబర్ 2000 సంవత్సరంలో ఆయన ఎఫ్ఎంపిబి నుండి విరమణ తీసుకుని తిరుచ్చిలో స్థిరపడ్డారు. ఆయన చాలా మంచి బోధకులు, నా-యకుడు, రచయిత. ఎఫ్ఎంపిబి పరిచర్య ఎంతో ఆసక్తి గల వ్యక్తి. అనేక పాటలను ఇంగ్లీషు, తెలుగులోనికి అనువదించారు. తెలుగు సంఘాలలో అవి ఎంతో ప్రాచుర్యం పొందాయి.

ఇంకా చెప్పాలంటే ఎఫ్ఎంపిబి మ్యాగజైన్‌కు క్రమం తప్పకుండా ఆర్టికల్‌స రాసేవారు. దైవ రాజ్య విస్తరణకు ఆయన చేయవలసింది అంతా చేశారు. ఎన్నో చలోక్తులు వేస్తూ నిరంతరం అందరినీ నవ్విస్తూ చిరునవ్వుతో కనపడుతూ ఉండేవారు. పేద, ధనిక క్రైస్తవులు అనే తారతమ్యం లేకుండా, అన్ని స్థాయిల వ్యక్తులతో కలిసిపోయేవారు. ఆయన ఎంతో నిర్మలంగా ఉంటూ ఎల్లప్పుడూ ఉత్సాహపరుస్తూ ఉండేవారు. ఎవరినీ ఎట్టి పరిస్థితుల్లోనూ నిందించేవారు కాదు. ఆయన ఎంతో గొప్ప జ్ఞాని. ఆయన దైవవాక్యంలో వేళ్లూనుకుని ఉండేవారు. ఇతరులకు అభ్యంతరకరంగా, నిరుత్సాహపరచేవిధంగా ఎన్నడూ మాట్లాడేవారు కాదు. ఆయన సహోద్యోగులు, సంఘస్థులు అందరూ ఆయనను ఎంతో ప్రేమతో, "హేమ అన్నన్" అని పిలిచేవారు.

శ్రీ హేమచంద్ర అన్న గారు జనవరి 5, 2022 న తన పరలోక పిలుపును అందుకున్నారు. పునరుత్థానం నిమిత్తమై ఆయన పార్థివ దేహాన్ని, తిరుచ్చిలోని ఒరైయూర్ నందలి ఆల్ సెయింట్స్ సెమెట్రీ నందు భూస్థాపన చేయడం జరిగింది. అందమైన, అద్భుతమైన జీవితాన్ని జీవించిన శ్రీ హేమచంద్రన్ గారిని బట్టి దేవుని ఎంతగానో స్తుతిస్తూ ఉన్నాము. విడిచివెళ్లిన ఆయన భార్య లలిత హేమచంద్రన్ గారిని, వారి ఇద్దరు కుమారులు, వారి కుటుంబాలను మన ప్రార్థనలలో జ్ఞాపకం చేసుకుందాం.

**– రెవ. డాక్టర్. రాజన్,** ఎఫ్ఎంపిబి

## సుడిగాలి వలన ఏ ప్రమాదం జరగలేదు!

**గుజరాత్‌లోని అహ్వా, దంగ్స్ పరిచర్య కేంద్రానికి చెందిన మన విశ్వాసుల కుటుంబం, ఒకరోజు మోటారు బైక్‌పై ప్రయాణం చేస్తూ ఉన్నప్పుడు, ఒక భయంకర సుడిగాలి వారిని చుట్టుముట్టింది. ఆ సుడిగాలి నుండి తమని తాము కాపాడుకోవటం కోసం వారు ఒక పెద్ద చెట్టు కిందకి వెళ్లి నిలబడగా, ఆ పెద్ద చెట్టు గాలికి విరిగిపోవడం ప్రారంభించింది. దానితో వారు ఆ చెట్టు నుండి దూరంగా పరిగెడుతూ ఉండగా వారికి అనేక విషసర్పాలు ఎదురయ్యాయి. సుడిగాలి నుండి, విరిగిపోతున్న చెట్టు నుండి తప్పించబడినా, విషసర్పాల బారినపడి తప్పక మరణిస్తాం అని వారు అనుకున్నారు. అయితే వారు, ఆ పరిస్థితుల్లో తమను తాము దేవునికి అప్పగించుకుంటూ ప్రార్థించగా, దేవుడు వారిని ఆ విషసర్పాల బారి నుండి కూడా కాపాడారు. దేవునికి స్తోత్రం.**

# ఓ మిషనరీ జీవితం



## రెవ గురుబతం పాన్‌రాజ్
(1956 - 2009)

రెవ గురుబతం పాన్‌రాజ్ గారు, ముత్యాల నగరమైన ట్యుటికొరిన్ పట్టణమందు, క్రైస్తవ దంపతులైన శ్రీ.మోజెస్ - శ్రీమతి. డైసీ గార్లకు 1956 డిసెంబర్ 1న జన్మించారు. ఆయనకు సంతోష్‌రాజ్ అనే అన్న, సెల్విన్ జెబరాజ్ అనే తమ్ముడు, మేరీ పాన్ రజతి అనే చెల్లెలు ఉన్నారు. మోజెస్ దంపతులు పిల్లల విద్యకై అత్యంత శ్రద్ధ కలిగి, దేవుని యందు భయభక్తులతో వారిని పెంచి పెద్ద చేశారు. ఆరాధన, సంఘ కార్యక్రమాలు హాజరుకు పెట్టింది పేరు ఈ కుటుంబం. గురుబతం గారు చదువులో చురుకుగా ఉంటూ ఉపాధ్యాయుల మన్ననలను పొందేవాడు. దేవుడు ఆయనకు స్థానిక కళాశాలలోనే అడ్మిషన్ ఇవ్వగా, ఆయన తన బ్యాచిలర్ డిగ్రీని అక్కడే పూర్తి చేసుకున్నారు.

### రక్షణ అనుభవం

1972లో, అంటే 16యేళ్ల వయసులో ఆయన కాలేజీలో నిర్వహించిన ఒక యవ్వనస్థుల ప్రార్థనా సమావేశానికి హాజరుకావడంతో, అక్కడ క్రీస్తును తన సొంత రక్షకునిగా అంగీకరించారు. ఆయన తన తల్లి వలె ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించతలంచి, బీఎస్సీ డిగ్రీ పూర్తయిన తర్వాత బిఇడిని సైతం పూర్తి చేశారు. విద్యార్థుల మధ్య జరిగే ఇవాంజిలికల్ యూనియన్ పరిచర్యలో ఆయన చురుకుగా పాల్గొనేవారు. బైబిల్ స్టడీ ద్వారా దేవుని సహవాసంలో ఎంతగానో ఎదిగి, తన కళాశాల విద్యార్థులకు బైబిల్ స్టడీ నిర్వహించే నాయకునిగా తయారయ్యారు. ఆ విధంగా ఆయన విద్యార్థుల మధ్య సాక్ష్య జీవితాన్ని జీవించారు.

### పరిచర్యకై పిలుపు

విద్యార్థులకు సువార్తను పంచే విషయంలో వారి ప్రోత్సాహకులైన ప్రొఫెసర్ ఇవాన్ బాలసింగ్ గారు ఎంతో సహకరించేవారు. 1977లో ఇవాంజిలికల్ యూనియన్ వారు నిర్వహించిన "భారతదేశ ఆత్మీ-య అవసరతలు" అనే కార్యక్రమంలో దేశ ఆత్మీయ అవసరాల గురించి స్థూలంగా వివరించడం జరిగింది. ఉత్తర భారత దేశంలో పనిచేసే కొంతమంది మిషనరీలు తమ అనుభవాలను పంచుకున్నారు. ఆ అనుభవాలతో దేవుని ఆత్మచే ఎంతగానో కదల్చబడిన గురుబతం గారు తన జీవితాన్ని సంపూర్ణ పరిచర్యకు సమర్పించుకున్నారు. ఆ తరువాత, దైవవాక్యం ద్వారా ఆ పిలుపుకు నిశ్చయత చేకూరింది.

తన కుటుంబాన్ని ఆర్థిక ఇబ్బందుల నుండి బయటకు తీసుకురావడానికి గురుబతం గారు ఉపాధ్యా-యుడు అవ్వాలనుకుంటున్నారు. అయితే, దేవునికి ఆయన పట్ల మరొక ప్రణాళిక ఉంది. సరైన నిర్ణయం తీసుకోవటానికి ఆయన కొంత డోలాయమాన పరిస్థితిలో ఉండవలసి వచ్చింది. ఆ సమయంలో దేవుడు ఆయన హృదయాన్ని పరిచర్యకై సిద్ధం చేశారు. ఆయన కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు ఆయనను పరిచర్యకై పంపడానికి సుముఖత చూపలేదు. ఉపాధ్యాయ ఉద్యోగం, పరిచర్యను కలిసి చేయమని ప్రోత్సహించారు. ఆయన ఆత్మీయులు, ప్రార్థనా స్నేహితులు దైవ పిలుపుకు విధేయత చూపి, దైవ వాక్యానికి ప్రాముఖ్యతను ఇవ్వమని, వేదాంత శిక్షణను తీసుకోమని ప్రోత్సహించారు.

శ్రీ గురుబతం పాన్‌రాజ్ గారు బేతేలు బైబిల్

ఇన్స్టిట్యూట్ నందు ఒక సంవత్సరం శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఆ సమయంలో ఆయన డాక్టర్ శామ్యూల్ దేవదాసన్ గారిని కలవడంతో ఆయన థియొలాజికల్ కళాశాల నందు బి.డి. కోర్సును పూర్తి చేయమని ప్రోత్సహించి, ఆ చదువుకు కావాల్సిన ఖర్చును కూడా భరించారు. దానితో ఆయన గురుబతం గారు యవత్మల్‌లో ఉన్న యూనియన్ బిబ్లికల్ సెమినరీలో చేరారు. తన ఆర్థిక అవసరాల కోసం ఆయన, ఆ కళాశాలలోనే పార్ట్ టైం ఉద్యోగాన్ని కూడా చేసేవారు. ఆయన తన పిలుపును బట్టి , పాస్టర్‌ని కాక మిషనరీ అవ్వాలనే స్పష్టతను కలిగి ఉండేవారు. అందుచేత ఆయన మిషన్ కార్యకలాపాల సంస్థల గురించి వెతుకుతూ, మిషనరీ పరిచర్యకై ఎఫ్ఎంపిబి వారికి అప్లై చేశారు. ఆ విధంగా ఆయన 1982 మే 17న ఎఫ్ఎంపిబిలో చేరారు.

## వివాహ జీవితం

ఎఫ్ఎంపిబి వారు ఆయనను గుజరాత్ పరిచర్యకు పంపగా, ఆయన గుజరాతీ భాషను నేర్చుకుని, 1986 వరకు అక్కడ పరిచర్య చేశారు. ఆ సమయంలోనే ఆయన విజయమలర్ అనే ఎఫ్ఎంపిబి మిషనరీని వివాహం చేసుకున్నారు. దేవుడు వారిని శ్యాంజానీ అనే కుమారునితో ఆశీర్వదించారు.

## సంఘాలను స్థాపించే పరిచర్య

ఆ దంపతులు గుజరాత్‌లో పరిచర్యను కొనసాగించారు 1990లో గురుబతం గారికి ప్రాదేశిక కార్యదర్శి బాధ్యతలు ఇవ్వడం జరిగింది. దానితో ఆయన పీపల్‌వాడను కేంద్రంగా చేసుకొని కుక్న తెగ వారి మధ్య సంఘాలను స్థాపించే పరిచర్యను కొనసాగించారు. 1992 లో సంస్థ అవసరాలకు అనుగుణంగా ఆ దంపతులను ఒరిస్సాలోని రూర్కెలా ప్రాదేశిక కార్యదర్శిగా బదిలీ చేయడం జరిగింది. 1997 అనంతరం పశ్చిమ జోన్ పరిచర్య బాధ్యతను కూడా ఆయనకు అప్పగించడం జరిగింది. ఆ తరువాత ఆయన ఎంటిహెచ్ ఉన్నత విద్యను అభ్యసించడానికి అమెరికా వెళ్లారు. ఎంటిహెచ్ పట్టాతో తిరిగి వచ్చిన తర్వాత నాగపూర్ కేంద్రంగా ఫీల్డ్ డైరెక్టర్‌కు సహకరించే బాధ్యతలను అందించారు. మహారాష్ట్ర నుండి గుజరాత్ వరకు విస్తరించిన పశ్చిమ జోన్ పరిచర్య సారథ్యం వహించడానికై ఆయనను 2000 సంవత్సరంలో బదిలీ చేయడం జరిగింది. ఆ స్థాయిలో ఏడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఆయన ఎఫ్ఎంపిబి ఫీల్డ్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందారు.

## చివరి దినాలు

2009 లో నాగపూర్ ఫీల్డ్ ఆఫీసు ప్రాంగణంలో రీజినల్ కార్యదర్శుల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన నిర్వహిస్తూ ఉన్నారు. ఆ శిక్షణా కార్యక్రమానికి సంబంధించిన కొన్ని వస్తువులను కొనడానికి సెప్టెంబర్ 18న ఆయన బయటికి వెళ్లారు. రోడ్డు దాటుతూ ఉండగా, ఎదురుగా వచ్చిన ఒక త్రాగుబోతు కారు డ్రైవర్ ఆయనను గుద్ది వేశాడు. ఈ సంఘటన ఆ రోజు రాత్రి 8 గంటలకు జరిగింది. వెంటనే ఆయనను నాగపూర్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా కారు గుద్దటంతో ఆమె శరీరంలోని అంతర్భాగాలు అత్యధిక మోతాదులో దెబ్బతిన్నాయని తెలియజేశారు. అక్కడ ఆయన ఆరోగ్యం ఏమాత్రం మెరుగవ్వదని, ఎఫ్ ఎంపిబి నాయకులు ఆయనను వెల్లూరులోని సిఎంసి ఆసుపత్రికి తీసుకువెళ్లాలని నిర్ణయించుకుని, బొంబాయి నుండి చెన్నైకి విమానంలో తీసుకువచ్చి, అక్కడి నుండి అంబులెన్స్‌లో వెల్లూరు సిఎంసికి తీసుకువచ్చారు. తుంటికి, ఎడమచేతికి జరిగిన అనేక ఫ్రాక్చర్‌లతో, మూత్రాశయ సంబంధిత దెబ్బలతో ఉన్న ఆయనను సెప్టెంబర్ 24న సిఎంసిలో చేర్చడం జరిగింది. సిఎంసిలో అత్యుత్తమ చికిత్స అందించారు. సెప్టెంబర్ 25 సాయంత్రం 6 గంటలకు ఆయనకు శ్వాస తీసుకోవడం ఎంతో కష్టం అయ్యింది. కొద్ది నిమిషాల్లోనే ఆయన తన కుటుంబాన్ని, సహమిషనరీలను విడిచి దేవుని చెంతకు చేరారు. రెవ గురుబతం గారు తన నాయకత్వంలో చేయగలిగినంత అత్యుత్తమ పరిచర్య చేసి, నిజమైన మాదిరిని చూపించారు. మన కేంద్ర కార్యాలయంలో ఉంటూ పరిచర్య చేస్తున్న వారి సతీమణి శ్రీమతి విజయమలర్‌ను, అమెరికాలో ఉంటున్న వారి కుమారుడు శ్యాంజానీల ఆదరణ కొరకు దేవుని ప్రార్థించండి.

**– రెవ. ఇ. రాజన్**

# పథ నిర్దేశకులు



## క్రైస్తవ కీర్తన - నియరర్ మై గాడ్ టు ధీ

19వ శతాబ్దపు కీర్తనా రచనల కాలంలో మహిళా కీర్తన రచయితలకు ప్రత్యేక స్థానం ఉంది. 18, 19 శతాబ్దాల కాలంలో బ్రిటన్, అమెరికాలలో సంభవించిన గొప్ప ఆత్మీయ ఉజ్జీవమే అందుకు ముఖ్య కారణం. క్రైస్తవ కీర్తనల భాండాగారంలో అతి ప్రసిద్ధమైన మణుల వంటి కీర్తనలను రచించిన వారిలో- ఇంగ్లాండ్‌కు చెందిన- చార్లెట్ ఇలియట్, శారా ఆడమ్స్, సెసిల్ అలెగ్జాండర్, ఫ్రాన్సస్ హావర్గల్ లుబీ; అమెరికాకు చెందిన- మేరీ లాత్‌బరి, అన్నా వార్నర్, క్యాథరిన్ యస్‌లింగ్, హారియట్ బీచర్ స్టో, ఫీబే గ్యారీ, ఎలిజబెత్ ప్రెంటిస్, ఫ్యానీ క్రాస్బీలు ఈ కోవకు చెందినవారే. పరలోక ఆశీర్వాద తలాంతులతో దేవుడు మనకు ఈ మహిళామణులను అనుగ్రహించకపోయినట్లయితే సంఘం క్రైస్తవ కీర్తనలు కోల్పోయి ఉండేది.

శారా ఫ్లవర్ ఆడమ్స్ గారు ఫిబ్రవరి 22, 1805 న జన్మించారు. ఆమె తల్లి ఆమెకు ఐదు సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడే మరణించారు. దానితో ప్రేమ, ప్రోత్సాహాలు కొరకు ఆమె తన కంటే రెండు సంవత్సరాలు పెద్దైన తన సోదరి ఎలీజా వైపు చూడవలసి వచ్చింది. వారిరువురూ జీవితాంతమూ ప్రాణ స్నేహితులుగా మిగిలిపోయారు. వారి తండ్రి బెంజిమెన్ ఫ్లవర్ విప్లవభావాలు గల పత్రికా రచయిత. అందునుబట్టి, యువకుడిగా ఉన్నప్పుడే ఆయన పలుమార్లు జైలుకు వెళ్లవలసి వచ్చింది. ఆయన, ఆ ఇద్దరు సహోదరిలను విడిచి 1825 లో చనిపోయారు. దానితో ఆ సహోదరిలు ఇద్దరూ పాస్టర్ విలియం జాన్సన్ ఫాక్స్ గారి దగ్గర నివసించవలసి వచ్చింది. ఇదంతా ఆమెను దేవునికి సమీపంగా (నియరర్ టు గాడ్) తీసుకు వచ్చింది. కొన్నిసార్లు, మనం దేవుని వద్దకు చేరడానికి అవసరమైన పరిస్థితులను ఆయన అనుమతిస్తూ ఉంటారు.

పాస్టర్. విలియం జాన్సన్ ఫాక్స్ గారి సేకరణ నిమిత్తం, అనేకమైన క్రైస్తవ కీర్తనలను ఆ సమయంలో ఆడమ్ తన సహోదరితో కలిసి రచించారు. 1841లో, ఆదికాండంలో యాకోబుకు బేతేలులో వచ్చిన దర్శనమైన పరలోకం నుండి దేవతలు నిచ్చెన మీదుగా ఎక్కుతూ దిగుతూ ఉన్న కల నుండి ఎంతో ప్రేరణను పొంది, "నియరర్ మై గాడ్, టు ధీ" (నీకు మరింత దగ్గరగా చేర్చుకో, దేవా) అనే విశ్వ వ్యాప్త ప్రాచుర్యమైన, ఎంతో సహాయకరమైన కీర్తనను రచించారు.

దేవునిపై నమ్మకం ఆశావహ దృక్పథంతో మరింత దగ్గరగా చేరుకోవడానికి ప్రేరణనిచ్చే అత్యుత్తమమైన కీర్తనలలో, "నియర్ మై గాడ్ ,టు ధీ" అనే ఈ కీర్తన అతి శ్రేష్టమైనదని అనేకమంది పండితులు వ్యాఖ్యానిస్తారు. ఈ కీర్తన ఆదికాండం 28:11-17 ఆధారంగా రచింపబడింది. ఏసావు ఉగ్రత నుండి తప్పించుకొని పారిపోతున్న యాకోబు, ప్రొద్దుగ్రుంకిన సమయాన ఆ చోటి రాళ్లలో ఒకటి తీసుకుని తనకు తలగడగా చేసుకుని అక్కడ పండుకొనెను. అప్పుడతడు ఒక కల కనెను. అందులో ఒక నిచ్చెన భూమి మీద నిలబడి యుండెను, దాని కొన ఆకాశము నంటెను. దాని మీద దేవుని దూతలు ఎక్కుచు దిగుచు నుండిరి.... తెల్లవారినప్పుడు యాకోబు లేచి తాను కలగన్న స్థలమునకు "బేతేలు- దేవుని మందిరం" అని పేరు పెట్టెను.

బేతేలు అనే పేరుకు "దేవుని మందిరం" అని అర్థం. జీవితంలో ప్రతి మనిషీ దేవుడు తమకు దగ్గరగా ఉండాలని కోరుకోవాలి, అది కేవలం అంతిమ సమయాలలో మాత్రమే కాదు. దేవునికి దగ్గరగా ఉండడము

అంటే- దేవుని ప్రజలకు, దేవుని ఇంటి వారికి దగ్గరగా ఉండడం కూడా (ఎఫెసీ 2:19). "దుర్దినములు రాకముందే -ఇప్పుడు వీటియందు నాకు సంతోషం లేదని నీవు చెప్పు సంవత్సరములు రాకముందే (ప్రసంగి 12:1) ఈ వాక్యం గురించి గుర్తుంచుకోమని బోధకుడు మనల్ని హెచ్చరిస్తున్నాడు. సంవత్సరాలు గడిచేకొద్దీ పెద్దవారైపోతున్న మనము దేవునికి మరింత దగ్గరగా వెళ్లాలని కోరుకుంటూ ఉంటాము. యువ్వనస్థుల ుగా ఉన్నప్పుడు క్రైస్తవులవుదామని అనుకున్న అనేక మంది నిష్ఫలులైపోయారు. అయితే, వారిని తనవద్దకు తెచ్చుకోవాలని ఆయన కోరుకుంటున్నాడు అనే విష-యం పట్ల ఎన్నడూ అనుమానం కలిగి ఉండకూడదు (2 పేతురు 13:9).

ఐదు చరణాల ఈ కీర్తనలో రెండు, మూడు, నాల ుగు చరణాలు మరింత భారం వంతమైన వర్ణనను అందిస్తాయి. దేవునికి దగ్గరగా చేరడమే ఆడమ్స్ గారి ఏకీకృత అంశం. ఎవరైనా ఈ కీర్తనలోని ఐదు చరణాలను వాడినప్పుడు వారు- "నియరర్ మై గాడ్, టు థీ" లేక "నియరర్ టు థీ" అని 16 సార్లు పల క వలసి వస్తుంది. అన్ని వయసులలో ఉన్న నిజమైన క్రైస్తవులకు సర్వసాధారణంగా దేవునితో ఉండవలసిన వ్యక్తిగత విశ్వాసం, సంబంధబాంధవ్యాలను ఈ కీర్తన ప్రతిబింబిస్తుంది. ఈ కీర్తన పాడుతున్నప్పుడు- ఒంటరిగా పర్వతశ్రేణువుల్లో యాకోబు ఎదుర్కొన్న ఇబ్బందులతో మనల్ని మనం పోల్చుకోవచ్చు. రాయిని పోలిన కఠి నమైన కష్ట దుఃఖాల నుండి పైకి లేవమని, అంధకారంలో నుండి వెలుగులోకి సాక్షాత్కరించిన దేవదూతలు సైగ చేసినట్లు ఉంటుంది. తెల్ల వారాలి అని మనం ఎంతో ఎదురుచూస్తూ ఉంటాము. తన కృప గల సముఖాన్ని మనకు అందించిన దేవునికి కృతజ్ఞతా స్తుతి కీర్తనల ను పాడుతూ, మన రాతి దిండును జ్ఞాపకార్థంగా ఆ ప్రదేశంలో ఉంచుతాము.

తన కీర్తనలో, యాకోబు ఉన్న ఘోరమైన, అంధకార-యుక్తమైన పరిస్థితి గురించి ప్రస్తావించడానికి ఆడమ్స్ ఏమాత్రం భయపడలేదు. ఎందుకంటే, యాకోబు అపరిపూర్ణుడు అయినప్పటికీ అతను వాగ్దానపుత్రుడు. తాను చేసిన పనిని బట్టి చంపడానికి వస్తున్న తన సహోదరుని నుంచి పారిపోతున్నవాడు. అగమ్యగోచరంగా ఉన్న ఆ నిశీధి రాత్రిలో అతని వద్ద అతి ఘోరమైన దిండు ఉన్నది. అంతటి ఘోర పరిస్థితుల్లో సైతం దేవునికి దగ్గరగా ఉండవలసిన అగత్యాన్ని అతను గుర్తెరిగాడు. ఈ పరిస్థితి అంతటినీ ఆడమ్స్ సానుకూలంగా వర్ణిస్తుంది "యట్ ఇన్ మై డ్రీమ్స్ ఐ వుడ్ బి నియరర్ మై గాడ్ టు థీ" (నా కలలలో సైతం నీకు దగ్గరగా ఉంటాను దేవా). ఎందుకంటే, ఆ రోజు రాత్రి కలలో దేవుడు తన వద్దకు రావడం, దేవదూతలు నిచ్చెన పైనుండి కిందికి దిగుతూ ఉండడాన్ని యాకోబు చూశాడు. "ఆల్ థట్ థౌ సెండెస్ట్ మీ" (నీవు నాకు పంపేది అంతా), "ఏంజెల్స్ టు బికాన్ మీ" (దేవదూతలు నాకు చేసే సైగ) అనే రెండు మార్గాలను ఆడమ్స్ తన సాహిత్యం లో బంధించింది. కలలో నుండి అతను లేచి అక్కడ అతడు ఒక బలిపీఠాన్ని నిర్మించి, ఆ ప్రదేశానికి "దేవుని మందిరం" అని పేరు పెడుతూ తన కఠిన, దుఃఖకరమైన (తలగడ రాయి) ప్రదేశాన్ని, దేవునికి సన్నిహితంగా గడిపిన జ్ఞాపక స్థలంగా మారుస్తాడు. చివరి చరణంలో, అతను నిద్ర లేవకముందే మరణించవచ్చు, అలా జరిగితే అతను దేవునికి దగ్గర అవుతాడు అని తెలి-యజేస్తుంది. పరలోకానికి ప్రయాణించే జీవిత గమనాన్ని ఈ చిన్న కీర్తన తెలియజేస్తుంది.

1848లో చనిపోతున్నప్పుడు తన "నియరర్ మై గాడ్ టు థీ" అనే కీర్తన అత్యున్నత శిఖరాలకై నిర్దేశించబడి ఉందని శారా ఆడమ్స్‌కు తెలియదు. ఈ కీర్తన అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించింది. విక్టోరియా మహారాణి, ఎడ్వర్డ్ ౖXX, అమెరికా రాష్ట్రపతి విలియం మెక్ కిన్లేలకు ఇది ఎంతో ఇష్టమైన అభిమాన కీర్తన. టైటానిక్‌లో ఉన్న సంగీత వాయిద్యకార్లను ఈ కీర్తనను వాయించమని అడిగిన బాప్టిస్ట్ మినిస్టర్ జాన్ హార్పర్ యొక్క అంతిమ సంస్కార సమయంలో కూడా ఈ కీర్తనను ఆలపించారు. అనేక సంవత్సరాలుగా అనేక మహత్వపూర్ణమైన పరిస్థితుల్లో, ఈ కీర్తనను ఆలపించడం జరిగింది. ఈ రోజులలో కూడా విశ్వవ్యాప్త క్రైస్తవులలో ఈ కీర్తన ఎంతో ప్రాచుర్యంలో ఉంది.

*(ఈ కీర్తన కేవలం అంతిమ సంస్కారాల ఈ సమయంలో మాత్రమే ఆలపించ తగినది మాత్రమే కాదు. కఠిన పరి స్థితుల మధ్య నివసిస్తున్న వారందరూ, తమ జీవితంలో ఎదురైన అనేక సవాళ్ల మధ్య ఆశావహ దృక్పథాన్ని కలిగి ఉండాలని గుర్తుంచుకుంటూ పాడవలసిన పాట. కరోనా అనే కంటికి కనిపించని శత్రువుతో యుద్ధం చేసే ప్రస్తుత పరిస్థితులలో, ఎంతో ఆశావాహ దృక్పథం కలిగించే ఈ కీర్తన వంటిది వేరొకటి ఏదీ లేదు.)*

**– సహో. డేవిడ్ బెన్నీ**

# FINANCE DEPARTMENT

**Online Banking**

## FMPB Bank Account details for sending the offering through online transaction

A/c Name: **FRIENDS MISSIONARY PRAYER BAND**

ICICI - A/c No. 602701216912 - IFS Code ICIC0006027 - Branch: Anna Nagar

**ICICI Bank UPI ID: fmpb01@icici**

SBI - A/c No. 10402752621 - IFS Code SBIN0000987 - Branch: Ambattur

Indian Bank - A/c No. 406157474 - IFS Code IDIB000A599 - Branch: Venkatapuram

**Kindly contact us at: finance@fmpb.org, WhatsApp: 7904648270**

## FOR THE KIND ATTENTION OF SUBSCRIBERS AND SUPPORTERS

The Payment Gateway of State Bank of India through internet is enabled for the contributors of FMPB. You are requested to avail the facility to remit the money.

You are requested to inform the purpose for which the money you deposit through **FMPB SB COLLECT** website.

To enter the gateway, please type '**FMPB SB COLLECT Online subscription**' and provide other details to make your transaction complete. This will help us to know your identity immediately and respond quickly to send receipts and acknowledgements.




In google search type: **FMPB SB Collect**

it will show **State Bank Collect - Online SBI**

**Tick the box**

☑ (Click check box to proceed for payment)

**Proceed**

State of Corporate / Institution: Select **All India**

Type of Corporate / Institution:
Select **Religious Institutions**

**Go**


Religious Institutions Name: **Friends Missionary Prayer Band**

**Submit**

Select Payment Category: **Donations and subscriptions**

# PLENTIFUL HARVEST

## 50 years of FMPB history in nutshell





- A good hand book, highlighting the mile stones events of God's faithfulness in the History of Missions in India through FMPB in the 21st century.
- It's about the origin of FMPB, its founding leaders and members, Church growth in India and so on.
- It's a rare compilation consisting of 160 pages, to be proudly owned by all the mission minded Christians as a treasure.
- Glorify God and be blessed by reading this book about the mighty deeds of God in the History of Missions in India.
- Donation Rs. 30/- only [Only limited copies are available].

## PLEASE VISIT OUR WEBSITE FOR MORE INFORMATION

www.fmpb.co.in



# నక్తియా హన్వత్ సంఘ చరిత్ర
## అహ్వా మిషన్ ఫీల్డు, గుజరాత్



(రెవ. ఎల్. మసిలామణి)

గుజరాత్ రాష్ట్రంలోని దంగ్స్ జిల్లా, దంగ్స్ తాలూకాలోని ఒక మధ్యతరహా గ్రామం నక్తియా హన్వత్. 2011 అక్షరాస్యత గణాంకాల ప్రకారం గుజరాత్ రాష్ట్ర అక్షరాస్యత శాతం 78.03% తో పోలిస్తే, ఈ గ్రామ అక్షరాస్యతా శాతం 55.96% గా ఉంటూ ఉన్నది. భారత రాజ్యాంగం, పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం- ప్రజలందరిచే ఎన్నుకోబడిన సర్పంచ్ (గ్రామ పెద్ద) ఆధ్వర్యంలో గ్రామ పరిపాలన కొనసాగుతుంది. నక్తి- య హన్వత్ గ్రామంలో షెడ్యూలు తెగల వారు 99% 11 శాతం మంది జీవిస్తూ ఉన్నారు . ఈ గ్రామంలో షెడ్యూలు కులాల వారి జనాభా ఏమీ లేదు. వివిధ పనుల్లో నిమగ్నమయ్యే 477 మంది కార్మికులలో 449 మంది వ్యవసాయదారులు (కౌలు రైతులు లేక రైతులుగా ఉంటూ ఉండగా) ముగ్గురు మాత్రం వ్యవసాయ కూలీలు.

### పరిచర్య ప్రారంభం

1981 మే 8న, శ్రీ. ఎల్. మాసిలామణి గారు తన భార్య- యైన వనుమతి గారిని, 2 సంవత్సరాల 8 నెలల తన కుమారుడైన యం. జాన్ కింగ్స్‌లేని తీసుకుని అహ్వా ఫీల్డుకు వెళ్లి అక్కడి పీపల్ దహద్ గ్రామంలో ఒక ఇంటిని అద్దెకు తీసుకుని, ఈ ప్రాంతంలో పరిచర్యను ప్రారంభించారు. అక్కడికి దగ్గరలోనే జున్నూరు గ్రామ ప్రజలు సువార్తను అంగీకరిస్తూ ఉండగా వారు 30.11.1981 న అక్కడికి తరలి వెళ్లారు. అయితే అక్కడ చాలా కొద్దికాలంలోనే వ్యతిరేకతలు ఎదురవడంతో మన మిషనరీ కుటుంబం 30.8.1982 న అహ్వాను చేరుకోవడం జరిగింది. అక్కడి వ్యతిరేకతల సమ- యంలో అహ్వా సి.ఎన్.ఐ చర్చి పాస్టర్ గారైన రెవ. టి.వి. గైక్వాడ్ గారు వారికి ఎంతగానో సహాయం చేశారు. ఆ సమయంలో డోల్యంబర్ గ్రామపెద్ద మరియు మనోభాయ్ గార్లు వారిని తమ డోల్యంబర్ గ్రామానికి ఆహ్వానించడంతో, మన మిషనరీలు 12.03.1983న డోల్యంబర్ గ్రామానికి తరలి వెళ్లి, ఆ తరువాత ఆ గ్రామాన్ని కేంద్రంగా చేసుకుని తమ సువార్త పరిచర్యను కొనసాగించారు. చుట్టుపక్కల గ్రామాలలో పరిచర్యను విస్తరింపచేయడానికి, విశ్వాసులు మన ఎఫ్ఎంపిబి మిషనరీల సహాయాన్ని కోరుకుంటూ ఉండేవారు.

నత్తియా హనుమత్ గ్రామం సహ్యాద్రి పర్వతాలు కింద ఉంటూ, తూర్పు పక్కన ఉన్న ధంగ్స్ జిల్లా సరిహద్దున ఉంటుంది. ఈ గ్రామాన్ని ఆనుకుని ఉన్న ఎత్తుపల్లాలతో కూడిన కొండలను దాటితే, మహారాష్ట్రలోని ధూలే జిల్లా వస్తుంది. రాముభాయ్ ఈ గ్రామంలోని మొట్టమొదటి క్రైస్తవుడు. ఈ గ్రామంలో చిన్న చర్చి నిర్మించడానికి ఆయన ఎంతో కష్టపడ్డారు. ఆయన ఎలా క్రైస్తవుడు

అయ్యారో ఆయన మాటల్లోనే విందాం...

"నేను మద్యపానాన్ని, ధూమపానాన్ని ఎంతో సేవిస్తూ విగ్రహాలకు మొక్కుతూ ఉండేవాడిని. దానితో నా జీవితం దారిద్ర్య రేఖ దిగువకు చేరింది. నా కుటుంబ జీవితంలో శాంతి సమాధానాలు లేకుండాపోయాయి. నా భార్యకు విపరీతమైన ఛాతినొప్పి ఉండేది. నెమ్ము వలన ఆమె రాత్రులు వణికిపోతూ ఉండేది. షమన్, భగత్ (మంత్రగాళ్ళు) చుట్టూ తిరుగుతూ ఆమె అస్వస్థతకు కోళ్లను, మేకలను బలి ఇచ్చే వాడిని అయినా ఆమెకు స్వస్థత చేకూరలేదు. ఆ తర్వాత నేను వైద్యులు, మందులు, నాటు వైద్యం ద్వారా కూడా ఆమెకు స్వస్థత చేకూర్చాలని అనేక ప్రయత్నాలు చేశాను. వాటి ద్వారా ఆమెకు ఏమాత్రం ఉపయోగం లేకుండా పోయింది. బిల్బరి గ్రామంలో పుణ్యభాయ్ అనే క్రైస్తవుడు ఉండేవాడు. నా భార్యకు స్వస్థత కలగాలంటే నేను యేసును విశ్వసించాలని ఆయన తెలియజేశారు. నా భార్య కొరకు ప్రార్థించండి నేను పుణ్యభాయ్‌ను కోరినప్పుడు ఆయన ప్రార్థించగా నా భార్యకు స్వస్థత చేకూరింది. ఆ సమయంలో పరిచర్య చేస్తున్న మాసిలామణి గారి గురించి వినడం జరిగింది. నేను ఆ గ్రామానికి వెళ్లి అక్కడ సంఘంలో చేరాను. అప్పటి నుంచి సంఘానికి వెళుతూ ఉన్నాను. నక్తి హన్వత్ సంఘం స్థాపించబడినప్పటి నుండి ఇప్పటివరకు సంఘ పెద్దగా పరిచర్యను చేస్తూ ఉన్నాను."

స్వస్థత పొందిన తరువాత నుండి రోబోభాయ్ కూడా జర్నీ గ్రామ ఆరాధనలకు వస్తూ ఉన్నాడు. ఎఫ్ఎంపిబి సువార్తికుడు భరత్‌భాయ్ కుమారుని గారి ఇంటి వద్ద శుక్రవారం నాడు రాత్రి కూడుకులను నిర్వహిస్తూ ఉన్నారు. ప్రారంభంలో కేవలం ఐదు కుటుంబాల వారు మాత్రమే ఈ కూడికకు వచ్చే వారు. యేసుక్రీస్తు శక్తి



గురించి తెలుసుకున్న గ్రామస్తులు అనేకులు క్రమంగా అధిక సంఖ్యలో రావడం ప్రారంభించారు. అటువంటి వారిలో నాధూబాయ్, గంగాజిభాయ్ ఒకరు. ఆయన తన భార్య స్వస్థత గురించి ఎంతో కాలంగా వెతుకుతూ ఉన్నారు. గంగాజియ గారి సాక్ష్యం ఆయన మాటల్లో...

"నా పేరు నాధూభాయ్ గంగాజీభాయ్. నా భార్య రక్తస్రావం ఆస్తమాతో బాధపడుతూ ఉండేది. ఎంతోమంది భగత్ (మాంత్రికులు) ల దగ్గరికి వెళ్లి, ఎంతో ఖర్చు చేసినా ఫలితం లేకపోయింది. డాక్టర్లయితే కొన్ని మందులను ఇచ్చారు. వాటిని వాడటం వల్ల నా భార్యకు వాంతులు అయ్యేవి. దానితో ఆమె ఆ మందుల ను వేసుకోవటం ఆపివేసింది. ఆ సమయంలో ఒక ధార్మిక సంఘం వారు సత్సంగ్ (భజన) కార్యక్రమాన్ని నిర్వహించడం చూసాము. అది నిర్వహించేది మా బంధువే కావడంతో, మేము అక్కడికి వెళ్ళాం. అప్పుడు ఆయన, ఈ వ్యాధి చాలా పెద్దది, స్వస్థత కొరకు వేరే విధానాన్ని అవలంభించాలి అని తెలియజేశారు".

ఈ సందర్భంలో నాథూరామ్ గారి భార్య తన స్వస్థత గురించి ఇలా చెప్పారు.

"నా కుమారుడు బల్య చాలా చిన్నవాడు. నేను ఏమాత్రం నడవలేకపోతూ ఉండేదాన్ని. నేను నా పిల్లలతోనే ఉండాలనుకుంటున్నాను అని బాధపడేదాన్ని. మా గ్రామంలో దాముభాయ్ అనే క్రైస్తవుడు ఉండేవాడు. సువార్తికుడైన భరత్‌భాయ్ ఆయన ఇంటికి వస్తూ ఉండేవాడు. స్వస్థత నిమిత్తం నేను క్రైస్తవ కూడికకు వెళ్తాను అని నేను నా భర్తతో చెప్పేదాన్ని. చనిపోయినప్పుడు, క్రైస్తవులు కనీసం ఏడ్వరు అని మా గ్రామస్తులందరూ నన్ను నిరుత్సాహపరిచేవారు. అయితే ఆ కూడికలో నేను తప్పక స్వస్థతపడతాను అనే నమ్మకం నాకు ఉండేది. దానితో, నేను ఆ ఆరాధనకు హాజరయ్యాను. విశ్వాసులు, సంఘ పెద్దలు సువార్తికులు నా కొరకు ప్రార్థించారు. నాకు స్వస్థత చేకూరింది. ప్రతి శుక్రవారంనాడు దాముభాయ్ గారి ఇంట్లో జరిగే కూడికకు హాజరవుతాను. ఆదివారం నాడు ఝరి గ్రామంలో ఆరాధనకు హాజరవుతాను".

ఆ విధంగా 1987 నుండి దాముభాయ్ గారి ఇంట్లో ఎఫ్ఎంపిబి వారు నిర్వహిస్తున్న శుక్రవారం రాత్రి ప్రార్థనకు అనేకులు హాజరవుతూ ఉన్నారు. ఆ విధంగా

ఒక సంవత్సరన్నర పాటు దాముభాయ్ గారింట్లో ప్రార్థన నిర్వహించబడింది. భరత్ భాయ్, సంపత్ భాయ్‌లు ఈ ప్రార్థనను నిర్వహించేవారు. సువార్తికులు రాముభాయ్, నాథూభాయ్‌లు అనేకమందిని క్రీస్తు విశ్వాసంలోనికి తీసుకువచ్చారు. ఆదివారపు ఆరాధనకై అందరూ కలిసి ఝరి సంఘానికి వెళ్లేవారు.

### అవరోధాల మధ్య సంఘ ఎదుగుదల

స్థానిక రాజకీయ నాయకుల సహాయంతో గ్రామస్తులు సృష్టించిన అవరోధాల గురించి నాధుభాయ్ ఈ విధంగా తెలియజేశారు.

"మా గ్రామంలోని కొందరు కలప కార్మిక సహకార సంఘ, స్థానిక రాజకీయ నాయకుడైన ధేదూభాయ్ వద్దకు వెళ్లి , క్రైస్తవ సమావేశాలను ఆపివేయించాలని కోరారు. దాంతో ఆయన మమ్మల్ని పిలిపించడంతో నేను, దముభాయ్, అహ్వా మిషనరీతో కలిసి ఆయన వద్దకు వెళ్లాము. అప్పుడు ఆయన, గ్రామంలో విభజనలు తీసుకురావద్దని, పండుగ కార్యక్రమాలకు విరాళాలు ఇవ్వాలని అన్నారు. మేమైతే అలా ఇవ్వలేమని, ఏదైనా సాంఘిక ప్రయోజనం నిమిత్తం అయితే తప్పక సహకరి స్తామని తెలియజేశాము."

ధేదూబాయ్‌తో జరిగిన సమావేశం గురించి రెవ. మాసిలామణి గారు ఫీల్డ్ చరిత్ర పుస్తకంలో ఇలా వ్రాశారు. "నక్తియ హన్వత్‌లో, మహర్య భాయ్ వలన జరుగుతున్న అవరోధాల గురించి చర్చించడానికి మాసిలామణి అనే నేను, దాముభాయ్ తో కలిసి "అహ్వా అటవీ మండలి" కార్యాలయంలో ధేదూభాయ్‌ను కలవడం జరిగింది. అతను మిషనరీతో చాలా కటువుగా మాట్లాడి సాంప్రదాయ విశ్వాసాలను తప్పనిసరిగా పాటించాలి అని ఒప్పించడానికి ప్రయత్నం చేశాడు".

ఒకటిన్నర సంవత్సరాల తరువాత భత్యభాయ్ గారు చర్చి సమీపంలోనే ఒక గృహాన్ని నిర్మించడం జరిగింది. దాముభాయ్ గారి ఇంటి స్థలం కొంత ఇరుకుగా మారడంతో ప్రార్థనా కూడికను 1988లో భత్య భాయ్ ఇంటి వద్దకు మార్చడం జరిగింది. తన కుమార్తె స్వస్థత కొరకు భత్యభాయ్ గారు తిరుగుతూ ఉండేవారు. సువార్త కూడికలో సువార్తను విన్న తర్వాత తన కుమార్తె చనిపోయినా, తాను క్రైస్తవ విశ్వాసంలో కొనసాగుతానని నిర్ణయించుకున్నారు. ఆయన కూడా తన క్రైస్తవ విశ్వాసాన్ని బట్టి ఊరిలో వ్యతిరేకతను అనుభవించారు. ఆయన అనుభవాలు..



"నేను సారాయిని తయారు చేసేవాడిని మద్యపానాన్ని, ధూమపానాన్ని బహుగా సేవిస్తూ ఉండేవాడిని. దానితో నా జీవితం దుర్భరమైపోయింది. నా కుమార్తె కాళ్లు చేతులు నిటారుగా నిలిచి ఉండేవి. ఆమె కళ్ళు కూడా వింతగా ఉండేవి. ఆమె ఎంతో అస్వస్థతకు గురైంది. మా పితరుల విశ్వాస ఆచారాల ప్రకారం, కోళ్లను మేకలను దేవీదేవతలకు భగత్‌ల (మాంత్రికుల) ద్వారా బలి ఇచ్చి, స్వస్థత పొందాలని ఎంతో ప్రయత్నించాం. మందులకు కూడా ఎంతో ఖర్చు పెట్టినా ఆమె స్వస్థపడలేదు. మా గ్రామంలోని అనేకులు స్వస్థత నిమిత్తం క్రైస్తవ విశ్వాసాన్ని ఆచరిస్తున్నారని తెలుసుకుని మేము కూడా క్రైస్తవుల వ్వాలని నిర్ణయించుకున్నాం. సంఘ పెద్దయైన దామ-ుభాయ్ గారిని కలిసి, యేసుక్రీస్తును అంగీకరించడానికి మేము సిద్ధమని తెలియజేశాం. అప్పుడు ఆయన మా కుమార్తె కొరకు ప్రార్థించగా దేవుడు ఆ ప్రార్థన విని మా కుమార్తెను స్వస్థపరిచారు. ఈ అద్భుతాన్ని చూసిన మేము, క్రీస్తును విశ్వసించి సంఘంలో చేరాం. మా గ్రామంలో నిర్వహిస్తున్న శుక్రవారపు ప్రార్థనకు, ఝరి సంఘ ఆదివార ఆరాధనకు మేము హాజరవుతూ ఉండగా మూడువారాల్లోనే మా కుమార్తెకు సంపూర్ణ స్వస్థత చేకూరింది. పదేళ్ల తర్వాత మా కుమార్తె మళ్లీ అస్వస్థతకు గురైంది. ధూలే, అహ్వా, చించ్వాద, మొదలైన పెద్ద పెద్ద నగరాల్లోని అనేక ఆసుపత్రులకు తీసుకెళ్లినా ఆమెకు స్వస్థత కలగలేదు. మా కుమార్తె చనిపోయినా నేను క్రైస్తవ విశ్వాసాన్ని విడువకూడదని నిర్ణయించుకున్నాను. నా కుమార్తె చనిపోయింది అయి-

ఎనా నేను నా ఇంట్లో నిర్వహిస్తున్న ప్రార్థనా కూడికను కొనసాగిస్తూ, క్రైస్తవ్యంలోనే స్థిరపడ్డాను. చనిపోయిన తరువాత పరలోకంలో నా కుమార్తెను మాత్రం తప్పక కలుస్తాను అనే నమ్మకాన్ని కలిగి ఉన్నాను. ఒక సంవత్సరం తర్వాత అనేకమంది మాకు వ్యతిరేకంగా గ్రామ పెద్ద ఇంటి వద్ద సమావేశం అయ్యారు. వారందరూ మమ్మల్ని ఎంతగానో బెదిరించారు. క్రైస్తవుల జీవితాలలో ఏమైనా తప్పులు ఉంటే తెలియజేయమని నేను వారిని అడిగాను. నేను అనేకమంది గ్రామస్థులు ఇళ్ళలో పని చేస్తానని, వారి తప్పులు అని నాకు తెలుసు అని, క్రైస్తవుల జీవితాలలోని తప్పులను చూపించమని ప్రశ్నించాను. ఈ గ్రామంలో క్రైస్తవ్యం అవసరంలేదని వారు పదే పదే అంటూ నన్ను కొట్టడానికి ప్రయత్నించారు. ఎంతకూ నేను ఒప్పుకోకపోవడంతో, నన్ను కొట్టడానికి అనేక పన్నాగాలు పన్నారు. నా నడవడిక పద్ధతుల్లో ఏమైనా తప్పులు ఉంటే నన్ను కొట్టమని అన్నాను. రౌడీతనం అనే అభియోగాన్ని నాపై మోపారు. నన్ను కొట్టిన నేను క్రైస్తవ్యాన్ని విడవను అని గట్టిగా తెలియజేసి నాలోని తప్పులను నిరూపించమని సవాలు చేశాను. మూడు సంవత్సరాల తరువాత వారు నన్ను వ్యతిరేకించడం మానివేశారు. ఆ తరువాత తమ పండుగలు, ఉత్సవాలకు విరాళాలు అడగడం ప్రారంభించారు. మా పండుగలకు, ఉత్సవాలకు విరాళాలు ఇస్తే, మేము కూడా ఇస్తామని తెలియజేయడంతో వారు విరాళాలు అడగటం కూడా ఆపివేశారు".

రెండు సంవత్సరాల పాటు రాత్రి ప్రార్థనలు భత్యాభాయ్ గారి ఇంటి వద్దనే కొనసాగాయి. ఆ తర్వాత నాథుభాయ్ గారి స్థలంలో ఒక పూరిపాక మందిరాన్ని నిర్మించడం జరిగింది.

## చర్చి నిర్మాణం

నక్తియా హన్వత్ గ్రామంలో చర్చి నిర్మాణం నిమిత్తం ఫిబ్రవరి 1992న 20 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. దానితో నాథూభాయ్ గంగాజియ భాయ్ స్థలంలో 1992లో చర్చిని నిర్మించడం జరిగింది. ఈ చర్చిని స్థానిక విశ్వాసులు తమ స్వహస్తాలతో నిర్మించి, ఒక పూట భోజనం ఖర్చును సైతం విరాళంగా అందించారు. 1992 అక్టోబర్ 21న కోయంబత్తూర్‌కు చెందిన రెవ. తంగస్వామి గారు ఈ చర్చిను ప్రతిష్టించారు. ఈ చర్చికి తిండివనం వాస్తవ్యులైన శ్రీ జ్ఞాన ప్రగాశం గారు దాతగా ఉన్నారు. ఈ చర్చిని అర్ధరాత్రి పూట ప్రతిష్ఠించడం జరిగింది. దాని గురించి ఫీల్డ్ చరిత్రలో ఇలా వ్రాయబడింది.

"1992 అక్టోబర్ 21న కోయంబత్తూర్‌కు చెందిన దాతలైన రెవ. తంగస్వామి గారు, శ్రీ. దేవదురై గారు, శ్రీ. డొమినిక్ గార్లు, ఎల్. మసిలామణి గారితో కలిసి ఎటువంటి ముందస్తు సందేశం లేకుండా నక్తియా హన్వత్ ప్రాంతానికి జీపులో రావడం జరిగింది. విశ్వాసులు అందరినీ రాత్రి 10 గంటలకు సమావేశ-పరిచాము. అంసర్పద గ్రామములో రాత్రి కూడికలో పరిచర్య చేస్తున్న సువార్తికుడైన గోపీచంద్‌భాయ్‌ను కూడా తీసుకు రావడం జరిగింది. రాత్రి 11 గంటలకు రెవ. తంగస్వామి గారు చర్చిని ప్రతిష్ఠించి, అర్ధరాత్రి 2:30 కు అహ్వాకు తిరిగి చేరుకున్నారు".

## 1998 గొడవలో చర్చి కూల్చివేత

1998లో మతోన్మాద బృందాన్ని నిర్వహించిన సాధువు ఆధ్వర్యంలో, ప్రణాళికాబద్ధంగా క్రిస్మస్ సమయానికి సంఘానికి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. స్థానిక క్రైస్తవులకు వ్యతిరేకంగా ప్రేరేపించబడిన అల్లరిమూకలు, ఆ సమ-యంలో దంగ్స్ జిల్లాలోని 33 చర్చిలను కూల్చివేశాయి. ఆ సమయంలోనే 1998 డిసెంబర్ 29 నాడు మన చర్చి కూడా కూల్చి వేయబడింది.

ఆ సంఘటన నాధూభాయ్ గారి మాటల్లో.....

"1998 క్రిస్మస్ సమయంలో క్రైస్తవ వ్యతిరేక మూకలు మా ఊరి చర్చిని కూల్చివేశారు. క్రైస్తవ్యాన్ని పాటిస్తున్న మా అందరినీ క్రైస్తవ్యం వదిలేయమని బెదిరించారు. ఈ విషయమై పోలీసులకు, కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాము. ఈ విషయంలో అబ్రహాం అనే మిషనరీ మాకు ఎంతో సహకరించారు. మా జిల్లా కలెక్టర్ గారు మా గ్రామాన్ని సందర్శించి, క్రైస్తవులకు ఎవరూ ఎటువంటి ఆటంకాలు కల్పించవద్దనీ, ఎవరి విశ్వాసాలను వారు పాటించవచ్చని గ్రామస్థులు అందరికీ తెలియజేశారు. ఆ సమయం నుండి మాకు మా గ్రామంలో ఎటువంటి వ్యతిరేకత ఎదురవ్వలేదు ".

చర్చి కూల్చివేత అనంతరం, సంఘమంతా నాధూబా-య్ గారి కుమారుడైన రతన్‌భాయ్ గారి వం-డాలో సమకూడేవారు. కొత్త చర్చిని కూలిపోయిన

చర్చి స్థానంలోనే నిర్మించడం జరిగింది. కొత్త చర్చి నిర్మాణానికి ఎఫ్ఎంపిబి వారు 2000 రూపాయలు ఇవ్వగా, ప్రభుత్వం వారు కూల్చివేత సబ్సిడీ కింద 16 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఆ పక్కా చర్చి నిర్మాణం 2001న పూర్తి అవ్వగా, దానిని 2003లో ప్రతిష్ఠించడం జరిగింది. ఈ చర్చిని బొంబాయికి చెందిన నాయకులు ప్రతిష్ఠించారు. పంచాయతీ ప్రెసిడెంట్ గారు ఆ ప్రాంతంలో చర్చిని నిర్మించవద్దని అన్నారు. అయితే, విశ్వాసులు అందరూ పాత చర్చి ప్రదేశంలోనే కొత్త చర్చిని నిర్మించాలని పట్టుబట్టారు. ఈ చర్చి వైశాల్యం 38x27 అడుగులు.

## సంఘం, పరిచర్య వివరాలు

ఈ సంఘంలో ప్రస్తుతం ఉన్న సభ్యుల సంఖ్య 190. అల్లర్ల సమయంలో 50 శాతం మంది విశ్వాసులు వెనుదిరిగిపోయారు. ఇప్పుడు 32 కుటుంబాలకు చెందిన 110 మంది, క్రైస్తవ విశ్వాసంలో ఉన్నారు. ఖేల్ గ్రామానికి చెందిన మూడు కుటుంబాల వారు సంఘానికి వస్తున్నారు. ఆదివారపు ఆరాధన 80 - 85 మంది హాజరవుతారు.

నక్తియ హన్వత్ సంఘం ఇప్పుడు పాస్టరేట్ కేంద్రంగా ఉంటూ ఉన్నది. వుహుతియ, దుమ్రియ, హరిపద సంఘాలు ఈ పాస్టరేట్ కిందకు వస్తాయి. ప్రతివారం ఖేల్ గ్రామంలో రాత్రి ప్రార్థన నిర్వహించబడుతుంది. ఈ కూడికకు నక్తియ హన్వత్ విశ్వాసులు కూడా హాజరవుతారు. ఈ కార్యక్రమం ద్వారా రెండు నుంచి మూడు కుటుంబాలు సంఘానికి వస్తూ ఉంటాయి 2016లో మూడు కుటుంబాలు సంఘంలో చేరాయి. ఈ ప్రార్థన ప్రతి శుక్రవారం రాత్రి 8 గంటల నుండి 9:30 గంటల వరకు జరుగుతుంది. సంఘ పెద్దలు ద్వారా నిర్వహించబడే ఈ కార్యక్రమానికి 20 నుండి 25 మంది హాజరవుతూ ఉండగా అప్పుడప్పుడు పాస్టర్ గారు వస్తారు.

ఈ ఫీల్డులో పరిచర్య చేసిన మిషనరీలు: రెవ. యల్ మాసిలామణి గారు, రెవ. బెతూయేలు బర్డన్ గారు, రెవ అబ్రహాము గార్ల కుటుంబాలవారు. ఈ ప్రదేశంలో పని పరిచర్య చేసిన సిఎన్ఐ పాస్టర్లు: రెవ. బాల్య భాయ్, రెవ.చిమన్ భాయ్, రెవ. ధన్‌సుఖ్ భాయ్‌లు. ఈ సంఘంలో - కృతజ్ఞతా కానుకలు, కాటేజీ ప్రార్థనా కానుకలు (సంవత్సరానికి ఒకసారి ప్రతి ఒక్కరి ఇంట్లో), ఆదివారపు కానుకలు, దశమభాగ కానుకలు, మొదటి పంటల కానుకలు, మొదటి ఫలాల కానుకలు మొదలైనవి అర్పించబడతాయి. ఇవి ప్రతి నెలా రూ. 1500 - 2000 వరకూ ఉంటాయి. ప్రతి సంవత్సరం 8 నెలలపాటు, చెరుకు తోటలలో పని చేయడానికి క్రైస్తవులందరూ వలసవెళుతూ ఉంటూ ఉండటంతో, ఈ కానుకలు బహు తక్కువగా ఉంటాయి.

## ప్రార్థన అంశాలు

- డబ్బులతో పేకాట ఆడుతున్న యువత
- వెనుతిరిగిన విశ్వాసుల పునరుజ్జీవం
- నిరుద్యోగ కారణాలతో దూర ప్రాంతాలకు వలస వెళ్లిపోతున్న విశ్వాసులు.
- సంవత్సరంలోని ఎనిమిది నెలలపాటు 75% విశ్వాసులు జీవనోపాధి నిమిత్తం వలస వెళ్లిపోతుండగా, కేవలం 25% విశ్వాసులు మాత్రమే గ్రామంలో ఉంటారు.

## మొట్టమొదటి విశ్వాసి వివాహం, విస్మయంతో క్రీస్తును అనుసరించిన అనేకులు

మధ్యప్రదేశ్‌లోని ఉదయనగర్ మిషన్ ఫీల్డ్‌కు చెందిన "సురేష్" అనే విశ్వాసి పరిశుద్ధ వివాహం "పూజ" తో జరిగింది. ఆ ప్రాంతంలో జరిగిన మొట్టమొదటి క్రైస్తవ వివాహం ఇదే కావడంతో, అనేకమంది అవిశ్వాసులు ఆ వివాహాన్ని చూడడానికి హాజరయ్యారు. వచ్చినవారు ఆ వివాహంలో- పరిశుద్ధాత్మ నింపుదల, అక్కడి సంతోషం, క్రీస్తు మహిమను బట్టి ఎంతో విస్మయం చెందారు. ఆ కార్యక్రమాన్ని బట్టి సువార్తకు ఆకర్షితులై, క్రీస్తును వెంబడించాలనే ఆకాంక్షను వెలిబుచ్చారు. దేవునికి స్తోత్రం.

**1 FEBRUARY**
**మంగళవారం**

**పుట్టిన రోజు**

బెంజమిన్ జ్యోతి, అరోన్‌సింగ్ మర్జ్రాలీ, శంకర్, శ్రీమతి కాంతిదేవి శివశంకర్

## జమ్మూ

### ఆర్.యస్. పుర

### డేవిడ్ అయ్యనార్ &మన్ ప్రీత్ కౌర్

క్రీస్తును అంగీకరించిన ఇద్దరు. మూడు గ్రామాలకు క్రొత్తగా సువార్త. చక్ తలాబ్ గ్రామానికి చెందిన రెండు కుటుంబాలు సువార్తను స్పందిస్తున్నాయి. అవుట్ రీచ్ కార్యక్రమాలకు స్వచ్ఛందంగా వచ్చి, పాల్గొంటున్న విశ్వాసులు. లివర్ ఇన్ఫెక్షన్ నుండి ఆగ్రా చక్ గ్రామ వస్సన్‌లాల్‌కు స్వస్థత. ప్రార్థన ద్వారా కొత్లి గ్రామ మైరా దేవికి దురాత్మ బారినుండి దైవిక విడుదల.

భగత్, బత్వాల్ తెగలలోని వారందరకీ సువార్తను అందించగలగుటకు. కొత్తగా సువార్తను ప్రకటించిన ప్రదేశాలలో మనకు పరిచయమైన వారందరూ పరిచర్యలో మనకు సహకరించుటకు. క్రొత్త వ్యక్తుల ను తమ గ్రామంలోనికి రాకుండా నిలువరి స్తూ, సువార్తకు అడ్డుపడుతున్న కులియన్ తెగ వారి మారుమనసు కొరకు. క్రైస్తవ విశ్వాసాన్ని విడనాడమని మన విశ్వాసులను బలవంతం చేస్తున్న గ్రామ పెద్దల రక్షణార్థం. వెనుదిరిగిన విశ్వాసుల పునరుజ్జీవం కొరకు. హృద్రోగంతో బాధపడుతున్న బద్యాల్ గ్రామ పవన్ కుబీ అంధత్వంతో ఉన్న ఆగ్రా చక్ గ్రామ అశ్వినీ కుమార్‌ల స్వస్థతల కొరకు. ఆగ్రా చాక్ గ్రామంలో మద్యపాన బానిసత్వంలో ఉన్న లక్ష్మణ్ ,సురేష్ సబ్బీలాల్ ల విడుదల కొరకు.

## హిమాచల్ ప్రదేశ్

### కర్సోగ్

### సుమిత్ కె ఆర్ & తరియాణి తుంగ్బి బేణి

ఈ ఫీల్డ్‌లో 4 నూతన పరిచయాలు ఏర్పడ్డాయి. రిక్కి ప్రాంతంలో నిర్వహించిన సీకర్స్ క్యాంపు, విశ్వాసుల కూడికకు దైవాశీర్వాదం. ప్రతికూలతల మధ్య కర్సోగ్ పరిచర్యను కొనసాగింటకు దైవ కృప. రిక్కి ఇతర గ్రామీణ ప్రాంతాలలో చిరు ప్రార్థనా సమూహాల ను క్రొత్తగా ఏర్పరచాం. ప్రతివారం ప్రార్థన - బైబిల్ స్టడీలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా క్రమంగా నిర్వహించగలుగుతున్నాం.

మన పరిచర్యకు ఎంతో సహాయకరంగా ఉంటున్న చంద్రకాంత కొరకు. అవుట్‌రీచ్ బృంద ఆత్మీయ ఎదుగుదల కొరకు. మద్యాన్ని సేవించి అనేక సమస్యలను సృష్టిస్తున్న మన విశ్వాసి అంజలి మామగారి రక్షణార్థం. తమ విశ్వాసాన్ని బహిరంగపరచబోతున్న ముగ్గురు వ్యక్తుల ఆత్మీయ ఎదుగుదల కొరకు.

**2 FEBRUARY**
**బుధవారం**

ఉపవాస ప్రార్థన దినం

**పుట్టిన రోజు**

ఆర్థర్ జెబరాజ్, ప్రభాహరన్, శ్రీమతి వసంతరాణి జార్జి, శ్రీమతి రోషిలా మోచహరి, శ్రీమతి జాయ్సి షోబన పాస్ అగస్టీన్, మార్కస్ మాల్టో, శ్రీమతి మనిని బెబర్త అస్తబెన్, జోసఫ్ కిరుబాగరన్

# రేకాంగ్ పియో

## పప్పు పరా సేత్ & కల్పనా మల్లిక్

క్రీస్తు రక్షణా జ్ఞానంలోకి వచ్చిన 7 గురు. నాలుగు గ్రామాలకు క్రొత్తగా సువార్త. నిర్వహించిన- విశ్వాసుల, యవ్వనస్థుల, పిల్లల ఆత్మల రక్షణా కూడికలకు దైవాశీర్వాదం. సువార్తను అంగీకరించిన- లీలా కుమారి, యోగిత, సుమిత్ర కమల్ దాస్, భాగ్ సుందర్‌లు. కుటుంబ సమస్యలతో విషాన్ని తాగిన బిందేష్ కుమారీని దేవుడు అద్భుతంగా కాపాడారు.

సువార్త చేరని ప్రదేశాలవారికి, సువార్తను భారంగా ప్రకటించేందుకై విశ్వాసులు ముందుకు వచ్చుటకు. అత్యంత ఆసక్తితో దైవ వాక్యాన్ని విన్న- భాగ్ సుందర్, అమన్ దీప్, అమన్ జీత్, కుల్వంత్‌ల రక్షణార్థం. రాజ్ పుత్, పండిత్, ఠాకూర్, బ్రాహ్మణ్, సోనార్, లోహార్, చమర్, టిబెట్ వాసులు, తమంగ్, షేర్పా (నేపాలీల) మధ్య జరుగుతున్న సువార్త పరిచర్యలో, దేవుడు పురోగతిని అనుగ్రహించుటకు. మన పరిచర్యలో భాగస్వామ్యం అందించడానికి ముందుకు వస్తున్న దేవ్ సింగ్, కరణ్‌ల ఆత్మీయ ఎదుగుదల కొరకు. దుష్ట క్రియలలో పాల్గొంటున్న- ఈశ్వర్, సుందర్‌ల రక్షణార్థం.

## ఎడతెగని ప్రార్థనతో ఆశీర్వాదాలు

మధ్యప్రదేశ్‌లోని నేపా నగర్ మిషన్ ఫీల్డ్‌కి చెందిన శివనాథ్ కుటుంబానికి, 2020 కోత కాలంలో అతి తక్కువ పంట పండింది. 2021 వ సంవత్సరంలో కూడా ఆ కుటుంబం అనేక కష్టాలు గుండా వెళ్ళవలసి వచ్చింది. భార్య, మంత్రికి గర్భాశయంలో ఉన్న కణితికి శస్త్రచికిత్స చేయవలసి వచ్చింది. వారి వద్ద డబ్బులు లేకపోవడంతో తమ బైక్‌ను తాకట్టు పెట్టారు. అప్పటికే వారు తమ స్థలాన్ని తాకట్టు పెట్టి అప్పుల్లో ఉన్నారు. అయితే, వారు దేవుని పై విశ్వాసంతో, నిరంతరం ఎడతెగక ప్రార్థిస్తూ ఉండేవారు. ఈ సంవత్సరం పంట కాలానికి వారి గోధుమ పంట విస్తారంగా పండింది. దానితో వారు తమ బైక్‌ను, స్థలాన్ని విడిపించు కున్నారు. పైగా కొంత డబ్బు కూడా మిగిలింది. దేవునికి స్తోత్రం. ఇంతకుముందు వారు రోజువారీ కూలీ నిమిత్తం పట్టణం చుట్టూ తిరుగుతూ ఉండేవారు. ఇప్పుడు వారు, తమ పొలంలోనే గోధుమ పంటను పండించుకుంటూ ఉన్నారు. హల్లెలూయ!

3 FEBRUARY
గురువారం

పుట్టిన రోజు
శ్రీమతి మురుగమ్మాల్ ఎస్తేర్ ఆల్బర్ట్ ప్రభాకరన్

# పంజాబ్

## బుధ్ లాడ

### సంజీబ్ ఆనంద్ & ప్రస్తుత

నాలుగు గ్రామాలకు క్రొత్తగా సువార్త. సానియానా ప్రాంతంలో చర్చి నిర్మాణార్ధం, దేవుడు ఒక స్థలాన్ని అనుగ్రహించారు. పనిచేసే ప్రాంతంలో అనేక తీవ్ర సమస్యలు ఎదుర్కొన్న మన వలస విశ్వాసులైన మూనక్ ప్రాంత రోహీ రామ్ క్షేమంగా ఇంటికి తిరిగి వచ్చాడు. పంజాబ్ పోలీస్ ప్రవేశ పరీక్షలను విజయవంతంగా ముగించిన- మన్ప్రీత్ ల వ్ప్రీత్, జాస్మిన్ అనే ముగ్గురు విశ్వాసులు. వకీల్ కుటుంబాన్ని దేవుడు ఒక బిడ్డతో ఆశీర్వదించడంతో, వారు తమ విశ్వాసాన్ని బహిరంగపరచబోతున్నారు. తోహన గ్రామ బీతుసింగ్, అతని భార్యకు టైఫాయిడ్ నుండి దైవ స్వస్థత.

నిర్వహించబోతున్న ప్రత్యేక సత్సంగ్ కార్యక్రమం ద్వారా అనేకులు క్రీస్తును అంగీకరించుటకు. దోధడ, పధడ, రల్లి, బచోన, కనక్వాల్, సిర్సివాల్ గ్రామాల పరిచర్య అభివృద్ధి కొరకు. భవాని నగర్ చర్చి కోర్టు వివాదం శాంతి-యుతంగా పరిష్కరించబడుటకు. కిపా, సేవక్ కుటుంబాలలో శాంతి నెలకొనుటకు. రాకేష్, మోనా, గీత, జెసిలకు దేవుడు తగిన జీవిత భాగస్వాములను ఇచ్చుటకు.

# హర్యానా

## బర్వాల

### బాబు భాయ్ & సరస్వతి

4 గ్రామాలకు క్రొత్తగా సువార్త. సానియానా ప్రాంతంలో, చర్చి నిర్మాణార్ధం దేవుడు ఒక స్థలాన్ని అనుగ్రహించారు. దురాత్మబారి నుండి గైబిపూర్ గ్రామ పోలిబెన్కు దైవిక విడుదల. ప్రార్ధన ద్వారా తీవ్ర తలనొప్పి నుండి గైబిపూర్ గ్రామ రాజుభాయ్కు దైవిక స్వస్థత.

అగలిబెన్ కుటుంబంలో శాంతి నెలకొనుటకు. దురాత్మబారి నుండి లలితాబెన్ విడుదల కొరకు. జారిపోయిన విశ్వాసులైన -సుభాష్ బబ్లీభాయ్ల పునరుద్ధరణ కొరకు. షాడి, సాని-యానా, చమర్ ఖేడా, బుగన, బదడ్ గ్రామాలు సువార్తకై తెరవబడుటకు.

4
FEBRUARY
శుక్రవారం

పుట్టిన రోజు
జెబకుమార్ పెరియసామి

# కలన్‌వాలి

## విజయ్ కుమార్ & జెబాల

డ్రామాలు, వీడియోస్‌ల ద్వారా సువార్తను పంచుకునేలా దైవసహాయం. తద్వారా, 500 మందికి పైగా క్రీస్తు ప్రేమను తెలుసుకున్నారు. జగ్జీత్‌సింగ్ కాలనీలో జారిపోయిన కుల్వీందర్, బిమ్లా కుటుంబాల పునరుజ్జీవం.

కొత్తగా సువార్తను విన్నవారి రక్షణార్థం. కలన్‌వాలి గ్రామంలో ఛాతీలో కణితితో బాధపడుతున్న రీనా, కిడ్నీలో కణితతో బాధపడుతున్న మోతీరామ్‌ల స్వస్థత కొరకు. దురాత్మబారి నుండి డబ్‌వాలికి చెందిన ముస్కాన్ విడుదల కొరకు. గుర్‌దిట్టా సింగ్ కుటుంబంలో శాంతి నెలకొనుటకు.

# హర్యానా రీజియన్

## బిభాబా పాణి & భితిక

దేవుడు మన రణియ సువార్తికుడు నవ్‌జోత్‌ను ఒక బిడ్డతో ఆశీర్వదించారు. ఫతేహాబాద్ ఫీల్డ్‌లోని అశోక్ నగర్ చర్చి పైకప్పు మరమ్మతులు విజయవంతంగా పూర్తయ్యాయి.

మిశాసి తెగలోని విశ్వాసులు అందరూ క్రీస్తులో స్థిరంగా నిలబడుటకు. ఓడ్ రాజ్ పుత్, రాయ్ సిఖ్, బాల్మీకి, నాయి తెగలలో ఉజ్జీవం కలుగుటకు. సామాజిక అభివృద్ధి నిమిత్తం విద్య తదితర విషయాలలో మార్పులు జరుగుటకు. మూఢనమ్మకాలు తాంత్రిక వాదం నుంచి ప్రజలందరూ బయటపడుటకు. సంత్ నగర్, కైతాల్ గ్రామాల అవుట్ రీచ్ పరిచర్య ఆశీర్వాదకరం అవుటకు. అనేక అవరోధాలను ఎదుర్కొంటున్న కిచ్చా ఫీల్డ్‌లోని విశ్వాసులు. అనేక వ్యతిరేకతల మధ్య నిర్మించబడుతున్న డోరేదాం ప్రాంత చర్చి నిర్మాణం సజావుగా కొనసాగుటకు. ఓడ్, రాజౌండ్ ప్రాంతాల చర్చి నిర్మాణం; గైబిపూర్, మతన చర్చిల ప్రహరీ గోడ నిర్మాణం పూర్తి అగుటకు. సాహూ సనియన్, అబూబ్ షహర్, కుసుమ్‌భి గ్రామాలలో చర్చిల నిర్మాణార్థం స్థలాల అవసరం ఉన్నది.

# తోషమ్

## జాన్ డేవిడ్ సన్

క్రీస్తు మందలోనికి చేరిన 6గురు. దయ. భోజ్ రాజ్, బీరేన్‌లు సువార్తకు స్పందిస్తున్నారు. సంఘ పెద్దలుగా ఉంటున్న- బలవాన్ ప్రాంత సుభాష్‌బీబిరన్ ప్రాంత పవన్‌బి భోజ్ రాజ్ ప్రాంత కాలాలు సంఘ పరిచర్యలో చురుకుగా పాల్గొంటున్నారు. సుంగర్ పూర్, పంజోక్రా గ్రామాల పరిచర్యకై నూతన పరిచయాలు ఏర్పడ్డాయి.

బలవాన్ డ్రామా రాజ్‌పాల్‌కు మద్యపాన బానిసత్వం నుండి విడుదల కలుగుటకు. జింద్ సంఘ ఉజ్జీవం కొరకు. పైల్స్ నుండి గోవింద్ సింగ్, నిమోనియా నుండి రూప్ సింగ్ స్వస్థతల కొరకు. దురాత్మబారి నుండి బలవాన్ గ్రామ ఫూలో దేవి విడుదల కొరకు

5
FEBRUARY
శనివారం

**పుట్టిన రోజు**

శ్రీమతి అర్పుత్తం సెల్వి విజయ్, దేవనాయగం శామ్యుల్, శ్రీమతి అనుగమి ఎక్కా జహర్ సాయ్, వెంకట ప్రవీణ్ కుమార్

# ఉత్తరాఖండ్

## కిచ్చా

### తంగ్వాన్ సాంగ్ & చింకన్ మఘ్

రెండు గ్రామాలకు క్రొత్తగా సువార్త నిర్వహించిన యవ్వనస్థుల, పిల్లల కూడికలకు దైవాశీర్వాదం. మన పరిచర్యకై ఇద్దరు కొత్తగా పరిచయమయ్యారు. దురాత్మబారి నుండి పరమజిత్‌కు దైవిక విడుదల. దేవుడు, అత్తార్ సింగ్‌కు మంచి ఉద్యోగం ఇచ్చారు.

లివరు ఇన్ఫెక్షన్ నుండి గుర్మేజ్ స్వస్థత కొరకు. సూరన్‌కు తగిన ఉద్యోగం లభించుటకు. సరఫ్‌జీత్‌ను దేవుడు బిడ్డలతో ఆశీర్వదించుటకు. నిర్వహించనున్న ముఖ్య నాయకుల కూడికకు దైవ ఆశీర్వాద అవసరత. వ్యతిరేకతను ఎదుర్కొంటున్న విశ్వాసులు అందరూ క్రీస్తులో బలంగా నిలబడుటకు.

## దినేష్ పూర్

### రామసామి జెరోమ్ & ఆంతోని రాజమ్

రెండు గ్రామాలకు క్రొత్తగా సువార్త. రాజా కాలనీలో కూడిక నిర్వహించుటకు దైవకృప. తేజ ఫౌజ గ్రామ, నిషా యొక్క భర్త ఇంటికి తిరిగి రావడంతో ఆ కుటుంబంలో శాంతి నెల కొన్నది. కంటి సమస్య నుండి దిబ్రి బ్లాక్‌కి చెందిన మోరి రామ్‌కు, నైబస్తీ గ్రామ బల్జీత్ కిడ్నీ సమస్యకు, రక్తహీనతతో బాధపడుతున్న సోమలకు దైవిక స్వస్థత. ముఖేత్‌పూర్ డేరా గ్రామ గురుప్రీత్‌ను దేవుడు ఒక బిడ్డతో ఆశీర్వదించారు.

కఠిన పరిస్థితుల గుండా వెళ్తున్న తేజ ఫౌజా గ్రామ కిరణ్ కుటుంబంలో శాంతి నెలకొనుటకు. తేజ ఫౌజా గ్రామ సునీత క్షేమ ఏకాంతవాసం కొరకు. డాయినంబర్, కుంతిదేవి, పవన్, అమన్ అనే మన సీకర్లకు తగిన ఉద్యోగాలు లభించుటకు. మద్యపాన బానిసత్వం నుండి సైదలీగంజ్ గ్రామ మక్‌దయాళ్ విడుదల కొరకు. ఉజ్జైన్ రక్షణార్థం. దవ్లాడ్ గంజ్ గ్రామ వెనుతిరిగిన విశ్వాసి సోను పునరుజ్జీవం కొరకు.

## నానక్ మత్త

### శివకుమార్ & సుశీల మారక్

9 గ్రామాలకు క్రొత్తగా సువార్త. దేయారి గ్రామానికి చెందిన మూడు కుటుంబాల వారు కొత్తగా ఆరాధనకు వస్తున్నారు. దెయారి గ్రామ అవినాష్‌కు, కళ్యాణ్‌పూర్ గ్రామ పదమ్‌లకు దురాత్మలబారి నుండి దైవిక విడుదల

మద్యపాన బానిసత్వం నుండి స్లామ్ నగర్‌కు చెందిన వీర్ సింగ్ విడుదల కొరకు. తీవ్ర షుగర్ వ్యాధితో బాధపడుతున్న సత్వీందర్ సింగ్, తీవ్ర నెమ్ముతో బాధపడుతున్న రతన్ ఫారం గ్రామ విమలకారే స్వస్థతల కొరకు. దేయారి గ్రామ, సుఖేందర్ కారే క్షేమ ఏకాంతవాసం కొరకు.

**6**
**FEBRUARY**
**ఆదివారం**

## పుట్టిన రోజు

శ్రీమతి పెట్రీషియా తమిళ్ సెల్వికుమార్,

హమోం నబసింగ్

## మల్ధన్ చౌర్

### శిశు పాల్ & అనిత

మూడు గ్రామాలకు క్రొత్తగా సువార్త. ఆదివారపు ఆరాధన సజావుగా కొనసాగుతూ ఉంది. తరి గ్రామ చర్చి స్థలాన్ని అధికారికంగా రిజిస్టర్ చేయగలిగాం. పోహేస్పుర్ దామ్ చర్చి నిర్మాణం పూర్తి అయ్యి, ప్రతిష్టకు సిద్ధంగా ఉంది.

పరిచర్య విస్తరణలో భాగంగా ఒక సువార్తికుని నియామకం అవసరత. చెవిటి తనంతో ఉన్న "బన్ష్" స్వస్థత కొరకు. యవ్వన విశ్వాసుల ఆత్మీయ ఎదుగుదల కొరకు.

## రాజస్థాన్

## శ్రీ గంగానగర్

### వి. కుమార్ & పాట్రీషియ

ఒక గ్రామానికి క్రొత్తగా సువార్త. 3 ఎన్‌యమ్ గ్రామ ఔట్రీచ్ పరిచర్య ఆశీర్వాద కరం, అనేక నూతన పరిచయాలు అయ్యాయి. మచిలీవాలా గ్రామ నూతన విశ్వాసియైన జస్వంత్ తన సాక్ష్యాన్ని ఇరుగుపొరుగు వారితో పంచుకుంటూ, అనేకులను క్రీస్తు చెంతకు చేరుస్తున్నారు.

ఎస్‌ఎస్‌బి కాలనీలో పరిచయమైన సాజన్, రేణుక గ్రామ అంకోరామ్, ఎట్రామ్, రూపారామ్‌లు క్రమంగా బైబిల్‌ను చదువుతూ ఉండగా వారి రక్షణార్థం. 20 జెడ్ గ్రామ విశ్వాసియైన మన్దీప్, మతిలీ రాథోమ్ గ్రామ శైలజాలకు తగిన ఉద్యోగాలు లభించుటకు.

## పవోట

### సత్యప్రకాష్ & అంజనా మసీహ్

ఒక గ్రామానికి కొత్తగా సువార్త. విశ్వాసుల ను బలపరచడానికి నిర్వహిస్తున్న- బైబిల్ స్టడీలు, కాటేజీ కూడికలు వారికి ఎంతో ఉప-యోగకరంగా ఉన్నాయి. ప్రార్ధన ద్వారా తీవ్ర జ్వరం నుండి కోట్ పుతలీ గ్రామ రాజేంద్రకు స్వస్థత.

ఈ ప్రాంతాలలో సువార్తను అడ్డుకోవడంలో చురుకుగా పాల్గొంటున్న వారందరి రక్షణార్థం. దురాత్మలబారి నుండి బుచిడా కాలనీకి చెందిన రాజ్‌వాలాకు, మన్‌పుర గ్రామ కరణ్‌లకు దైవిక విడుదల. క్యాన్సర్ నుండి సత్నాలి గ్రామ సుమిత్రకు స్వస్థత.

## క్రీస్తు రక్తం ద్వారా రక్త క్యాన్సర్ నుండి స్వస్థత

హర్యానా రాష్ట్రంలోని బజ్‌పూర్ మిషన్ ఫీల్డ్‌కు చెందిన లాల్‌కువన్ గ్రామంలోని మీనా అనే 6 ఏళ్ళ బాలికకు రక్త క్యాన్సర్ సోకింది. వైద్యచికిత్స ఆమెకు ఎటువంటి స్వాంతనం కలుగజేయు లేకపోయింది. ఆ వ్యాధి రోజురోజుకీ తీవ్రంగా అభివృద్ధి చెందుతూ ఉంది. మన పరిచర్య గురించి తెలుసుకున్న వారు, మన స్థానిక సువార్తకుని కలిసి మీనా కొరకు ప్రార్థించమని కోరారు. వారి ప్రార్ధనను విన్న దేవుడు రక్త క్యాన్సర్ నుండి ఆమెను పూర్తిగా స్వస్థపరిచారు. దానితో ఆ కుటుంబమంతా యేసుక్రీస్తును తమ సొంత రక్షకునిగా అంగీకరించింది. ఈ అద్భుతం గురించి తెలుసుకున్న వారు సైతం క్రీస్తుయేసునందు తమ విశ్వాసాన్ని నిలుపుతున్నారు. హల్లెలూయ.

## 7 FEBRUARY
### సోమవారం

### పుట్టిన రోజు

దురైసామి కె. ఫ్రాన్సిస్, ప్రశాంత్ మీసాల, శ్రీమతి పద్మావతి నారాయణ నాయక్, శ్రీమతి ధనపుష్పం అరుల్‌రాజ్, హెలెన్ మరియం

## అనూప్‌షుర్

### బోదర్ అమృత్ & సువేరా మార్త

క్రీస్తును అంగీకరించిన ఒక వ్యక్తి. ఒక గ్రామానికి కొత్తగా సువార్త. 2 పిజిఎం, 36 జిబి గ్రామాల్లో నిర్వహించిన నూతన సంవత్సర ఆరాధన దైవాశీర్వాదకరం అయ్యింది. కాలినొప్పి నుండి మన్‌ప్రీత్‌కు, తీవ్ర దగ్గు నుండి బాబుకు స్వస్థత. మన విశ్వాసి-యైన, స్నేహ వివాహం క్రైస్తవ పద్ధతిలో నిర్వహించుటకు దైవ కృప.

సఖి, సమేజ కొత్తి, ఖోఖరావాలి, 43 జిబి, విజయ నగర్‌లో నిర్వహించనున్న సత్సంగ్ కార్యక్రమాలు; 4 ఎల్ఎస్ఎం, 1 యుఎస్-ఎస్, 34 హెచ్ఇడి ప్రాంతాల్లో నిర్వహిస్తున్న రాత్రి కూడికలు ఆశీర్వాదకరం అవుటకు. మద్యపాన బానిసత్వం నుండి విడుదల కొరకు. ప్రతి గ్రామంలో ప్రార్థన బృందాలను ఏర్పరచ గల్గుటకు. మన్‌ప్రీత్ కుటుంబ రక్షణార్థం.

## ఉత్తరప్రదేశ్

## ఘాతమ్ పూర్

### జంగ్ ఖౌలున్ తైతాంగ్ & గైతియన్ చింగ్ హౌజల్

క్రీస్తును అంగీకరించిన 5గురు. 3 గ్రామాలకు కొత్తగా సువార్త. సంఘం నిర్వహణ, ఇతర కార్యక్రమాల ఖర్చులకై సహకరిస్తున్న విశ్వాసులు. సునీత, ఆర్తి, రోష్ని, ప్రియాంక, మహిమ అనే వాలంటీర్లు మన పరిచర్యలో అనేక విధాలుగా పాల్గొంటున్నారు. పలు వ్యాధుల నుండి సుమిత, స్వాతిలకు దైవిక స్వస్థత.

కొత్తగా క్రీస్తును అంగీకరించిన వారు ధైర్యంగా తమ విశ్వాసాన్ని బహిరంగ పరచుటకు. స్థానిక సువార్తికుల బదిలీ సజావుగా జరుగుటకు. సర్‌సౌల్ చర్చి స్థానిక సువార్తకుని ఇంటి మరమ్మతులకు అయ్యే ఖర్చును దేవుడు అనుగ్రహించుటకు. కొత్తగా క్రీస్తు అంగీకరించిన వారికి, విశ్వాసులకు ఉన్న పలు వ్యాధులను దేవుడు స్వస్థ పరచుటకు.

## మాయమైన మెదడులోని కణితి

మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని పన్సేమల్ మిషన్ ఫీల్డ్‌కి చెందిన ఘటియా గ్రామంలో సోమీభాయ్ అనే సువార్త వ్యతిరేకి ఉండేవాడు. అతనికి మెదడులో కణితి ఏర్పడింది. అతనికి చికిత్స అందించిన వైద్యులు అతని జీవితాన్ని కాపాడలేమని తేల్చి చెప్పేశారు. అతని బంధువులు అతనికి తుది వీడ్కోలు ఇవ్వడానికి రావడం ప్రారంభించారు. అయితే, అతని కుమార్తె మన సువార్తికులను ప్రార్థనకై ఆహ్వానించింది. మన విశ్వాసులు, సువార్తికులు రాత్రంతా అతని గురించి ప్రార్థించగా, దేవుడు తన అపారమైన కృపతో సోమీభాయ్‌కు స్వస్థత అనుగ్రహించారు. సోమీభాయ్ స్వస్థత పొంది, లేచి నిలబడి తన సాక్ష్యాన్ని పంచుకున్నారు. దానితో ఆ కుటుంబమంతా క్రీస్తును అంగీకరించింది. దేవునికి మహిమ కలుగును గాక.

8
FEBRUARY
మంగళవారం

పుట్టిన రోజు
సిబి సెల్విన్ శాం, శ్రీమతి గవిట్ సునీతబెన్
రష్యాభాయ్, రేఖా చంపియా

# బుందేల్ ఖండ్ రీజియన్

## యన్. రాజా దురై & ప్రేమ

మూడు రోజుల పాటు13 మంది వాలంటీర్లు, సువార్తికులకై నిర్వహించిన ఎఫ్ఎంపిబి విలువలు- సిద్ధాంతాల శిక్షణా కార్యక్రమం ఆశీర్వాదకరం అయ్యింది. 4 సంవత్సరాలుగా, పలు అవాంతరాల కారణంగా నిలిచిపోయిన శివ్ని చర్చి ప్రహరీ గోడ నిర్మాణం ప్రారంభమైంది, అలాగే 'పేరు బదిలీ' పని కూడా పూర్తి అయ్యింది. విశ్వాసులైన యువత విశ్వాసులనే తమ జీవిత భాగస్వామిగా ఎన్నుకోవడం ప్రారంభించారు. ఈ నెలలో కూడా దబ్రా ఫీల్డ్ పరిచర్యను నిర్వహించుటకు దైవసహాయం, ఈ బృందంలో ఒరిస్సా ప్రాంత వాలంటీరైన రాజేష్ కూడా చేరారు.

లాక్‌డౌన్ తర్వాత, భిండ్ హాస్టల్‌కు పిల్లలు తిరిగి వచ్చుటకు. పొంచి ఉన్న అనేక ప్రమాదాలు నుండి రక్షించబడుతూ, మన -ఝాన్సీ, భిండ్ చింద్వారా చిల్డ్రన్ హోమ్‌ల బాలబాలికలు పరీక్షలను చక్కగా వ్రాయుటకు. యాక్సిడెంట్లో చేయి విరిగిన మన ఫీల్డ్ సువార్తికుడు బాలదీన్ సంపూర్ణ స్వస్థత కొరకు. స్తబ్దత ఏర్పడిన అనేక ప్రాంతాల చర్చిలలో విశ్వాసుల సంఖ్య వృద్ధి చెందుటకు. ఝాన్సీ చిల్డ్రన్ హోమ్ నిర్మాణ ప్లాను ఆమోదించబడుటకు.

# ఖైమ్ గంజ్

## ఎబినేజర్ జి సామ్ & జెబరాణి

క్రీస్తును అంగీకరించిన ఒక వ్యక్తి రాంపూర్ గ్రామంలో వెనుతిరిగిన విశ్వాసుల పునరుజ్జీవం. ఇరుగుపొరుగు వారి నుండి అనేక వ్యతిరేకతల మధ్య ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకున్న పృధ్వీ దర్వాజా విశ్వాసురాలు రాణి. దురాత్మబారి నుండి గడియా జగ్‌నాధ్ గ్రామ ఊర్మిళా మనోజ్‌కు దైవిక విడుదల. దేవుడు దుదేరా గ్రామ మమతను ఒక బిడ్డతో ఆశీర్వదించారు.

కంపెలీ గ్రామంలో, ఇటీవలే బిడ్డను కోల్పోయిన ఫూలన్‌దేవి ఆదరణ కొరకు. ఇప్పటికే మూడు-సార్లు గర్భ స్రావమైన ఫతేగడ్ గ్రామ రోష్నిని దేవుడు ఒక బిడ్డతో ఆశీర్వదించుటకు. పక్షవాతంతో బాధపడుతున్న కైలా గ్రామ సంజీవను, కడుపులో క్యాన్సర్‌తో బాధపడుతున్న పైతాన్ గ్రామ ఫూల్‌మతిల స్వస్థత కొరకు.

**9 FEBRUARY**
**బుధవారం**

ఉపవాస ప్రార్థన దినం

**పుట్టిన రోజు**

శ్రీమతి జెసింత్ జోహన్న రామముని ప్రసాద్,
శ్రీమతి దీనాకుమారి బెబర్త ఆషాప్రాప్త,
శ్రీమతి దుర్గ దేవి రూత్ మేరి శంకర్

# మధ్యప్రదేశ్
## ధర్

### కరుణాకర్ గర్ద & గీతాంజలి

క్రీస్తును అంగీకరించిన 13 మంది. పనుల నిమిత్తం గుజరాత్ వలస వెళ్ళిన కకర్దా గ్రామ విశ్వాసులు, పొరుగు వారి కారణంగా హౌస్ అరెస్ట్‌కు గురయ్యారు. అయితే, ప్రార్థన ద్వారా విడుదలయ్యారు. దుండిబడ్లీ గ్రామంలో ఆరాధనా సమూహం కొత్తగా ప్రారంభమైంది. బిలాలా తెగకు చెందిన అనిల్ వస్‌కెలే అనే వ్యక్తి మన పరిచర్యలో వాలంటీర్‌గా చేరారు. కనిపించకుండాపోయిన నాలుగు ఏళ్ల బాలిక, ప్రార్థన ద్వారా దొరికింది. దురాత్మబారి నుండి కకర్ద గ్రామ జష్మా బాయికు దైవిక విడుదల.

క్రైస్తవ వ్యతిరేక శక్తుల నుండి మన విశ్వాసుల కాపుదల కొరకు. ఔట్రీచ్ పరిచర్య జరుగుతున్న మనవర్ ప్రాంతం సువార్తకై తెరవబడుటకు. ఇండోర్, బగ్డీ ప్రాంతాలలో జరుగుతున్న ప్రార్థనా కూడికలు క్రమబద్ధీకరించబడుటకు. ధర్ ఫీల్డ్‌లోని గ్రామాలన్నిటిలో ప్రార్థన, ఆరాధనా బృందాలు కలుసుకోవడానికి తగిన వాతావరణం ఏర్పడుటకు.

## ఖండ్వ రీజన్

### ఇస్సాక్ & సీత

ఖండ్వ హాస్టల్ దైవ మహిమార్థం ప్రతిష్ఠితమైంది. బసలి చర్చి నిర్మాణం పూర్తియై మన దాతల సమక్షంలో ప్రతిష్ఠిత కార్యక్రమం పూర్తి చేసాం. మెడలోని కణితి నుండి ఝుంకీకి, తీవ్ర అనారోగ్యం నుండి అజయ్‌కు, రక్తవాంతుల నుండి లోకేష్ భాయ్‌కు, మలేరియా నుండి బోరుత్ గ్రామ సునీతబాయ్‌కి దైవిక స్వస్థత. కిడ్కి గ్రామ రెడియార్ అనే విశ్వాసి తన కుమార్తె వివాహాన్ని క్రైస్తవ పద్ధతిలో జరిపించాడు. దురాత్మబారి నుండి కకర్ద గ్రామ జస్మాబాయ్‌కి దైవిక విడుదల.

ఎటువంటి అవాంతరాలు ఏర్పడకుండా స్త్రీల, యువనస్థుల ప్రార్థనా కూడికలను క్రమం తప్పకుండా నిర్వహించగలుగుటకు. మన విశ్వాసి కరుణాకర్ కుటుంబంపై కోర్టులో ఉన్న కేసు శాంతియుతంగా పరిష్కరించబడుటకు. ఊబకాలు వ్యాధి నుండి నాగర్ సింగుకు, మూత్రసంబంధ సమస్య నుండి శారదకు, యాక్సిడెంట్ వలన తలకు గాయమైన షలోనికు, టిబి నుండి పలాసియా గ్రామ సమనాథ్ స్వస్థతల కొరకు. మన విశ్వాసి రమేష్ సంతాన భాగ్యం కొరకు. భర్తను కోల్పోయి, ఇద్దరు బిడ్డలతో జీవిస్తున్న సునాధ జీవనోపాధి నిమిత్తం.

10
FEBRUARY
గురువారం

**పుట్టిన రోజు**
సొలొమోన్

# నేపానగర్

## జుబరాజ్ బర్ధన్ & షీబా జాస్మిన్

6 గ్రామాలకు క్రొత్తగా సువార్త. మనోజ్ టాకీస్ సంఘ ఆరాధనకు క్రొత్తగా, మంగీలాల్ తన భార్యా పిల్లలతో కలిసి వస్తున్నారు. మన సువార్తికుడు సోనార్ భాయ్, పొరపాటున తన బైక్‌ను మేక కాలిపై నుండి పోనివ్వగా అది విరిగిపోయింది- ప్రార్థన ద్వారా స్వస్థత చేకూరింది. మంత్రవాదం వలన మన మంజ్ రోద్ విశ్వాసి లతాబాయి ఇంటి గోడపై అంతా మూగిన ఈగలు, ప్రార్థన ద్వారా వెనివెంటనే పారిపోయాయి. వివాహమైన అనేక సంవత్సరాల అనంతరం దేవుడు కమలాబాయిని ఒక బిడ్డతో ఆశీర్వదించారు. క్రైస్తవ విశ్వాసం గురించి తప్పుడు అబి యోగాలు వేస్తున్నప్పటికీ, మన నేపానగర్ పరిచర్య విస్తరిస్తూ ఉంది. చర్చిల నిర్మాణార్థం- తుకైతాడు గ్రామ బన్వర్ సింగ్, బమ్లాబట్ గ్రామ గేందాలాల్ లు తమ తమ స్థలాలను ఇవ్వడానికి ముందుకు వచ్చారు.

జీవనోపాధి నిమిత్తం వలస వెళ్తున్న విశ్వాసుల కాపుదల కొరకు. తరచుగా తప్పుడు బోధనల వలన విశ్వాసం నుండి జారిపోతున్న- తుకైథడ్ గ్రామ రమేష్ బాబా, బద్నాపూర్ గ్రామ దర్బార్ భాయ్, హౌరాఫట గ్రామ గణానాభా- య్‌లు. విశ్వాసంలో వెనుదిరుగుతున్న- చైన్‌పూర్ గ్రామ దాల్ సింగ్, పణుభా- య్ పటేల్ ధన గ్రామ మునిబాయ్ శంకర్ కొరకు. మద్యపాన బానిసత్వానికి గురై, మన విశ్వాసి రాజన్న ఇబ్బంది పెడుతున్న ఆమె భర్త బిషన్‌భాయ్. మన మన పరిచర్యకు అనేక విధాలుగా అవరోధాల కలిగిస్తున్న ధూమ్ సింగ్ మారుమనసు కొరకు

# నివాలి

## చెన్న మల్లప్ప & రూప

ఆరు గ్రామాలకు క్రొత్తగా సువార్త. మన్సూర్ ప్రాంతంలో ప్రదర్శించిన జీసస్ ఫిల్మ్ ప్రదర్శన కార్యక్రమంకు దైవ ఆశీర్వాదం. దొంగర్ గావ్, దివాన్య, సామాన్య బుధ్‌గావ్, కాన్సూరి గ్రామాలలో జరుగుతున్న ఔట్రీచ్ పరిచర్య ద్వారా అనేకులు క్రీస్తు ప్రేమను తెల ుసుకొన్నారు.

కొత్తగా క్రీస్తును అంగీకరించి తమ విశ్వాసాన్ని బహిరంగపరచనున్న- కంపలీ, పిఛోడి ప్రాంత విశ్వాసుల ఆత్మీయ ఎదుగుదల కొరకు. ఘోడల్యాపాని సంఘం కొరకు చర్చిని నిర్మించగలుగుటకు. ఛతాలి గ్రామంలో చర్చిని నిర్మించడానికి స్థలం అవసరత.

11
FEBRUARY
శుక్రవారం

**పుట్టిన రోజు**
బినయకుమార్ గురు

## ద|బ

### సతికాంత్ పరిఛ్చా &సాగరిక ప్రధాన్

5 గ్రామాలకు క్రొత్తగా సువార్త. సంఘ వార్షికోత్సవాలకు ఎదురైన అడ్డంకులను ధైర్యంగా ఎదుర్కొనుటకు విశ్వాసులకు దైవసహాయం. కిటోండ సంఘ పెద్దల మధ్య ఉన్న స్పర్ధలు ప్రార్థన ద్వారా తొలగిపోయాయి.

అన్ని సంఘాలలో సంఘ పెద్దల వ్యవస్థను ఏర్పరచగల్గుటకు. మిల్‌గన్, మెహ్‌గావ్ ఆరాధనా బృందాలు వృద్ధి చెంది, రెండు వేర్వేరు సంఘాలు అవుటకు. కర్యావతి గ్రామ జగదీష్ రక్షణార్థం. మన పరిచర్యకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ప్రేమ్‌నగర్ ప్రాంత మాజీ సువార్తికుడు, వెనుదిరిగిన విశ్వాసుల ప్రాయశ్చిత్త మనస్సు కొరకు. అనేకులను క్రీస్తు చెంతకు నడిపించే అద్భుత పరిచర్యలో మన వాలంటీర్ అత్తార్ సింగ్, సువార్తికుడు ముఖేష్ కుమార్‌లు దేవునిచే బలంగా వాడబడుటకు.

# బీహార్

## అరారియా

### ఆనందన్

బైజ్‌నాథ్ పూర్, తోనా, పేక్‌పార్, పులుకా, రంగ్దహ గ్రామాల ఫాలోఅప్ పరిచర్య ఆశీర్వాదకరం. దురాత్మబారి నుండి పేక్వార్ గ్రామ సంజన్ కుమారికి దైవిక విడుదల.

రంగ్దహ గ్రామంలో ఆరాధనా కేంద్రం స్థాపించబడుటకు. ప్రార్థన ద్వారా దురాత్మబారి నుండి విడుదల పొందిన పులుకా గ్రామ మిథిలేష్ రక్షణార్థం. పేక్వార్ గ్రామ చిరు ఆరాధన బృందం, క్రమంగా కూడుకొనుటకు. రీనా కుమారి అనే బైజ్‌నాథ్‌పూర్ విశ్వాసికి తగిన జీవిత భాగస్వామి లభించుటకు.

## ఛత్తాపూర్

### పవార్ దినేష్ భాయ్ & చీలా

క్రీస్తును అంగీకరించి ఇద్దరు రెండు గ్రామాలకు క్రొత్తగా సువార్త. మన ఆరాధనకు అనేకులు క్రమంగా హాజరవుతున్నారు. తన విశ్వాసాన్ని బహిరంగపరిచిన రతన్‌పుర ప్రాంత ధీరూ కుమార్.

అనేక అవరోధాల మధ్య నడుస్తున్న త్రివేణి గంజ్ బ్లాక్, పిప్రా బ్లాక్, సుపల్ డిటి పరిచర్య ప్రాంత విశ్వాసుల నిమిత్తం.

**12**
**FEBRUARY**
**శనివారం**

**పుట్టిన రోజు**
జీవరత్న బీరో, రొంజయ్ నర్జారీ

## జార్ఖండ్

### దమ్ని

### జాన్ పాల్ హారిస్ & విమల డైసీ

2 ప్రాంతాలలో విబిఎస్ కార్యక్రమం నిర్వహించుటకు దైవ కృప, 60 మంది చిన్నారులు హాజరయ్యారు. పహేలా కుడియ, లెంగ్డా గొద్ద గ్రామాలలో- తమ విశ్వాసాన్ని బహిరంగపరిచిన 7గురు. అద్రగోడ, టోక్జడి గ్రామాలలో అనేకులు సువార్తకు స్పందించారు. విశ్వాసంలో వెనుతీసిన బెదోయిన్ గ్రామ జోహన్ మాల్టో పునరుజ్జీవం. మూర్ఛవ్యాధి నుండి గోదా గ్రామ మమత మాల్టోకు, ఊబ కాలి నుండి దండికుడియ గ్రామ బర్నబాస్ మాల్టోకు, అకస్మాత్తుగా అనారోగ్యం పాలైన బత్పహాడీ స్థానిక సువార్తికుడు గాబ్రియేల్ మాల్టో కుమార్తెకు దైవిక స్వస్థత.

మన విశ్వాసులను ఇబ్బందిపెడుతున్న తాతాగే బిట్టా గ్రామ ఛుచ్చీమీసా మారుమనస్సు కొరకు. పహేలాకూడియ నూతన విశ్వాసి గమాలియేల్ మాల్టోను ఇబ్బందిపెడుతున్న స్థానికులు. దండికుడియ గ్రామ పరిచర్యకు అడ్డంకిగా ఉన్న పరమేశ్వర్ మాల్టో. మద్యపాన బానిసత్వం నుండి గడిమాకో గ్రామ అబ్రహం మాల్టో, కుటమా గ్రామ మథియాస్ మాల్టో విడుదల కొరకు. తరచుగా మూర్ఛవ్యాధితో బాధపడుతున్న దోనిగోడ గ్రామ యాకుబ్ మాల్టో స్వస్థత కొరకు. బిట్టాచాపద గ్రామ మీసా, కతగే లుబీదండి కుడియ గ్రామ జిర్క్ బిట్టా, అదియాలు సువార్తకు స్పందిస్తూ ఉండగా వారి రక్షణార్థం. విశ్వాసంలో వెనుతిరిగిన లీలాధోని గ్రామ బర్నబాస్, దుమ్రి కేపు గ్రామ మార్కస్, ధోనిగొద్ద గ్రామ దేవదాస్, కేరుకుడి-య గ్రామ మార్కస్, దండికుడియ గ్రామ జోయల్ పునరుజ్జీవం కొరకు.

## తూర్పు గంగాతీర ప్రాంతం

### సుదీప్త కుమార్ బాగ్ & సూర్యకాంతి సేనాపతి

రాణిగంజ్ ఫీల్డ్‌లోని గోపాల్‌పూర్ సహ్రస ప్రాంత- బేజ్‌నాథ్ పూర్, మహిషిలలో ఆరాధనా బృందాల ప్రారంభం. మురళిగంజ్ విశ్వాసులైన- ప్రమోద్, సంతోష్, బస్దవ్‌దాస్, లలన్ మహతో, హరి మస్తాన, భారతీలు మన పరిచర్యలో చురుకుగా పాల్గొంటున్నారు. సహ్రసకి చెందిన శక్తి నారాయణ్, మరణ శయ్యపై నుండి స్వస్థత చెందడంతో అతని కుటుంబీకులందరూ క్రీస్తు అనుయాయుల య్యారు.

మద్యపాన బానిసత్వం నుండి రాణిగంజ్‌కి చెందిన బిపిన్ సదా, సదానంద సదా, బుద్ధ, కైలాష్ విడుదల కొరకు. మన పరిచర్యపై తప్పుడు అభియోగాలను వేస్తున్న విద్యానాథ్ పాశ్వాన్ మారుమనస్సు కొరకు. నడవలేకపోతున్న సోనంకుమారి, మానసికరుగ్మతతో ఉన్న మధు-ర్‌రాయ్ స్వస్థతల కొరకు.

13
FEBRUARY
ఆదివారం

## పుట్టిన రోజు

శ్రీమతి స్టెల్లా ప్రభుదాస్, సంజీబ్ కుమార్ అంద్రెప్, శ్రీమతి కంపంగ్ తపా చుచావ్, శ్రీమతి వయోలెట్ హన్స్డా, శ్రీమతి గుర్‌ప్రీత్ కౌర్ కుల్దీప్ సింగ్, బర్నబాస్ సోరెన్

# రాంపూర్

## తిమోతి కుమార్ & ముత్తు సెల్వి

క్రీస్తును అంగీకరించిన 10 మంది. రెండు రోజులపాటు నిర్వహించిన ఉపవాస ప్రార్థన ద్వారా అనేకమంది విశ్వాసులు ఆశీర్వదించబడ్డారు. పధారియ పాస్టరేట్‌లో నిర్వహించిన మేళా బహు ఆశీర్వాదకరమైంది. సంఘ పెద్దలు తమ సంఘాలను స్వతంత్రీకరిగించుకోగలుగుటకు. మానసిక రుగ్మతతో బాధపడుతున్న సురేందర్ బెహ్రా, రూబీలాల్ స్వస్థతల కొరకు. ప్రాదేశిక ఉజ్జీవ కూడికలు ఆశీర్వాదకరం అవుటకు. మన విశ్వాసులపై మంత్ర ప్రయోగాలు చేస్తున్న- పిందర్ గరియ గ్రామ సిబటుడు, జమందర్ గ్రామ బాబురాం సోరెన్, దంగ గ్రామ శనిరాం బస్కి, పహాడ్‌పూర్ గ్రామ జతారాయ్ మారుమనస్సు కొరకు. బొక్వ సంఘస్తులు ఆత్మీయ ఎదుగుదల కొరకు.

# సంతాల్ శిష్యత్వ పరిచర్య

## సుధాహరన్ & ఫ్లోరెన్స్

తీవ్ర శీతాకాల పరిస్థితుల్లో సైతం అన్ని కార్యక్రమాలు సజావుగా కొనసాగుతున్నాయి. తెలు ఫీల్డ్‌లోని పిల్లలకు శ్రీ జార్జి గారు మంచి బట్టలను అందించారు. వరి వ్యవసాయం చేసే మన విశ్వాసులకు మంచి దిగుబడిని దేవుడు అనుగ్రహించారు. పశ్చిమ బెంగాల్ సంతాల్ రీజియన్‌లోని బైబిల్ స్టడీలను, శిక్షణా కార్యక్రమాలను క్రమబద్ధీకరించాం. లద్‌గంజు గ్రామంలో ఇటీవల పౌలస్ మరాండీ గారి తండ్రి మృతి చెందగా కుటుంబ ఆదరణ కొరకు. సులైమాన్ మరాండీ వివాహం ఆశీర్వాదకరం అవుటకు. సంతాల్ మిషనరీలైన లుబిన్ ముర్ము – సలోమి హన్స్డక్‌ల వివాహ అవసరాలను దేవుడు తీర్చుటకు. వయోజన విద్యా కార్యక్రమం విజయవంతం అవుటకు. దంధమా ఫీల్డ్‌లో ప్రారంభించనున్న బైబిల్ స్టడీ కార్యక్రమానికి ఉన్న అవరోధాలు తొలగిపోవుటకు.

## విశ్వాస ప్రదర్శన

హిమాచల్‌ప్రదేశ్‌లోని రాంపూర్ ఫీల్డ్‌కు చెందిన డోల్మ, బౌద్ధాచార నేపథ్యం కలిగి రాంపూర్ బుషహర్‌లో ఒక చైనీస్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌ను నడుపుతుంది. ఒక వీడియో సందేశం ద్వారా ఆమె యేసుక్రీస్తును తన సొంత రక్షకునిగా అంగీకరించి, గత రెండు నెలలుగా ఆరాధనకు వస్తూ ఉన్నది. తన క్రైస్తవ విశ్వాసానికి అడ్డంకిగా ఉన్న వస్తువులను, ఫోటోలను తన ఫుడ్ సెంటర్ నుండి తొలగించింది. అందుకు ఆగ్రహించిన ఆమె పిల్లలు, ఆమెపై కోపంతో రెస్టారెంట్ నిర్వహణలో సహాయ సహకారాలు అందించడానికి సైతం నిరాకరించారు. కుటుంబం నుంచి వస్తున్న అవరోధాలు, సహాయ నిరాకరణకు సైతం తల వంచి, డోల్మ క్రైస్తవ విశ్వాసంలో స్థిరంగా నిలబడుతూ ఉంది. దేవుడే తన సహాయకారి ఆదరణ కర్త అని గట్టిగా నమ్ముతూ తన వ్యాపారాన్ని కొనసాగిస్తూ ఉంది. దేవునికి స్తోత్రం!

**14**
**FEBRUARY**
**సోమవారం**

**పుట్టిన రోజు**
శ్రీమతి లాల్ నున్ మవి మార్ కిప్‌జెన్

# వనాంచల్ రీజియన్

## బఫీ సతీష్ & యం. రత్నకుమారి

చందోపాని ఫీల్డ్‌లోని సుగీవహారీ గ్రామ ఫూల్‌కుమారి దేవి, ఆ ప్రాంత మొట్టమొదటి విశ్వాసియైనది. స్థల వివాదం వలన గడ్‌చంద్ ఫీల్డ్‌లోని పక్డీపారా గ్రామ ఆరాధనను పునఃప్రారంభించుటకు దైవకృప. తీవ్ర తలనొప్పి నుండి గడ్‌చందూర్ ఫీల్డ్‌లోని ధమినిచువ గ్రామ రాణికి దైవిక స్వస్థత.

రీజినల్ లీడర్‌షిప్ ట్రైనింగ్ సెంటర్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించగలుగుటకు. నిర్వహించబోతున్న స్థానిక సువార్తికుల శిక్షణా కార్యక్రమం ఆశీర్వాదకరమవుటకు. దల హి ప్రాంత పహార్‌పూర్, శిబకోల్, సోన్వాడి, మనోహర్ చౌక్ సంఘాల ఆత్మీయ ఎదుగుదల కొరకు. కల్సాడా, చపుడియ, అస్న, గోల్ద, గోలి గ్రామస్థుల రక్షణార్థం. ఖరోని ఫీల్డ్‌లోని పకురియా ప్రాంత చౌకేసల, దుండువ, చునర్భుజ్ గ్రామాలు సువార్తకై తెరవబడుటకు. లద్బేద సంఘంలో జారిపోతున్న విశ్వాసులైన– జితేందర్ దెహ్రి, రాజేందర్ దెహ్రి, ధర్మేందర్ దెహ్రి, మహదేవ్ దెహ్రిల కొరకు. మన పరిచర్యకు అనేక విధాలుగా అవరోధాలు కలిగిస్తున్న పొదెయ్‌దిహ్, కదికుండ్ గ్రామస్థుల మారుమనస్సు కొరకు

# పశ్చిమ బెంగాల్

# మెఖ్లిగంజ్

## జెన్నీ సుగంధి పుష్పం

5 గ్రామాల ఫాలోఅప్ పరిచర్యను, 7 గ్రామాలలో రాత్రి కూడికలను నిర్వహించుటకు దైవ కృప. సహస్ర ప్రాంత ఫీల్డ్ సర్వే విజయవంతంగా పూర్తి అయ్యింది.

తప్పుడు రాజకీయ వ్యవస్థపై మనస్సు పెడుతున్న యువత కొరకు. వేడుకల సమయాలలో– మద్యపానం, ఇతర వ్యసనాలలో పాల్గొంటున్న ప్రజల మారుమనస్సు కొరకు. రాజ్‌బంశి సమాజంలో క్రైస్తవ్యం పట్ల ఉన్న తప్పుడు అభిప్రాయాలు తొలగిపోవుటకు. సమాజంలో ఉన్న ప్రజలను, తప్పుడు పద్ధతులు పాటించడానికి ప్రోత్సహిస్తున్న సోషల్ క్లబ్బుల కొరకు.

15 FEBRUARY
మంగళవారం

## పుట్టిన రోజు

డానియేల్ థామస్, శ్రీమతి మెర్సీ దెబోరా సెంథిల్, వసావె ఎలేష్ ప్రభు, అయ్యనార్

# పకువాహట్

## రామకృష్ణ ఎలియాస్ & అంజలి

మాణిక్‌పూర్ గ్రామంలో క్రీస్తును అంగీకరించిన ఇద్దరు. 18 గ్రామాలకు కొత్తగా సువార్త. ఔట్రీచ్ పరిచర్య ఆశీర్వాదకరం, అనేకులు సువార్తకు స్పందించారు. సాల్బొని, ఉలతూర్ ప్రాంతాలలో- సండేస్కూలు, ఇతర పరిచర్య కార్యక్రమాలు సజావుగా కొనసాగుతున్నాయి. మాణిక్‌పూర్ నూతన విశ్వాసులు పరిచర్య కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, స్వచ్ఛందంగా అన్ని విధాలా సహకరిస్తున్నారు. ఆరాధనా నాయకులుగా- ఉత్తర కర్మ సంఘంలో సిర్జోనీ సోరెన్, బాపి ముర్ము కుటుంబాలను, సాల్బొన సంఘంలో చుంకీతుడు, ఉజిత్ ముర్ము కుటుంబాలను, ఉలతూరులో రామ్ సోరెన్ కుటుంబాన్ని, కిట్కులో బాబూలాల్ ముర్ము కుటుంబాన్ని, మాణిక్‌పూర్ ప్రాంతంలో వకీల్ హెమ్రోన్, సఫాల్ హేమ్రోన్‌ల కుటుంబాలను దైవ కృపతో నియమించగలిగాం. ప్రార్థన ద్వారా దేవుడు కల్పనా ముర్ముకు బిడ్డను అనుగ్రహించారు. పకువాహట్ ఫీల్డులో సామూహిక ఉజ్జీవం వచ్చుటకు. మానసికరుగ్మత నుండి మిరాతి ముర్ము, మూర్ఛవ్యాధి నుండి చుబీలాల్, మారన్ ముర్ముల స్వస్థతల కొరకు. క్షయ వ్యాధి వలన ఇటీవలే చనిపోయిన బుద్‌రాయ్ ముర్ము కుటుంబ ఆదరణ కొరకు. క్రొత్తగా సంఘానికి వస్తున్న- ఉలతూరు గ్రామ శ్రీనాథ్ ముర్ము, పిందర్ గడియ గ్రామ తులుసోరెన్, కిట్కు గ్రామ శిబిలాల్ ముర్ము, సాల్బొన గ్రామ శ్రీనాథ్ మర్ధి, ధేన ముర్ము; సుందర్బన్ గ్రామ మోస్ టుడు, కోయినాదిగి గ్రామ- సుధీర్ మర్ధి, రాము మర్ధి, కందముని బెస్రా, మల్దోపారా గ్రామ శనిరాం సోరెన్, చగోలబెక గ్రామ నీత సోరెన్, పన్నాపూర్ గ్రామ సరస్వతి, హెలెన్‌దంగా గ్రామ సుశీల్ ముర్ము, హోప్ని ముర్ము, పిర్‌తోల గ్రామ సుభాష్ మర్ధి, జంతోల గ్రామ కందన్ సోరెన్, మందన్ సోరెన్, బీమాణిక్ పూర్ గ్రామ గంజల్ ముర్ము, గొహజే గ్రామ నవీన్ సోరెన్, కరుణ్జ గ్రామ సోనేష్ టుడు, సిల్తాని గ్రామ ఆనంద్ బెస్రాల రక్షణార్థం.

## చిరుత నుండి కాపుదల

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని దినేష్‌పూర్ మిషన్ ఫీల్డ్‌కి చెందిన దౌలాద్ గంజ్ గ్రామ విశ్వాసులు వంట చెరుకు నిమిత్తం అడవికి వెళ్ళారు. మార్గమధ్యంలో వారికి ఒక చిరుత ఎదురయ్యింది. వెంటనే వారు దేవునికి ప్రార్థించగా అది వారికి ఎటువంటి హాని తలపెట్టకుండా వెళ్ళిపోయింది. త్రుటిలో తప్పిన ప్రమాదాన్ని బట్టి, వారు దేవుని ఎంతగానో స్తుతించారు.

# 16 FEBRUARY
బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

**పుట్టిన రోజు**

శ్రీమతి పాన్‌లత జెబకుమార్, సతీష్‌కుమార్

## తపన్

### కింగ్స్‌లే లివింగ్‌స్టన్ & ఆర్. డెల్ఫిన్

క్రీస్తును అంగీకరించిన నలుగురు. మానసిక రుగ్మతతో బాధపడుతున్న మనుటుడు, పలు రోగాలతో బాధపడుతున్న- శనిన్ కిసుక్కు, నిరాల హెమ్రోన్, బుద్ధిలాల్ హన్స్ డక్‌లకు స్వస్థత. వ్యక్తిగత సువార్త, ఔట్రీచ్ కార్యక్రమాలకు దైవ ఆశీస్సులు. మురా-య్‌పూర్ విశ్వాసులు ఔట్రీచ్ పరిచర్యలో పాల్గొంటున్నారు.

నురుల్ గ్రామ విశ్వాసుల ఆరాధన నిమిత్తం, ఒక పూరిపాక ఆరాధన కేంద్ర అవసరత కొరకు. విశ్వాసులు అందరూ సాక్ష్య జీవితం కొరకు. అనేకులు క్రీస్తు చెంతకు చేరుటకు, సామూహిక ఉజ్జీవం వచ్చుటకు. బిర్బిరి, సి-యాగంజ్, ములనిగంజ్, కాంతబరి గ్రామాలు సువార్తకై తెరవబడుటకు.

## అసోం

## ఈశాన్య ప్రాంతం

### సి.హెచ్ జాన్ & వేణి

క్రీస్తును అంగీకరించిన 17 మంది. నారా-యణపూర్ ఫీల్డ్‌లోని సత్రంగ్, రంగాజన్ ప్రాంతాల్లోని అనేక మంది సువార్తకు స్పందిస్తున్నారు. గోగాముఖ్ ఫీల్డ్‌లోని కరష్టోకర్ గ్రామ ప్రజలు సువార్త పట్ల సుముఖత చూపుతున్నారు. క్యాన్సర్ నుండి లోక్‌రా ఫీల్డ్‌కు చెందిన అంజలి మిల్లీకి దైవిక స్వస్థత. హైబీపీ పోటు నుండి మన మిషనరీ రబీంద్రకు అద్భుత కాపుదల.

పధుమని గ్రామ సువార్త అవరోధకుల మారుమనస్సు నిమిత్తం. మిషింగ్, డియోరి తెగలలోని విశ్వాసులకు తగిన జీవిత భాగస్వాములు దొరుకుటకు. నారాయణపూ-ర్, కాలాబరి ఫీల్డ్‌లలో సామూహిక ఉజ్జీవం వచ్చుటకు. మానసికరుగ్మత కారణంగా గత కొన్ని నెలలుగా తప్పిపోయిన అంగోలు డోలే, ఇంటికి తిరిగి వచ్చుటకు.

## చత్తీస్‌ఘర్

## బైయతన్ 1

### ముత్తు కుమార్ & నేత్రావతి

సూరజ్‌పూర్ సంఘ ఆరాధనను జరిపిస్తూ ఉండగా పోలీసులు వచ్చి తీసుకు వెళ్లిన మన సువార్తికుడు రామరాజ్ సిరి క్షేమంగా ఇంటికి తిరిగి వచ్చారు. దర్గా, పంజా, కర్ర అనే మూడు గ్రామాలలో సువార్తను ప్రకటించాం. పితల్కాలో నిర్వహించిన 10 గంటల కృతజ్ఞత కూడికకు దైవ ఆశీస్సులు. పత్రాలి గ్రామ ఋషి రాజు, నారాయణ ప్రసాద్, సంతోష్ కుమార్ సింగ్ సువార్తను విని ఉండగా వారి రక్షణార్థం.

ఈ మధ్యనే మృతిచెందిన అవినాష్, కుటుంబ ఆదరణ కొరకు. మౌనిక కుటుంబంలో శాంతి నెలకొనుటకు. నోటి క్యాన్సర్‌తో బాధపడుతున్న పవర్కు గ్రామ భీంసింగ్, తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతున్న పంజా గ్రామ ప్రీతి, మానసికరుగ్మతతో బాధపడుతున్న బైజగ్నాథ్ పూర్ గ్రామ ప్రియాంకల స్వస్థత కొరకు.

17 FEBRUARY
గురువారం

**పుట్టిన రోజు**
శ్రీమతి రుమా గురు, వంగలపుడి

## భైయతన్ 2

### తంగ్చిన్ లియన్ & ఉగ్తన్‌చింగ్

రెండు గ్రామాలకు క్రొత్తగా సువార్త. గోండ్ తెగ వారి మధ్య జరిపిన సువార్త పరిచర్య. అనేక నూతన వ్యక్తులకు సువార్తను అందించాం. చిర్గాడ, పిప్పర ప్రాంతాలలో కొత్తగా ఆరాధన బృందాలను ప్రారంభించాము.

తప్పుడు అభియోగాలపై జైలులో ఉన్న మన చిర్గాడ విశ్వాసి విజయ్ విడుదల కొరకు. గోండు ప్రజా సమూహాల మధ్య ఆత్మీయ ఉజ్జీవం వచ్చుటకు. పరిచర్యను మరింత ప్రభావవంతంగా చేయుటకు, సువార్తికులు వాలంటీర్లు అవసరత. మద్యపాన బానిసత్వం నుండి పిప్ర గ్రామ తబురనాష్ కొరకు.

## చంప

### రామేశ్వర్ దయాల్ నిర్మల్ & మధుకళ

క్రీస్తును అంగీకరించిన ఇద్దరు. జర్రా, పణ్గావ్ అనే రెండు గ్రామాలకు క్రొత్తగా సువార్త. 12 గ్రామాల ఫాలోఅప్ పరిచర్య ఆశీర్వాదకరం. ఉజ్జీవింపబడిన విశ్వాసులు అందరూ తమని తాము క్రీస్తుకు తిరిగి అప్పగించుకున్నారు.

సేమారియా, ఉరయ్యా , రసొంత, సోనే గ్రామాల చర్చి స్థలాల రిజిస్ట్రేషన్ కొరకు. మన విశ్వాసులైన- మంజు, బోలి, జ్యోతి యాదవ్, రజని, ప్రియాంక, పుష్ప ఫూలేశ్వరి, ఉష కుర్రే, మీనా యాదవ్‌లను దేవుడు బిడ్డలతో ఆశీర్వదించుటకు. సాంఘిక దురాచారాలైన బాల్యవివాహాలు, మద్యపానం, వ్యభిచారం వంటివన్నీ కూకటివేళ్లతో తొలగించబడుటకు.

## ఘర్గోడ

### కింగ్స్ లే ఇస్సాక్ జాన్సన్ & మీన

13 ప్రాంతాలలో నిర్వహించిన భజన కార్యక్రమానికి దైవాశీస్సులు. క్రమంగా కొనసాగుతున్న యవ్వనస్థుల, వాలంటీర్ల బైబిల్ స్టడీలు. సాలెబామ గ్రామంలో మూడురోజుల పాటు ఉపవాస ప్రార్థనలు నిర్వహించుటకు దైవ కృప.

సువార్త వ్యతిరేకుల ద్వారా లిప్రా గ్రామ పుత్రాం రతియ యొక్క వరి గోడౌన్ కాల్చి వేయబడినది, ప్రార్థించండి. ఎదురవుతున్న వ్యతిరేకతను మన సువార్తికులు, మిషనరీలు పరలోక జ్ఞానంతో పరిష్కరించుటకు. రతియ తెగ వారందరి రక్షణార్థం.

18
FEBRUARY
శుక్రవారం

**పుట్టిన రోజు**
శ్రీమతి తేజస్విత బెబర్త, సుకిన్‌లాల్

## కట్ఘోర

### దినవల్వి శైల & భూసారె

క్రీస్తును అంగీకరించిన 5గురు బన్ఖేత గ్రామ-స్థులు. 7 గ్రామాలకు క్రొత్తగా సువార్త, నికుండి గ్రామంలో నిర్వహించిన ఉజ్జీవ కూడికకు దైవ ఆశీస్సులు, ఐదు గ్రామాలకు చెందిన విశ్వాసులు పాల్గొన్నారు.

కేరముడ సంఘ ఆత్మీయ ఎదుగుదల కొరకు. ఎలుగుబంటి కొరకడంతో విరిగిన కాలితో బాధపడుతున్న రాధిక కొరకు, ఒళ్లంతా కాలినట్లు ఇబ్బందిపడుతున్న మంగుళబాయి స్వస్థత కొరకు. దురాత్మబారి నుండి పత్తర్ పహాడ్ గ్రామ ప్రియాంక విడుదల కొరకు. మన విశ్వాసులైన సంతోష్ సోనీ - నదని సోనీలను దేవుడు బిడ్డతో ఆశీర్వదించుటకు.

## లుడెగ్

### డేవిడ్ మసీహ్ & నిష

33 గ్రామాలకు క్రొత్తగా సువార్త. పంటల పండుగను దైవ మహిమార్థం నిర్వహించాము. తీవ్ర అనారోగ్యం పాలైన మన సువార్తికుని భార్యకు ప్రార్థన ద్వారా సంపూర్ణ స్వస్థత.

మన విశ్వాసి రమావతి సిద్ధార్థ్‌ను ఆరాధనకు హాజరుకాకుండా అడ్డుకుంటున్న తోటి గ్రామ-స్థులు. మూర్ఛవ్యాధితో బాధపడుతున్న సిర్పూర్ గ్రామ -పంకజ్ అగస్టస్, పసికర్లతో బాధపడుతున్న అమర్ బాబు, మానసికరుగ్మతతో బాధపడుతున్న కుమస్త సంఘ సరస్వతిల స్వస్థతల కొరకు.

## పాలి

### డిటుంగ్ బౌ & సనాలుంగ్

ఒక గ్రామానికి కొత్తగా సువార్త గోండు విశ్వాసులకు- తేలియామార్, పసన్‌లలో నిర్వహించిన సమితి కార్యక్రమం ఆశీర్వాదకరం. హెర్నియా నుండి సిల్లీ గ్రామ ధరమ్‌కు దైవ స్వస్థత.

జీవనోపాధి నిమిత్తం హైదరాబాద్ తరలివెళ్లిన 4 విశ్వాస కుటుంబాల కాపుదల కొరకు. ఆరాధనకు రాకుండా ఉంటున్న- గణేష్ రామ్, మంగ్ని బాయి, రాంకుమార్, సరస్వతి, అక్షన్‌బాయి అనే విశ్వాసుల పునరు-జ్జీవం కొరకు. కంచన్‌పూర్ గ్రామంలో చర్చ్ నిర్మాణానికి స్థలం అవసరత. ఎటువంటి అవరోధాలు లేకుండా మన విశ్వాసి పింకీ, ఆమె పిల్లలు- ఆరాధనకు చక్కగా వచ్చుటకు. మన విశ్వాసులు సంఘంలో ఆరాధన కొనసాగించకుండా అడ్డుకుంటున్న మగవన్ గ్రామ-స్థుల మారుమనస్సు కొరకు. హర్ది, జోగిపూర్ గ్రామాలు సువార్తకై తెరవబడుటకు.

**19**
**FEBRUARY**
**శనివారం**

**పుట్టిన రోజు**
శ్రీమతి అన్బుమలర్ బాలమురుగన్

## వడ్రప్ నగర్

### భూపతి & పౌలిన్ మేరీ

పర్తికల, మరువపారా, కొత్తియాపార అనే మూడు గ్రామాలకు క్రొత్తగా సువార్త. గత సంవత్సరంలో ఏ విశ్వాసీ విశ్వాసంలో జారి పోకుండా ఉండుటకు దైవ కృప. ఓగరి, సరక్‌పూర్, లమెక్రీ గ్రామాలలో క్రమం తప్పకుండా కొనసాగుతున్న ఆరాధనలు.

ఈ ఫీల్డులో ఉన్న 120 గ్రామాలన్నిటికీ సువార్తను పంచగలుగుటకు. సువార్త వ్యతిరేకుల రక్షణార్థం. పక్షవాతంతో బాధపడుతున్న లమోరీ గ్రామ సీత అనే విశ్వాసి తల్లి కొరకు.

## గుజరాత్

## దహెగావ్

### కుమరన్ & జెలిన్

మన విశ్వాసులు కొందరు పోలీసు శాఖలో ఉద్యోగం పొందారు. పలు అనారోగ్యాలతో బాధపడుతున్న జాన్విబెన్‌కు దైవిక స్వస్థత, దానితో ఆమె మద్యపాన బానిసత్వాన్ని వదిలివేశారు. మన కొత్త విశ్వాసియైన చంద్రికకు ప్రార్థన ద్వారా ట్యూమర్ నుండి స్వస్థత పొందింది, దానితో ఆమె క్రమం తప్పకుండా ఆరాధనకు వస్తున్నారు. చెక్కాపగి గ్రామ విశ్వాసియైన లలిత, దషేల గ్రామ విశ్వాసియైన కోకిలబెన్‌లు సర్పంచ్‌లుగా ఎన్నికయ్యారు.

క్రిస్మస్ కార్యక్రమాలకు హాజరైన వారందరి రక్షణార్థం. కులతత్వం, సామాజిక అసమానతలన్నీ కూకటివేళ్లతో సహా తొలగి పోవుటకు. తీవ్ర వెన్నునొప్పితో బాధపడుతున్న కన్నుభాయ్ స్వస్థత కొరకు.

## మన్స

### చెల్లదురై & కనకనేశం

మన విశ్వాసులైన ఆరుగురికి పోలీస్ విభాగంలో ఉద్యోగాలు లభించాయి. దినేష్ భాయ్ ఠాకూర్ అనే దమేద గ్రామ సర్పంచ్ మన ఆరాధనకు హాజరవుతున్నాడు. ఉనవ, దమేద, దోడుసన్, శంకర్‌పుర గ్రామాల సువార్తకై ద్వారం తెరవబడింది.

స్థానిక నాయకులు తమ సంఘాలను ముందుండి నడిపించుటకు. విశ్వాసులందరూ కాటేజీ ప్రార్థనా కూడికలకు క్రమం తప్పకుండా హాజరవుటకు. మూర్ఛ వ్యాధి నుండి రాకేష్‌కు, మానసికరుగ్మత నుండి రంజిత్‌భాయ్‌కు, మూత్రాశయ క్యాన్సర్ నుండి భావనబెన్ స్వస్థతల కొరకు.

20
FEBRUARY
ఆదివారం

**పుట్టిన రోజు**
కునా చంద్ర పైక్, జాన్సన్

## సూరత్

### మాధవరాయ్ & జెబతంగం

క్రీస్తును అంగీకరించిన 13 మంది. ఒక గ్రామానికి కొత్తగా సువార్త. అనితబెన్, రోషన్, బిపిన్‌భాయ్, రాజేష్‌భాయ్, నీలేష్‌భాయ్, ఆల్బర్ట్‌భాయ్, అమృతబెన్, సుమిత్రబెన్ ఇండ్లలో నిర్వహిస్తున్న రాత్రి కూడికలకు దైవాశీర్వాదం.

క్రీస్తునందు తమ విశ్వాసాన్ని బహిరంగపరచడానికి సిద్ధంగా ఉన్న 15 మంది కొరకు, మన విశ్వాసి సవితాబెన్‌కు దేవుడు బిడ్డను అనుగ్రహించునట్లు, కుషల్‌భాయ్, ఆల్బర్ట్‌భాయ్ కుటుంబాలలో సమాధానం కొరకు.

## మోటపోండ

### శామ్యూల్ సుబ్రమణి & సుశీల

క్రీస్తును అంగీకరించిన 12 మంది కబేరోలి, బారాయి గ్రామస్థులు. బందాడి, మోటపోండ గ్రామాల్లో నిర్వహించిన "చర్చి డే" ఉత్సవాలలో విశ్వాసులందరూ క్రీస్తు పట్ల తమకు ఉన్న నిబద్ధతను నూతనీకరించుకున్నారు. మరణ శయ్యపై శ్వాస సమస్యతో బాధపడుతున్న కరాయు గ్రామ మదన్‌భాయ్‌కు, బైక్ యాక్సిడెంట్ నుండి రమాబాయి గ్రామ రమియాకు దైవ సంరక్షణ.

సువార్తికులు అందరూ తమ శిక్షణను విజయవంతంగా పూర్తి చేయుటకు. గొంతు క్యాన్సర్ నుండి గోవింద్‌కు స్వస్థత కలుగుటకు. మన విశ్వాసి మీనాబెన్‌ను, దేవుడు ఒక బిడ్డతో ఆశీర్వదించుటకు.

## ఉమర్‌గావ్

### అసిర్ మోజెస్ & అమిర్త గోల్డా

రెండు గ్రామాలకు కొత్తగా సువార్త. ముఖేష్‌భాయ్, గేమ్సీభాయ్, రమన్‌భాయ్‌లు మన పరిచర్యలో చేరారు.

నికోలి ప్రాంతంలో వెనుతిరిగిన విశ్వాసుల పునరుజ్జీవం కొరకు. ఈ మధ్యనే మృతి చెందిన మండ గ్రామ ధాక్లభాయ్ కుటుంబ ఆదరణ నిమిత్తం. ఉమర్‌గావ్, జరోలీ, గుండూర్‌లలో సువార్త విన్నవారి రక్షణార్థం.

# దాద్రా & నగర్ హవేలి

## ఖన్వేల్

### అరుల్ అసిర్ & సుగుణ

మధుబెన్ ప్రాంతంలో క్రీస్తు మందను చేరిన 49 మంది. మద్యపాన బానిసత్వం నుండి భారతీ భర్తకు దైవిక విడుదల. ప్రార్థన ద్వారా జయదీప్, విక్కీల బలహీన కాళ్లకు స్వస్థత.

మన విశ్వాసుల పిల్లలైన తేమికబెన్, అమిత్‌లు 10వ తరగతి పరీక్షలు విజయవంతంగా ఉత్తీర్ణులు అవుటకు. దుష్టక్రియలకు తావీయ్యక, విశ్వాసుల వివాహాలను పరిశుద్ధంగా నిర్వహించగలగుటకు.

**21 FEBRUARY**

**సోమవారం**

**పుట్టిన రోజు**

తిలక్

# మహారాష్ట్ర

## అక్కల్‌కువ

### జగన్ మోహన్ సింగ్ & స్వాతి

31 గ్రామాలకు కొత్తగా సువార్త. పునెర్‌వసన్, సేల్తాపాని గ్రామాలలో ఆరాధనా బృందాలు ప్రారంభించుటకు దైవకృప.

సువార్తను విన్నవారి మారుమనస్సు కొరకు, అక్కల్‌కువ, పునెర్‌వసన్, సెల్తాపాని గ్రామాలలో ఆరాధనకు వస్తున్న వారి ఆత్మీయ ఎదుగుదల కొరకు, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పరిచర్య చేయుటకు మన మిషనరీలకు దేవుని నడిపింపు కొరకు.

## ఆల్లపల్లి

### ఎలీషా దైమ్

5 గ్రామాలకు కొత్తగా సువార్త. నిర్వహిస్తున్న అన్ని కార్యక్రమాలు, మరి ముఖ్యంగా సామూహిక ఔట్రీచ్ కార్యక్రమానికి దైవాశీస్సులు.

భీమ్ని గ్రామంలో కొత్తగా పరిచయమైన కొదపె కుటుంబం వారి రక్షణార్థం. చిటేకనర్ గ్రామంలో చర్చి నిర్మాణానికి స్థలం అవసరత. తీవ్ర వెన్నునొప్పితో ఉన్న మైలారం గ్రామ సునీత మాధవికి, సికిల్ సెల్ వ్యాధితో ఉన్న అశకుస్రామ్‌ల స్వస్థతల కొరకు.

## బరోడి

### ఓం ప్రకాష్ & సప్న

క్రీస్తును అంగీకరించిన 9 మంది అంబాడుక్ గ్రామస్థులు. వాఘ్ద్రోర, ఉబాదియా జమానియా అనే 3 గ్రామాలకు క్రొత్తగా సువార్త. కేవాసిపద, సమారియా, సహన, రాణిజీరా గ్రామాలలో బైబిల్ స్టడీ బృందాలను ఏర్పరచాము. వాఘాబల్, పవార్‌పద, నిమిఝిరి గ్రామాల్లో నిర్వహించిన ఫాలోఅప్ కార్యక్రమాల ద్వారా విశ్వాసుల ఆత్మీయ పునరుజ్జీవం.

బుడకివిహిర్ గ్రామ మునిలాల్ భాయ్, డాబాపద గ్రామ దయారం, తేమబ గ్రామ నామదేవ్ కుటుంబ రక్షణార్థం. పక్షవాతం నుండి ఉమరద్ గ్రామ కరంభాయ్‌కు, గుడ్డితనం నుండి ఇడాబాపద గ్రామ రూపన్‌కు, మానసికరుగ్మత నుండి చికడు గ్రామ సుఖదేవ్‌భాయ్‌కు, మూర్ఛవ్యాధి నుండి వాకపద గ్రామ వసంత స్వస్థత కొరకు. ఆరాధనకు వస్తున్న విశ్వాసులకు అడ్డంకులు కలిగిస్తున్న బుడకివిహార్ గ్రామ జ్యోతిబాయి మారుమనస్సు కొరకు.

22
FEBRUARY
మంగళవారం

## ఈతపల్లి

### కుల్దీప్ సింగ్ & గురుప్రీత్ కౌర్

పార్సల్ గొంది, కోసున్‌సూర్ ప్రాంతాలలో క్రీస్తు మందను చేరిన 23 మంది. కుకుగవాడే, ఉదేరాకంగళీ అనే పార్సిల్ గొంది కుటుంబీకులు క్రొత్తగా ఆరాధనకు వస్తున్నారు.

మరియు, సమితి గ్రామాలు సువార్తకై తెరవబడుటకు. సంఘ పెద్దలు అందరూ తమ తమ సంఘాల బాధ్యతను తీసుకొనుటకు. హల్వారా, కసున్‌సుర్ గ్రామాలలో చర్చిలను నిర్మించగలగుటకు. మన సువార్తికులు అందరూ నశించు ఆత్మల పట్ల భారంతో పరిచర్యను చేయుటకు.

## జిమ్మలగట్ట (సిరోంచ)

### శ్రీనివాస్ లాజరస్ & సునీత

స్తుతి ఒక గ్రామానికి కొత్తగా సువార్త, ఫాలోఅప్ పరిచర్య సామూహిక కార్యక్రమాలకు దైవాశీస్సులు. దురాత్మలబారి నుండి సుధాకర్ మడవికు దైవిక విడుదల. ట్యూమర్ నుండి పేర్కబట్టి గ్రామ వేదాంత్ మాడవికి, మరణశయ్యపై ఉన్న లక్ష్మి మాత్రంకు, మానసికరుగ్మతతో ఉన్న రూపాలీకి, హృద్రోగంతో బాధపడుతున్న దర్శన్‌వాడి గ్రామ ఆర్యన్‌కు దైవిక స్వస్థత.

నిర్వహించబోతున్న కార్యక్రమాలన్నీ ఆశీర్వాదకరమవుటకు. తుమ్మలబొద్ద గ్రామ రమేష్ మడవి, కొత్తగూడెం ప్రాంత రాకేష్ కోట, బాపురావు వాగ్దరి, బొర్రంపల్లి గ్రామ వెంకటి & దూర్కే, కిష్టయ్య, రామచంద్ర కుటుంబాల రక్షణార్థం. నందిగావ్ గ్రామ ప్రజ్ఞయ్య - ఎర్రగడ్డ గ్రామ శారద మానసిక రుగ్మతల కొరకు, కిడ్నీ సమస్య ఉన్న వెంకట్ గారి తల్లి గారి స్వస్థత కొరకు.

## ఎద్దు దాడి నుండి కాపుదల

చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో పాలి మిషన్ ఫీల్డ్‌కు చెందిన మన మిషనరీ దితుంగ్ బౌ, తన భార్య సనాలంగ్‌తో కలిసి బిలాస్‌పూర్ రైల్వే స్టేషన్ వద్ద రైలు కొరకు ఎదురుచూస్తూ ఉన్నాడు. అనుకోకుండా వెనక నుండి వచ్చిన ఎద్దు సనాలంగ్‌పై దాడి చేయటం ప్రారంభించింది. దానితో, ఆమె మోకాలుకు దెబ్బ తగిలి కింద పడిపోయింది. సహాయం కొరకు ఆమె కేకలు వేయగా అనేక మంది వచ్చి ఆ ఎద్దును ఆపడానికి ప్రయత్నించారు. కానీ, ఆ ఎద్దు ఆమె పై దాడి చేయడం ఆపలేదు. దైవకృపతో మన మిషనరీ ఆ ఎద్దు ముందు కాళ్ళు పట్టుకొని బలంగా గుంజడంతో అది పారిపోయింది. వెంటనే వారు ఆమెను 'కోటా' ఆసుపత్రికి తీసుకువచ్చి ప్రథమ చికిత్స అందించారు. ఎంతో ఇబ్బందితో ఆమె -హౌరా, దిమాపూర్‌లకు వెళ్లి తమ పిల్లలను సంవత్సరాంత సెలవలకు తీసుకురావాల్సి వచ్చింది. మన మిషనరీ భార్యకు ఇచ్చిన కాపుదలని బట్టి దేవునికి స్తోత్రం.

**23**
**FEBRUARY**
**బుధవారం**

ఉపవాస ప్రార్థన దినం

**పుట్టిన రోజు**

ఐజక్ రాజా, సెంథిల్ కుమార్ తిమోతి, శ్రీమతి అనిత ప్రభా ఆనంద్‌కుమార్, శ్రీమతి ఈమండి అనురాధ, శ్రీమతి షైనీ స్నేహ అల్ఫోన్స్

## నెర్ ఫీల్డ్ & ఖాందేశీ భీలి అనువాదం

### అజయ్ కుమార్ లిమ & ప్రత్యాసిని

9 గ్రామాలకు క్రొత్తగా సువార్త. మన విశ్వాసి సునీల్‌ను దేవుడు ఒక బిడ్డతో ఆశీర్వదించారు. పలు వ్యాధులతో బాధపడుతున్న భండ్నే గ్రామ బలిరామ్ కుటుంబానికి దైవ స్వస్థత. అనువాద పరిచర్యకు ఎటువంటి అవరోధాలు ఏర్పడకుండా ఉండుటకు. పెర్సేజ్‌పూర్ గ్రామ విశ్వాసుల ఆత్మీయ ఎదుగుదల కొరకు. తేలారి ప్రజా సమూహంలో ఆరాధనను ప్రారంభించగలగుటకు. కలంబీర్ గ్రామంలో నిర్మించడానికి అవసరమైన అనుమతులు త్వరగా పొందగలుగుటకు.

## కుంటమోది

### బిద్యుత్ కుమార్ సింగ్

2 గ్రామాలకు క్రొత్తగా సువార్త. పింప్రి, బెట్లీబరి గ్రామాలలో నిర్వహిస్తున్న సాయంకాల కూడికలకు దైవాశీర్వాదం. సికెల్ సెల్ వ్యాధి నుండి అమృత్, ఈశ్వర్‌లకు దైవ స్వస్థత. ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడానికి అవసరమైన పరీక్షలో ఉత్తీర్ణుడైన మన విశ్వాసి రబీంద. మన పరిచర్యకు ఉన్న అడ్డంకులన్నీ తొలగి పోవుటకు. తీవ్ర ఒంటి నొప్పి నుండి రామ్రి బాయికి, కాలి నొప్పి నుండి పేర్విబాయికి స్వస్థతలు కలుగుటకు.

## వారు, దేవదూతలా!

మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని నేపా నగర్ మిషన్ ఫీల్డ్ కు చెందిన నింగ్వాల్ బాబా అనే 65 ఏళ్ల విశ్వాసి, ,బహు రోగగ్రస్థుడు అయ్యాడు. వారం రోజుల పాటు అతడు ఆహారపానీయాలు ఏమీ తీసుకోలేదు. అతని భార్య, పిల్లలు, బంధువులు అతను ఇక చనిపోతాడు అనే విచారంలో ఉన్నారు. ఒకరోజు అతను తన మరణశయ్యపై పడుకొని ఒంటరిగా ఉన్నాడు. ఇంట్లోని వారందరూ రోజు వారీ కూలీ నిమిత్తం పనికి వెళ్లి ఉన్నారు. అప్పుడు అతను వాలంటీర్ కైలాష్, అతని భార్య వచ్చి తనకై ప్రార్థించడాన్ని చూశాడు. అతనికి ఆరోగ్యం కొంత మెరుగ్గా అనిపించింది. వచ్చి, ప్రార్థించి వెళుతున్న వారికి ధన్యవాదాలు తెలిపి, సాగనంపటానికి ఆయన ఇంటి బయటవరకూ వచ్చి చూడగా, అక్కడ ఎవరూ కనిపించలేదు. ఆ రోజు నుండి అతని ఆరోగ్యం క్రమంగా మెరుగవ్వడం ప్రారంభించి, చివరికి పూర్తిగా స్వస్థపడ్డాడు. కొంత కాలం తరువాత ఆయన కైలాస్‌ను అతని భార్యను కలిసి ఆ రోజున వచ్చి ప్రార్థించినందుకు ధన్యవాదాలు తెలిపాడు. ఆశ్చర్యపోయిన వారు, తాము ఆ రోజున అతనిని దర్శించటానికి రాలేదు అని తెలియజేశారు. దేవుడే నింగ్వాల్ బాబాను స్వస్థపరిచారు. దేవునికి స్తోత్రం.

**24**
**FEBRUARY**
**గురువారం**

# తలసరి

## విజయ్ బాబు & దేవ కిరుబాయి

4 గ్రామాలకు క్రొత్తగా సువార్త. మురాబాద్, దొంగెర్మల్ ప్రాంతాలలో అనేకమంది సువార్త స్పందిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందుల వలన అనేకమందిని ఉద్యోగం నుండి తీసివేస్తున్న కంపెనీలో ఉద్యోగం నిలుపుకున్న సునీల్ భాయ్ అనే విశ్వాసి. దేవుడు సోనాలి బెన్‌ను ఒక బిడ్డతో ఆశీర్వదించారు. కంటి సమస్య నుండి నందాబెన్‌కు దైవ స్వస్థత.

మన విశ్వాసులతో కలిసి తన స్వస్థతకై ప్రార్థించిన కిషన్‌భాయ్ అనే మాంత్రికుని కొరకు. నాగ్చేరి, దేహాలి అవుట్‌రీచ్ పరిచర్యలో పురోగతి వచ్చుటకు. ఈ ఫీల్డులో ఉన్న 114 గ్రామాలన్నిటిలో క్రైస్తవ సాక్ష్యం లేపబడుటకు.

# తలోద బాలుర హాస్టల్

## యేసు ప్రకాష్ & సునంద బెల్

ఈ హాస్టల్‌లో ఉన్న 54 మంది పిల్లలు, సహోద్యోగులు అందరూ మంచి ఆరోగ్యంతో చక్కగా పని చేస్తూ ఉన్నారు. పిల్లలు నిమిత్తం నిర్వహిస్తున్న కార్యక్రమాలు అన్నింటికీ దైవ ఆశీస్సులు.

పిల్లలందరూ సెలవులు ముగించుకుని హాస్టల్‌కు తిరిగి వచ్చుటకు. 10వ తరగతి చదువుతున్న హాస్టల్ విద్యార్థులందరూ చదువుపై దృష్టి పెట్టుటకు. వంటశాల, కార్యాలయం, స్టాఫ్ రూమ్‌ల నిర్మాణం త్వరగా పూర్తి అవుటకు.

## తనును వెదుకువారిని విడువని దేవుడు

జార్ఖండ్ రాష్ట్ర లాల్ మతియా ఫీల్డ్‌లోని సిత్లియ గ్రామానికి చెందిన అనిల్ ముర్ము భార్య, అతని పిల్లలు ఆదివారపు ఆరాధనకు క్రమం తప్పకుండా వచ్చేవారు. అయితే అనిల్ ముర్ము ఏదో ఒక సాకుతో ఆరాధనకు వచ్చేవాడు కాదు. కొంతకాలం తరువాత అతని మెడపై ఒక పెద్ద సెగగడ్డ ఏర్పడింది. ఆరాధనకు వస్తే, విశ్వాసులు అందరు కలిసి అతని గురించి ప్రార్థిస్తారు అని అతని భార్య చెప్పడంతో ఆయన చర్చికి వచ్చారు. విశ్వాసులు అందరూ కలిసి ప్రారంభించిన తరువాత, అతి తక్కువ ఖర్చుతోనే అది తొలగిపోవడానికి దేవుడు సహా-యం చేశారు. ఇంతలో సొంత స్థలంలో ఇల్లు కట్టుకోవడానికి, వారికి ప్రభుత్వ రుణం మంజూరు అయ్యింది. ప్రభుత్వం వారి అంచనా ప్రకారం, మరుసటి రుణం రావడానికి తగిన స్థాయిలో ఇల్లు కట్టబడలేదు. తనిఖీకి వచ్చే అధికారుల ద్వారా ఇబ్బందులు ఎదురవుతాయని, తాను ధనాన్ని వృధా చేసినందుకు జైలుకి వెళ్ళవలసి వస్తుంది అని కాశీనాథ్ భయపడ్డాడు. తన భార్య పిల్లలకు ఎటువంటి ఆసరా లేకుండాపోతుంది అనే భయంతో 7 రోజులపాటు నిరంతరం దేవుని ప్రార్థించాడు. 8వ రోజు తనిఖీకి వచ్చిన అధికారులు, ఇంటి నిర్మాణంతో సంతృప్తి చెంది, మరుసటి రు-ణాన్ని మంజూరు చేశారు. దానితో, ఆ కుటుంబం ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకుని సంతోషంగా జీవిస్తున్నారు. దేవునికి స్తోత్రం!

25
FEBRUARY
శుక్రవారం

## పుట్టిన రోజు

శ్రీమతి ఏంజెల్ జెబ హెన్రీ, శ్రీమతి సుభ్ర బాగ్ మింటు కుటుం, శ్రీమతి సారథి అరుణ్ కుమార్, శ్రీమతి సుమతి గణేష్, శ్రీమతి నీతు దినేష్ కుమార్

## వడాలి

### మూర్తి & భారతి

14 గ్రామాలకు కొత్తగా సువార్త. వడ్చిల్ గ్రామంలో నిర్వహించిన పిల్లల కార్యక్రమానికి 15 మంది అవిశ్వాసులు హాజరై, మొట్టమొదటిసారిగా సువార్తను విన్నారు. టైఫాయిడ్ నుండి ఉబదజేడ్ గ్రామ మున్నిబాయికి స్వస్థత.

కౌతుడ్ గ్రామ అనిల్ భాయ్‌కి మద్యపాన బానిసత్వం నుండి విడుదల కలుగుటకు. అంధ్రత్పురి, ఉబదాజేడ్ గ్రామాలలో కొత్తగా ఆరాధనకు వస్తున్న వారి రక్షణార్థం. దురాత్మబారి నుండి నిమ్భొర గ్రామ లక్ష్మీబాయి విడుదల కొరకు. విశ్వాసంలో వెనుతిరిగిన కౌతుడ గ్రామ అనిల్‌భాయ్, పునెర్వసన్ గ్రామ విశ్వాసుల పునరుజ్జీవం కొరకు.

## నర్మద, మోల్గి, వాడ్ఫల్లి

### బరణీధరన్ & సెల్వరాణి

దాల్బద, భర్కుండ్ గ్రామాలలో నిర్వహించిన రాత్రి కూడికలకు దైవ ఆశీర్వాదం. బర్కుండ్‌లో నిర్వహిస్తున్న బైబిల్ పఠన కార్యక్రమం క్రమంగా కొనసాగుతూ ఉన్నది.

జీవనోపాధి నిమిత్తం గుజరాత్‌కు వలస వెళ్ళిన విశ్వాసులు క్షేమంగా తిరిగి వచ్చుటకు. మందాంబపదలో ఆరాధనను ప్రారంభించగల ుగుటకు. మూగతనం నుండి స్నేహ అనే బాలికకు, అంధత్వం నుండి గోమాకు, దగ్గు నుండి ఉషబాయికి, ఒళ్ళంతా కాలుతున్న భావనతో ఉన్న ఆనాబాయి స్వస్థత కొరకు.

## కర్ణాటక

## షిరాహట్టి

### ఆశాప్రాప్త పాల్ & దీన కుమారి

క్రీస్తును అంగీకరించిన 4 గురు. 7 గ్రామాలకు క్రొత్తగా సువార్త. తీవ్ర కడుపు నొప్పి నుండి ముత్తన్నకు, టైఫాయిడ్ నుండి రూపకు, బ్రెయిన్ ఇన్‌ఫెక్షన్ నుండి ఎల్లప్పకు దైవ స్వస్థత. ప్రార్థన ద్వారా మీనాక్షికి దురాత్మబారి నుండి విడుదల. ప్రార్థన ద్వారా వివాహమైన 10 సం॥రాల తరువాత మంజులకు దేవుడు ఒక బిడ్డను అనుగ్రహించారు.

మద్యపాన బానిసత్వం నుండి బసవ, శంకరప్పకు విడుదల కలుగుటకు. చర్మ వ్యాధులతో బాధపడుతున్న పరశురామ్ అతని నలుగురు పిల్లల స్వస్థత కొరకు. పక్షవాతంతో బాధపడుతున్న కవిత స్వస్థత కొరకు. బ్యాంక్ రుణం పొంది, క్రొత్త వ్యాపారాన్ని మొదలు పెడుతున్న మంజు ఆశీర్వదించబడుటకు. ఐఏఎస్ పరీక్షలకు సిద్ధపడుతున్న మన విశ్వాసి పరమేష్ కొరకు.

**26**
**FEBRUARY**
**శనివారం**

**పుట్టిన రోజు**
సురేష్ జోసఫ్

# ముండ్ గోడ్

## సునీల్ కుమార్ & సంగీత

క్రీస్తు అంగీకరించిన ముగ్గురు. పది గ్రామాలకు కొత్తగా సువార్త. తీవ్ర కడుపు నొప్పి నుండి దీపకు, కాలివాపు నుండి నంజప్పకు, చెవి సమస్య నుండి ఎల్లప్పకు దైవ స్వస్థత. దేవుడు మన విశ్వాసి సంగీతను దేవుడు బిడ్డతో ఆశీర్వదించారు.

మద్యపానం సేవించి, తన భార్య తరచుగా హింసిస్తున్న రాజు మారుమనస్సు కొరకు. గర్భాశయ కణితి నుండి సంగీతకు, తీవ్ర జ్వరం నుండి పృథ్వి స్వస్థత  కొరకు.

# గజేంద్రగడ

## మన్య నాయక్ & రత్న

నాలుగు గ్రామాలకు క్రొత్తగా సువార్త. ప్రార్థన ద్వారా చాలా కాలం క్రితం అప్పుగా ఇచ్చిన డబ్బును తిరిగి పొందిన మన విశ్వాసి ఎల్లమ్మ. ఛాతి నొప్పి నుండి రుద్రప్పకు, శ్వాస సమస్య నుండి పారమ్మకు దైవ స్వస్థత. హనుమేష్ మద్యపాన బానిసత్వం నుండి విడుదల పొందాడు. పకీరమ్మ కుటుంబంలో శాంతి నెలకొన్నది.

సువార్త అవరోధకుల రక్షణార్థం. కొన్ని నెలల క్రితం ఇంటి నుండి తప్పిపోయిన పదహారేళ్ళ రవి ఇంటికి తిరిగి వచ్చాడు. హైపర్ టెన్షన్‌తో బాధపడుతున్న హన్నమ్మ స్వస్థత కొరకు.

# ఆంధ్రప్రదేశ్

# కలకాడ

## వేదియప్పన్ & లక్ష్మి

కుమ్మరపల్లి ఆరాధనకు కొత్తగా హాజరవుతున్న మొబీన, అక్బర్‌లు. కొత్తపల్లి గ్రామ నాగవేణిని దేవుడు బిడ్డతో ఆశీర్వదించారు. మద్యపాన బానిసత్వం నుండి రామారావుపల్లి గ్రామ వెంకటచలపతికి దైవిక విడుదల. ఎగువ తోట్లవారి పల్లి గ్రామంలో విశ్వాసంలో జారి పోతున్న వారి పునరుజ్జీవం.

దేవనపల్లి చర్చి ప్రహరీ గోడ నిర్మాణం త్వరగా పూర్తి అవుటకు. తీవ్ర జ్వరంతో ఉన్న బీర్భా, గొంతు నొప్పితో బాధపడుతున్న రాతిబొండపల్లి గ్రామ వెంకటలక్ష్మి  స్వస్థత కొరకు. ఐశ్వర్య సుఖ ప్రసవం కొరకు.

27
FEBRUARY
ఆదివారం

పుట్టిన రోజు

శ్రీమతి నియాంగ్ ఖాన్ మన్ వుంబియాక్ లాల్,
శ్రీమతి అనిత శిశుపాల్

## పలమనేర్

### సత్యప్ప & శ్యామల

మన విశ్వాసులు, తమ స్వహస్తాలతో చర్చికి రంగులు వేసి, మరమ్మత్తులు నిర్వహించారు. మన విశ్వాసుల సహాయ సహకారాలతో గజాల వారిపల్లి చర్చి నిర్మాణం పూర్తయ్యింది. క్షయ వ్యాధి నుండి కొలమాశానపల్లి గ్రామ సుబ్రహ్మణ్యంకు దైవ స్వస్థత.

కొలమాశానపల్లె ఫీల్డ్‌లో శిక్షణా కేంద్రం స్థాపించబడుటకు. రావణాయునగారిపల్లి, దేవలపల్లి, మిట్టపల్లి, అప్పున్నపల్లి, తాళ్లపల్లి చర్చిల ప్రహరీ గోడల నిర్మాణం కొరకు. అవుట్‌రీచ్‌లలో నిర్వహించే సువార్త రథం పరిచర్యకు వ్యాను అవసరత.

## దామలచెరువు

### ప్రశాంత్ మీసాల & రూప

క్రీస్తును అంగీకరించిన ఇద్దరు. సంఘ కార్యక్రమాలు, ఔట్రీచ్ పరిచర్యలలో చురుకుగా పాల్గొంటున్న విశ్వాసులు.

ఔట్రీచ్ పరిచర్య ఆశీర్వాదకరం అవుటకు. చెవి సమస్యతో ఉన్న దీక్షిత్, మూత్రాశయ సమస్యతో ఉన్న దేవిక స్వస్థతల కొరకు.

## మదనపల్లె

### క్రిసెన్స్ వెంకటేశన్ & శశికళ

క్రీస్తును అంగీకరించిన ఇద్దరు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా జరుగుతున్న అవుట్‌రీచ్ పరిచర్య ఆశీర్వాదకరం అవుతూ ఉన్నది. మరణశయ్యపై ఉన్న గోపికి దైవ స్వస్థత.

కొత్తగా క్రీస్తును అంగీకరించిన జ్యోతి, భారతి, నారాయణమ్మ ధైర్యంగా తమ విశ్వాసాన్ని బహిరంగపరచుటకు. దెందులూరు గ్రామంలో చర్చిని నిర్మించగలుగుటకు. ఆవాలపల్లి ప్రాంతంలో ఉన్న 12 గ్రామాల ఔట్రీచ్ పరిచర్య ఆశీర్వాదకరమవుటకు.

## పులివెందుల

### విజయ్ కుమార్ & సుశీల

క్రీస్తును అంగీకరించిన ముగ్గురు. మన సంఘ పెద్ద నయోమి కుమార్తెకు ఉద్యోగం తిరిగి వచ్చింది. డెంగ్యూ వ్యాధి నుండి దివ్య గంగాదేవిలకు, నరాల సమస్య నుండి రామకృష్ణకు దైవ స్వస్థత.

మన విశ్వాసి రేణుక తన అప్పును తిరిగి తీర్చగలగుటకు. మూత్రాశయ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న కావ్యశ్రీ, సదాశివప్ప, పక్షవాతంతో బాధపడుతున్న మతియా స్వస్థత కొరకు.

**28**
**FEBRUARY**
**సోమవారం**

**పుట్టిన రోజు**
విను, శామ్యూల్, ఐరిన్ లెట్టెన్‌మౌంగ్ హోయ్‌కిప్

## తమిళనాడు
## తిరువల్లూరు
### పాల్ ఆనందన్ & సరళ్ జ్యోతి

గోవర్ధన్ వివాహం ఆశీర్వాదకరంగా జరిగింది. ముత్తు కొండాపురం, వేణుగోపాలపురం, కృష్ణాపురం, రామాపురం, కాకకండిగై గ్రామాల విశ్వాసుల ఆత్మీయ, నైతిక పునరుజ్జీవం. ప్రార్థన ద్వారా మన విశ్వాసి అనితను దేవుడు ఒక బిడ్డతో ఆశీర్వదించారు.

మన విశ్వాసి కవిత సుఖప్రసవం కొరకు. దురాత్మలబారి నుండి సుమలత గోబిల విడుదల కొరకు. మద్యపాన బానిసత్వం నుండి సెల్వి, కుమార్‌ల విడుదల కొరకు. విశ్వాసులైన– ఉష, రాజేశ్వరి, మునిఅమ్మాళ్, కమల, రేవతి కుటుంబాలు ఆశీర్వదించబడుటకు

## హత్యలు చేసే ఆత్మ పారిపోయింది

మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఖాల్వ మిషన్ ఫీల్డ్‌కు చెందిన జమ్ధడ్ గ్రామంలో 26 ఏళ్ల సంజు అనే వ్యక్తి తీవ్ర అనారోగం పాలయ్యాడు. ఆ తీవ్ర అనారోగ్యంతో అతను కనీసం నడవలేకపోయేవాడు. ఇటువంటి వ్యాధితోనే గత సంవత్సరం అతని సోదరుడు కూడా మృతి చెందడం జరిగింది. ఆ వ్యాధి ఏమిటో, దానికి కారణాలేమిటో తెలుసుకోవడానికి వారు అనేక ప్ర–యత్నాలు చేసినా ఉపయోగం లేకపోయింది. చివరికి ఆస్తిపై హక్కు సంపాదించుకోవడం కోసం వారి పెదనాన్న వారిపై మంత్ర ప్రయోగం చేయించాడు అని తెలుసుకున్నారు. ప్రణాళిక ప్రకారం తమ్ముడి కుటుంబంలోని వారందరినీ మంత్ర ప్ర–యోగంతో చంపడానికి అతను ప్రణాళీకరించాడు. ఆర్థిక లేమి, బలహీనతల కారణంగా వారు ఏమీ చేయలేక, ఆ బాధను భరిస్తూ ఉన్నారు. వ్యవసాయం చేసుకోవడానికి కూడా వారి వద్ద శక్తి లేకపోయింది. వైద్య ఖర్చుల నిమిత్తం వారి వద్ద ఉన్న స్థలాన్ని తాకట్టు పెట్టారు. ఇటువంటి పరిస్థితులలో అదే జమ్ధడ్ గ్రామానికి చెందిన మున్నిభాయి అనే విశ్వాసి వారి వద్దకు వెళ్లి సువార్తను ప్రకటించి, తన సాక్ష్యాన్ని పంచుకుంది. చర్చికి రమ్మని ఆహ్వానించింది. దానితో వారు క్రీస్తునందు తమ విశ్వాసాన్ని ఉంచి, సంజును తీసుకుని ఖాల్వ చర్చి ఆరాధనకు రావడం మొదలుపెట్టారు. రెండు నెలల వ్యవధిలో సంజు పూర్తిగా స్వస్థత పొంది, తన ఇంటి కార్యక్రమాలన్నీ సొంతగా చేసుకోవడం మొదల ుపెట్టాడు. దానితో పాటు, అనేకమందికి సువార్తను సైతం అందిస్తున్నాడు. దేవునికి స్తోత్రం.

## మిషనరీ ఆల్బం 372

సహో. మొంగ్‌వాయ్ ఫోమ్ గారు 4గురు అన్నలు, ఒక అక్కకు తమ్మునిగా 1980 జూన్ 12న, నాగాలాండ్‌లోని బురనామ్ సాంగ్ గ్రామ బంగ్ షింగ్ ఫోమ్ అనే క్రైస్తవ దంపతులకు జన్మించారు. వీరి తల్లి గారు వీరిని ఆత్మీయంగా పెంచి పోషిస్తూ, సంఘ కార్యక్రమాల్లో పాల్గొనమని ప్రోత్సహించేవారు. ఫోమ్ గారు 9వ తరగతి చదువుతున్నప్పుడు, ఆయనను ఒక విష సర్పం కాటు వేసింది. ఆయన ప్రాణాలను కాపాడడానికి చేసిన అన్ని విధాల వైద్య చికిత్సలు, మంత్ర వాదం నిరుపయోగమయ్యాయి. ఫోమ్ శరీరం అంతా పూర్తిగా ఉబ్బి పోయి, ఆహారం తీసుకోవటం అన్న పానీయాలు తీసుకోవడం ఎంతో కష్టమైపోయింది. ఆయన మరణం అంచున నిలిచి ఉన్నారు. ఆయన తల్లి గారు అక్కడి దైవ సేవకుని ఇంటికి తీసుకువెళ్ళడంతో, ఆయన ఫోమ్ తో- తన జీవితాన్ని క్రీస్తు యేసుకు సమర్పించి, ఒంటరిగా ప్రార్థించమని కోరారు. ఎప్పుడైతే ఆయన క్రీస్తు యేసుకు తన జీవితాన్ని సమర్పించి, ప్రార్థించారో అప్పుడు ఆయన సంపూర్ణ స్వస్థత పొందారు. క్రీస్తు యేసును అంగీకరించటం, ఆయన జీవితంలోనే అతిపెద్ద మలుపు అయ్యింది.

మిషనరీ శిక్షణను శిక్షణను పూర్తి చేసుకుని 2005 మే 7న ఫోమ్ గారు ఎఫ్ఎంపిబి నందు చేరారు. హర్యానా రాష్ట్ర హిస్సార్ ప్రాదేశిక కార్యాలయం లోని, వాయువ్య ప్రాంత జీపు బృంద సభ్యునిగా నియమించబడ్డారు. ఆ తరువాత 2008 నుండి 2011 వరకు రతియ ఫీల్డ్ నందు, 2012 నుండి 2013 వరకు కర్నాల్ మిషన్ ఫీల్డ్ నందు, 2014 నుండి 2017 వరకు ఝాన్సీలోని ఎన్ఐయం నందు క్రీస్తు పరిచర్యను చేశారు.

సహోదరి నిషా గారు, 6గురు అక్కలు ఇద్దరు అన్నలకు చెల్లిగా 1982 డిసెంబర్ 1న, క్రైస్తవేతర దంపతులైన ప్రేమ్ చంద్ గార్లకు హర్యాణ రాష్ట్రంలోని యమునా నగర్ నందు జన్మించారు. 2005లో నిషా గారి సహోదరి ఒకరు, క్రీస్తును అంగీకరించారు. ఆ నిర్ణయాన్ని నిష ఎంతో విరోధించింది. ఒకరోజు నిషా, దురాత్మబారిన పడటంతో వారి కుటుంబ సభ్యులు ఆమెను ఒక మంత్రవాది వద్దకు తీసుకువెళ్లారు. ఒక నెల రోజుల్లో ఈమె తప్పక మరణిస్తుంది అని ఆయన చెప్పాడు. అయితే, వారి సహోదరి ఆమెను ప్రార్థన నిమిత్తం ఒక పాస్టర్ గారి దగ్గరికి తీసుకు వెళ్ళింది. పాస్టర్ గారు ఆమె గురించి ప్రార్థించి, తప్పక స్వస్థత కలుగుతుందని, ఆమె తన శేష జీవితాన్ని క్రీస్తు కొరకు సమర్పించుకుంటుంది అని ప్రవచించారు. ఆ ప్రవచనం నిజమై దురాత్మ ఆమెను వీడిపోయింది. ఆమె, 2013లో ఎఫ్ఎంపిబి నందు చేరారు.

సహో. మొంగ్‌వాయ్ ఫోమ్ మరియు సహోదరి నిషా వివాహం 2013 జూన్ 5న జరిగింది. కుటుంబంగా వారు, ఉత్తరప్రదేశ్‌లోని పుఖ్రాయన్ మిషన్ ఫీల్డ్ నందు 2015 నుండి 2019 వరకు పరిచర్య చేశారు. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లోని రణియ మిషన్ ఫీల్డు నందు పని చేస్తూ ఉన్నారు.

దేవుడు ఈ దంపతులను ఇద్దరు కుమారులతో ఆశీర్వదించారు. హర్ష్ హమాయి ఫోమ్ (21.06.2014) ఇప్పుడు 2వ తరగతి చదువుతున్నాడు. 2వ కుమారుడైన బ్యుకెన్ హానోక్ ఫోమ్ 30.05.2017 న జన్మించాడు.

ఈ మిషనరీ కుటుంబాన్ని మన ప్రార్థనలో ఎత్తి పట్టుకుందాం.



**మొంగ్‌వాయ్ ఫోమ్ & నిషా కుటుంబం**



# Join 1000 Hours of Annual Unceasing Prayer

**Starting from Wednesday the 2nd March 2022 too Wednesday the 13th April 2022**

**We cordially invite you to stand in the gap and offer prayer for the healing of our nation, revival of our Churches, ministry and missionaries during the Lenten days of the year 2022.**

## PRAYING METHODS

| | | |
|---|---|---|
| Chain of Prayer | - | In the Prayer Groups, Churches and Operational Mobilization Districts |
| 12/24/72 hours of fasting Prayer | - | In all the Regions of the Mobilization Ministry |
| 1 / 3 hours of Intercessory Prayer | - | In Churches, Prayer Groups and in the Residences of Leaders & Members |

**Let us join in large numbers as individuals, families, Churches, Prayer Groups in the Chain of Prayer and see the glory of God revealed in our Nation!**

*Please contact the Prayer Wing / Mobilization Secretaries to obtain the "Prayer Guide."*

**prayer@fmpb.org / 044-2657 4311**

- Prayer Wing, FMPB

***Published by:*** S. Sutharsan Thomas Jeyaraj on behalf of Friends Missionary Prayer Band from 29, High School Road, Ambattur, Chennai 600 053. Tel. 044-2657 0404 E-mail: info@fmpb.org ***Printed by:*** Rasi Graphics (P) Ltd. No. 40, Peters Road, Royapettah, Chennai - 600014. ***Editor: S. Sutharsan Thomas Jeyaraj***